# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 93 | బుధవారం 2-04 -2025 | పేజీలు : 12 | వెల-6


## ఆ భూములు సర్కారువే

వాటిపై పూర్తి చట్టబద్ధమైన హక్కులు మాకే

అక్కడ అభివృద్ధితో పెద్దఎత్తున ఉద్యోగ కల్పన

400 ఎకరాలపై సుదీర్ఘ చర్చలో ప్రభుత్వం స్పష్టీకరణ

మంత్రులు, పర్యావరణవేత్తలతో ముఖ్యమంత్రి సమీక్ష

అడవి అనగల అర్హతలన్నీ ఆ భూములకున్నాయి

యథాతథంగా ఉంచాలి: హెచ్‌సీయూ, పర్యావరణవేత్తలు

యూనివర్సిటీ ఇంచు భూమినీ ప్రభుత్వం గుంజుకోలేదు

కొంతమంది కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టం: భట్టి

బీఆర్ఎస్ హయాంలో ఆ భూములపై కుట్ర: పొంగులేటి

వర్సిటీ భూములకు టైటిల్ డీడ్ యోచన: శ్రీధర్‌బాబు

42% ఆమోదం కోసం నేడు ఢిల్లీలో బీసీల గర్జన హాజరు

కానున్న రాహుల్, రేవంత్, అఖిలేశ్, కనిమొళి, అసద్

ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రులు





## మా పింఛన్ల ముందు ఆ బటన్లెంత

పంపిణీ తొలిరోజే 98 శాతం మందికి లబ్ధి

ప్రజలే ఫస్ట్.. ఆ తర్వాతే మిగిలినవన్నీ

2029 కల్లా పేదరిక నిర్మూలనే లక్ష్యం

తలసరి ఆదాయం 5.2 లక్షలకు చేరుస్తా

పీ4ను విమర్శిస్తే సహించేది లేదు

జూన్ చివరికల్లా భారీగా టీచర్ పోస్టుల భర్తీ

సంకల్పమున్నా ఒక్క రోజులో అన్నీకావు

బాపట్ల జిల్లా కొత్తగొల్లపాలెంలో పింఛన్ల పంపిణీ, పీ 4 కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

రాష్ట్రాన్ని పునర్నిర్మించేవరకు విశ్రమించను: సీఎం

"గతంలో బటన్లు నొక్కి దానినే ఘనతగా చెప్పుకొనేవారు. ఆ బటన్లేవీ మేం ఇప్పుడు ఇస్తున్న పింఛన్లకు సరితూగవు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెలలో మొదటి తేదీనే ఇంటింటికి వెళ్లి 98 శాతం పింఛన్లు పంపిణీ చేయగలుగుతున్నామని, ఇందుకు అ?ధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. మళ్లీ రాష్ట్రాన్ని పునర్నిర్మించే వరకు విశ్రమించేది లేదని స్పష్టంచేశారు. మంగళవారం బాపట్ల జిల్లా చినగంజాం మండల పరిధిలోని కొత్తగొల్లపాలెం గ్రామంలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీలోను, పీ 4 లబ్ధిదారులతో జరిగిన కార్యక్రమంలోను పాల్గొన్నారు. ఆ గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజావేదికలో స్థానికులతో సీఎం మాట్లాడారు. అనంతరం స్థానిక టీడీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా టీడీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివ ృద్ధి గురించి ఆయన మాట్లాడారు. 'నేను అమరావతిలో ఏసీ రూంలో కూర్చుంటే నేతలు కూడా బద్దకిస్తారు. అందుకే నేనే ముందుండి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తున్నాను. సైన్యాధిపతి ముందుంటేనే విజయం వరిస్తుంది." అని వ్యాఖ్యానించారు. పింఛన్ల పంపిణీకి కొత్తగొల్లపాలెం గ్రామాన్ని ఎంచుకోవడానికి కారణం ఉందని తెలిపారు. "ఈ గ్రామంలో ప్రతి ఎన్నికల్లోనూ టీడీపీయే గెలిచింది. మొత్తం జనాభాలో 95 శాతం యాదవ సామాజిక వర్గం ఉంది. వీరు మా పార్టీకి ఆది నుంచీ అండగా ఉంటున్నారు.అందుకే ఈ గ్రామాన్ని ఎంచుకున్నా. నాకు ప్రజలే ముందు...ఆ తర్వాతే మిగిలినవన్నీ" అని స్పష్టం చేశారు

-మిగతా2లో

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు జనసేన మద్దతు

రేపు లోక్ సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లు

జనసేన ఎంపీలకు పవన్ దిశానిర్దేశం

బిల్లుకు అనుకూలంగా ఓటేయాలని ఆదేశం

2లో



## ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు.

కొత్త రకం రేషన్ కార్డులు ఇవ్వనున్న ఏపీ ప్రభుత్వం

ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు

ఇస్తామన్న మంత్రి నాదెండ్ల

నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్

2లో



## అలా నిర్మించి.. వదిలేశారు

వైసీపీ హయాంలో రీసెర్చ్ సెంటరంటూ ప్రగల్భాలు

అప్పుడు నిర్మించింది భవనం మాత్రమే..

ఇప్పటికీ అరకొర సిబ్బంది..

కీలక పోస్టులన్నీ ఖాళీ

2014-19 మధ్య ఇచ్చిన డయాలసిస్ యంత్రాలే ఇప్పటికీ

కూటమి ప్రభుత్వం వచ్చాక మెరుగవుతున్న సేవలు

స్వఛ్ఛంద సంస్థ సహకారంతో అంబులెన్స్ ఏర్పాటు



ఉద్దానంలో వేలాది మంది కిడ్నీవ్యాధితో బాధపడుతున్నారు. డయాలసిస్ చేయించుకుంటూ జీవనం వెళ్లదీస్తున్నారు. ఇక్కడ కిడ్నీ రోగాల వ్యాప్తికి గల కారణాలు పూర్తిస్థాయిలో కనుగొనలేదు. కానీ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కిడ్నీ రోగులను ఉద్ధరిస్తున్నట్లు.. మూలకారణాలను అన్వేషించేలా పరిశోధనలు చేపడతామని,

2లో

### ఆ అధికారి అహంకారం ఖరీదు

## 11 కోట్లు

టోల్ రుసుము పెంచడంలో నిర్లక్ష్యం

ఆర్అండ్‌బీ కాంట్రాక్టర్‌తో దురుసు ధోరణి

నిబంధనలతో కోర్టుకెళ్లిన కాంట్రాక్టర్

కింది స్థాయి నుంచి పైవరకూ గెలుపు

అన్ని కోర్టుల్లోనూ ఓడిన అధికారి వాదన

రూ.8.94 కోట్లు చెల్లించాలన్న కోర్టు

ఈ నెల 15 వరకు గడువు.. లేకపోతే

అతిథి గృహం అమ్మివ్వాలని ఆదేశం

రూ.2.06 కోట్ల ఖర్చులతో

సహా రూ.11 కోట్ల భారం

2015 నాటి కేసుపై ఆర్అండ్‌బీలో

తీవ్ర చర్చ

2లో



'కాంట్రాక్టర్ అంటే మా కింద పనిచేసేవాడు. మా చెప్పుచేతల్లో ఉండేవాడు' అని కొందరు ఉన్నతాధికారులు భావిస్తారు. ఈ నేపథ్యంలోనే ఎక్కడా లేని ఇగో, అధికార దర్పాన్ని ప్రదర్శిస్తారు. ఆ తరహా వ్యవహారం రివర్స్ అయితే మాత్రం. తమకు సంబంధం లేదని తప్పించుకుంటారు. అంతిమంగా ప్రభుత్వంపై మోయలేని ఆర్థికభారం

# మా పింఛన్ల ముందు ఆ బటన్లెంత

పింఛన్ల పంపిణీలో భాగంలో దివ్యాంగురాలైన వడ్లమూడి సుభాషిణి, వితంతువు బత్తుల జాలమ్మ ఇళ్లకు వెళ్లి పింఛన్ అందించారు. అనంతరం గ్రామంలోని దేవాలయాన్ని సందర్శించిన పెద్దగొల్ల పూజారి ఆశీస్సులు తీసుకున్నారు. ఊరి స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..

**పేదల ఎదుగుదలకు అడ్డొస్తే సహించను** "పింఛన్లు అందించడానికి గ్రామంలో ఇద్దరి ఇళ్లకు వెళ్లా. వారిలో ఒకరు మంచంలో ఉన్నారు. మరొకరు కుటుంబానికి ఆధారమైన పెద్ద దిక్కును కోల్పోయారు. వారి కష్టాలు కదిలించాయి. వెంటనే ప్రభుత్వం వైపు నుంచి వారికి అందే అన్ని పథకాలను వెంటనే ఇవ్వాలని ఆదేశించా. ఆ కుటుంబాలకు పింఛనే ఆధారం. మానవత్వంతో ఆలోచించి పింఛన్ సొమ్ము పెంపు నిర?యాన్ని తీసుకున్నా. రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల మందికి పెరిగిన పింఛన్లు అందుతున్నాయి. పేదరిక నిర్మూలనలో భాగంగానే పింఛన్ సొమ్మును పెంచి అందిస్తున్నాం. పేదలను అన్నివిధాల పైకి తేవడమే లక్ష్యంగా పీ4కు రూపకల్పన చేశాం. సంకల్పంతో, నిండు మనసుతో ఆ కార్యక్రమాన్ని తీసుకున్నాం. దానిపై ఇష్టారీతిన విమర్శలు చేస్తే సహించేది లేదు. కళ్లుంటే చూడండి. మనసుతో ప్రభుత్వం చేస్తున్న మంచి గురించి ఆలోచించండి. అంతేగానీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడతామంటే కుదరదు. చేతనైతే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కండి. అంతేగానీ రాళ్లు వేసే పనిచేసి పేదల ఎదుగుదలకు అడ్డు రావద్దు."

**సంపద స ృష్టిస్తా.. పేదలకు పంచుతా...** "అమరావతికి పునర్ వైభవం తెస్తాం. 2027 కల్లా పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేపడతాం. గత ప్రభుత్వం దివాలా తీయించిన విశాఖ ఉక్కును గాడినపెట్టాం. విశాఖకు రైల్వే జోన్ సాధించాం. రోడ్ల మీద గుంతలు పూడ్చాం. డీఎస్సీ ద్వారా జూన్ నెలాఖరులోగా పెద్దఎత్తున టీచర్ పోస్టులను భర్తీచేస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుచేశాం. మంచి సంకల్పంతో పీ4 కార్యక్రమం చేస్తున్నాం. సమాజంలో టాప్‌లో ఉన్న పది శాతం మంది, దిగువన ఉన్న 20 శాతం మందిని సామాజిక బాధ్యతగా పైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం. 2029 నాటికి జీరో పావర్టీ రాష్ట్రాన్ని చూడాలన్నదే నా లక్ష్యం" అని చంద్రబాబు తెలిపారు.

**చిల్లర వేషాలేస్తే సహించను**

**ప్రజావేదికలో అల్లరిమూకలకు సీఎం వార్నింగ్** సీఎం చంద్రబాబు ప్రజావేదికలో మాట్లాడుతుండగా, దూరం నుంచి ఒకరిద్దరు గొడవకు ప్రయత్నించారు. ఆ అల్లరి మూకపై సీఎం తీవ్ర స్వరంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీ సమస్య ఏమిటో చెప్పండి. నేను వింటాను. కానీ, రాజకీయ పార్టీల ప్రోద్బలంతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే సహించను. 43 ఏళ్ల రాజకీయ అనుభవం నాది. ఆవలిస్తే పేగులు లెక్కబెడతా" అంటూ వారిని హెచ్చరించారు. కాగా, కొత్తగొల్లపాలెం గ్రామంలో పింఛన్లు అందించే కార్యక్రమంలో చంద్రబాబు గతానికి కంటే భిన్నంగా కనిపించారు. రోడ్డు వెంబటి నిలుచుని వినతులు ఇవ్వబోయిన వారిని "అందరూ ప్రజావేదిక వద్దకు మీటింగ్‌కు రండి. అక్కడ మాట్లాడుకుందాం' అని తెలిపారు. ప్రజావేదికలో బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథిని గ్రామస్థులకు చంద్రబాబు పరిచయం చేశారు. "ఈయనది కూడా మీ కులమే (యాదవులు). కష్టపడి పైకొచ్చి ఈ స్థాయిలో ఉన్నారు. మీరంతా ఇలాగే ఎదగాలి" అన్నారు.

**సంపన్నులు సహకరిస్తే రాష్ట్రమే బంగారు కుటుంబం..**
**పీ 4 కార్యక్రమంలో సీఎం వ్యాఖ్య..**

**ఎమ్మెల్యే, కలెక్టరుపై చిరుకోపం** ఆర్థిక పతిష'త ఉన్నవారు పీ4 కార్యక్రమానికి సహకరిస్తే రాష్ట్రమే బంగారు కుటుంబం అవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో 10 బంగారు కుటుంబాలను (పేద కుటుంబాలు), ఇద్దరు మార్గదర్శకులను (సంపన్నులు) ప్రజావేదికకు ఆయన పరిచయం చేశారు. చినగంజాం మండలం గొనసపూడి గ్రామానికి చెందిన లీడింగ్ ఫార్మ సూటికల్ కంపెనీ యజమాని విక్రమ్ నారాయణరావు, పర్చూరు మండల పరిధిలోని ఇంకొల్లు గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త వసంత శ్రీనివాసరావులు మార్గదర్శకులుగా ముందుకువచ్చారు. కొత్తగొల్లపాలెంలో 10 కుటుంబాలను ఆదుకునేందుకు వారు సుముఖత చూపారు. కొత్తగొల్లపాలెంకు చెందిన బంగారు కుటుంబ మహిళ అంకమ్మ భర్త చనిపోయాడు. కుమారుడు గణేశ్‌ను పెట్టుకుని జీవిస్తున్నానని ఆమె తెలపగా, గణేశ్‌ను వేదికపైకి సీఎం పిలిపించారు. భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నావని అడగ్గా, గణేస్ సాఫ్ట్‌వేర్ అని చెప్పారు. గణేశ్‌ను 'మార్గదర్శకులు' ఆ రంగంలో తీర్చిదిద్దుతారని సీఎం అన్నారు. కాగా, పీ4 అర్హత కలిగిన పది కుటుంబాల్లో నలుగురు సభలో కనిపించకపోవడంతో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కలెక్టర్ వెంకటమురళిపై సీఎం చిరుకోపం ప్రదర్శించారు. హార్డ్‌గా కాదు, స్మార్ట్‌గా పని చేయాలని సూచించారు.

**చక్కగా నవ్వారు.. బాగా పలకరించారు** "సీఎం మా ఇంటికి వస్తున్నారంటే ముందు భయమేసింది. అంత పెద్దవాళ్లతో నేను ఎలా నడుచుకోవాలో అర్థం కాలేదు. అంతలోనే చిరునవ్వుతో దేవుడిలా ఆ పెద్దాయన ఇంట్లోకి వచ్చారు. చాలా బాగా నవ్వారు. చక్కగా పలకరించారు. 'పింఛన్ వస్తున్నదా అమ్మా? ఎవరైనా ఇబ్బందిపెడుతున్నారా?' అని అడిగారు. కుటుంబంలో సమస్యలు అడిగారు. మీ ఎమ్మెల్యే ఏలూరి మంచివారు. మీకు అండగా ఉంటారని చెప్పారు. ఈ జన్మకు ఇది చాలు.. చాలా సంతోషంగా ఉంది."

**– బత్తుల జాలమ్మ, పింఛన్ లబ్ధిదారు**

**మాకిక భయం లేదు '**

'ముఖ్యమంత్రి నేరుగా మా ఇంటికి వచ్చి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ బాధ్యత తీసుకుంటానని ఆయన ?భరోసా ఇవ్వడంతో మాకు కొండంత ధైర్యం వచ్చింది. నా భర్త కొంతకాలం క్రితం చనిపోయారు. నా పెద్ద కుమార్తె మానసిక వికలాంగురాలు. ఆమెకు ప్రభుత్వం రూ. 15 వేలు పింఛను ఇస్తోంది. ఇక మాకు భయం లేదు. చాలా ఆనందంగా ఉంది

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు జనసేన మద్దతు

కేంద్ర ప్రభుత్వం రేపు (ఏప్రిల్ 2) వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో, జనసేన పార్టీ తమ పంథా ప్రకటించింది. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్టు ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ చట్ట సవరణ ముస్లిం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని జనసేన విశ్వసిస్తోందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ జనసేన పార్టీ లోక్ సభ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయాలని ఆదేశించారు.

# ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు.

రేషన్ కార్డులపై ఏపీలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర?యం తీసుకుంది. ఇకపై రేషన్ కార్డులు ఏటీఎం కార్డు సైజులోనే వస్తాయని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. మే నెల నుంచి ఈ కొత్త రకం రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ఈ–కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందని తెలిపారు.

ఇందులో కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఉంటాయని మంత్రి నాదెండ్ల వివరించారు. క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లతో ఈ కొత్త తరహా రేషన్ కార్డులు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ–కేవైసీ పూర్తయ్యాక ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని అన్నారు.

**నేటి నుంచి దీపం–2 రెండో విడత సిలిండర్ బుకింగ్** దీపం–2 పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నేటి నుంచి దీపం–2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని తెలిపారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని గ్యాస్ కంపెనీలు చెప్పాయని వివరించారు.

**జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం** జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. ఎండీయూల కొనుగోలు పెద్ద కుంభకోణమని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఖరీఫ్ లో 35.93 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. వాట్సాప్ ద్వారా కూడా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహించేలా వెసులుబాటు కల్పించామని అన్నారు. మొత్తం 16 వేల మంది రైతులు వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం సదుపాయాన్ని వినియోగించుకున్నారని మంత్రి వెల్లడించారు.

**ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ బియ్యం ఎగుమతులు** ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ లక్షన్నర టన్నుల బియ్యం ఎగుమతి చేసిందని మంత్రి నాదెండ్ల తెలిపారు. తెలంగాణ ఎగుమతులకు కేంద్రం అనుమతి మంజూరు చేసిందని తెలిపారు

# అలా నిర్మించి.. వదిలేశారు

వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకున్నట్లు అప్పటి కీలక నేతలు గొప్పలు చెప్పుకున్నారు. కాగా.. క్షేత్రస్థాయిలో 'కిడ్నీ రీసెర్చ్ సెంటర్' భవనం మాత్రమే నిర్మించి వదిలేశారు. కీలక పోస్టులు భర్తీ చేయక.. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించకపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు.

**టీడీపీ హయాంలో మంజూరైనవే..** ఉద్దానం ప్రాంతం నుంచి గతంలో డయాలసిస్ కోసం కిడ్నీ రోగులు.. శ్రీకాకుళం లేదా విశాఖపట్నం వెళ్లేవారు. రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో ఉద్దానం కిడ్నీ రోగులకు సరైన వైద్య సదుపాయాలు అందించాలని 2014–19 మధ్యకాలంలో జనసేనాని పవన్‌కల్యాణ్.. ఈ ప్రాంతం వచ్చి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి ఉద్దానంలో కిడ్నీ రోగులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా డయాలసిస్ యూనిట్లను పెంచారు. పలాసలో ఇప్పటికీ ఆ డయాలసిస్ యూనిట్లే నిర్వహిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం కిడ్నీరీసెర్చ్ అంటూ పలాసలో భవనం నిర్మించింది. కానీ, రోగులకు అనుగుణంగా డయాలసిస్ సెంటర్లను సైతం పెంచలేదు. పూర్తిస్థాయిలో సిబ్బంది కూడా లేరు. గత సీఎం జగన్మోహన్‌రెడ్డి స్వయంగా పలాసకు వచ్చి గొప్పగొప్ప ప్రకటనలు చేసేశారు. కానీ రీసెర్చ్‌కు అవసరమైన సిబ్బందిని.. పరికరాలను కూడా పూర్తిస్థాయిలో సమకూర్చలేదు. దీంతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్... డయాలసిస్ కేంద్రంగానే నడుస్తోంది. ఇటీవల 'గ్లో' సంస్థ కిడ్నీ రీసెర్చ్‌సెంటర్‌కు వెళ్లే రోగులకు అవసరార్థం అంబులెన్స్‌ను సమకూర్చింది. సేవలు మెరుగుపరిచేలా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

**కీలకపోస్టులు, సిబ్బంది ఖాళీ** పలాసలోని కిడ్నీ పరిశోధన కేంద్రంలో కీలక పోస్టుల్లో ఉండాల్సిన అధికారులు, వైద్యులు.. అత్యధికంగా ఖాళీగానే ఉన్నాయి. ఆస్పత్రి ఉద్యోగుల విధులు.. ఇతరత్రా పనులకు సంబంధించి కీలకమైన పరిపాలన అధికారి(ఏఓ) పోస్టు కూడా ఖాళీ. నెఫ్రాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు రెండు, వస్కులర్ సర్జన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు, జనరల్ సర్జన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు రెండు, జనరల్ మెడిసన్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పోస్టులు నాలుగు ఖాళీగా ఉన్నాయి. యూరాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు రెండు ఉండాల్సి ఉండగా.. ఒకరు మాత్రమే ఉన్నారు. అనస్తీషియా అసిస్టెంట్ ప్రొఫెసర్లు నలుగురికిగానూ ఉన్నది కేవలం ఒక్కరే. రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, పాథాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, బయోకెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్, న్యూట్రిషనిస్ట్ లేరు. జనరల్ కాజువల్ మెడికల్ ఆఫీసర్లు 12 మందిని భర్తీ చేయాల్సి ఉంది. రీసెర్చ్ ల్యాబ్‌లో రెండు ప్రాజెక్టు మేనేజర్ పోస్టులు ఖాళీ. రీసెర్చ్ సైంటిస్ట్ పోస్టులు రెండు ఖాళీ. అలాగే ఇద్దరేసి సీనియర్ రీసెర్చ్, జూనియర్ రీసెర్చ్‌లు ఖాళీ. దయాలసిస్ టెక్నీషియన్లు పది మందికిగానూ నలుగురు మాత్రమే ఉన్నారు. మొత్తం అన్ని విభాగాలు కలిపి.. 206 మంది ఉండాల్సి ఉండగా.. 129 మంది ఉన్నారు. 77 పోస్టులు ఖాళీ. రెగ్యులర్‌గా ఉండాల్సిన 27మంది వైద్యులు, కాంట్రాక్టు పద్ధతిలో ఉండాల్సిన 22 మంది వైద్యులు ఇప్పటికీ లేకపోవడం వల్ల కిడ్నీ రోగులకు ఏ విధమైన సేవలు లభిస్తాయి.. ఇక్కడ పరిశోధనలు ఎలా జరుగుతాయన్నదీ ప్రశ్నార్థకమవుతోంది. ఇక్కడ పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి(రిమ్స్–జీజీహెచ్) వెళ్లాల్సి వస్తోందని కిడ్నీ రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాకు చెందిన మంత్రులు, ఉన్నతాధికారులు ద ృష్టిసారించి కిడ్నీ పరిశోధన కేంద్రానికి అవసరమైన సిబ్బందిని నియమించి.. సేవలు మెరుగుపరచాలని కోరుతున్నారు.

# ఆ భూములు సర్కారువే

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై ప్రతిపక్షాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, జూపల్లి క ృష్ణా?రావు, ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాదానికి కారణమైన భూమిపై కూలంకషంగా చర్చ జరిగింది. అటు ప్రభుత్వం, ఇటు హెచ్‌సీయూ అధికారులు భూమికి సంబంధించి తమ వద్ద ఉన్న రికార్డులు, పత్రాల ఆధారంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆ భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని ప్రభుత్వం వాదనలు వినిపించింది. అక్కడ అభివ ృద్ధి పనులు చేపడితే ఉద్యోగ కల్పనకు పెద్దఎత్తున అవకాశాలు ఉంటాయని స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మరోవైపు, అడవి అనగల అన్ని అర్హతలు ఆ ప్రాంతానికి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్నట్లుగానే ఆ స్థలాన్ని ఉండనివ్వాలని హెచ్‌సీయూ అధికారులు, పర్యావరణవేత్తలు ప్రభుత్వానికి సూచించారు. అయితే, భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేసిన ప్రభుత్వం.. తమ అభీష్టం మేరకే ముందుకు వెళతామన్న విషయమై ఎలాంటి స్పష్టమైన నిర?యం వెలువర్చలేదు. అన్ని అంశాల్ని పరిగణనలోకి తీసుకుని తదుపరి అడుగు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఈ భూమికి సంబంధించి ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశంలో చర్చించిన అంశాల ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది.

**400 ఎకరాలను అన్యాక్రాంతం కాకుండా కాపాడాం** కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండా, ప్రభుత్వం న్యాయపరంగా కొట్లాడి సాధించుకున్నదని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ, ప్రజా విజయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఆ భూమిని పూర్తిగా గాలికొదిలేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో సమీక్ష తర్వాత మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో కలిసి సచివాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, భూమికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. "హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఇంచు భూమిని కూడా మా ప్రభుత్వం గుంజుకోలేదు. కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాలు యూనివర్సిటీకి సంబంధించినది కాదు. ఈ భూమిని ప్రభుత్వం లాక్కుని ప్లాట్లు చేసి, విక్రయించుకుంటోందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ భూమి మాదేనని హెచ్‌సీయూ భావిస్తోంది. కానీ, 2004 జనవరి 31న అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ భూమిని బిల్లీరావు ప్రాతినిధ్యం వహించిన ఐఎంజీ ఫ్లోరిడాకు చెందిన ఐఎంజీ భారత్ అనే క్రీడా నిర్వహణ సంస్థకు కేటాయించింది. దానికి బదులుగా గోపనపల్లిలోని సర్వే నంబర్లు 36, 37ల్లోని 397 ఎకరాలను యూనివర్సిటీకి బదలాయించింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్, శేరిలింగంపల్లి ఎమ్మార్వో సంతకాలు చేశారు. అయితే, ఐఎంజీ భారత్ అక్కడ ఎలాంటి అభివ ృద్ధి కార్యకలాపాలను ప్రారంభించకపోవడంతో 2006 నవంబరు 21న అప్పటి వైఎసఆర్ ప్రభుత్వం ఆ కేటాయింపును రద్దు చేసింది. దీనిపై ఐఎంజీ భారత్ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ రిట్ పిటిషన్‌పై అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి న్యాయస్థానంలో సీనియర్ అడ్వకేట్లను నియమించి ప్రభుత్వ వాదనలు వినిపించేలా చేశారు. కానీ, అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం దశాబ్దాలుగా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోని ఈ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేయలేదు. పదేళ్లపాటు అధికారంలో ఉండి కూడా ఆ భూమిని పట్టించుకోకుండా గాలికొదిలేశారు. కోట్లాది రూపాయల విలువైన ఈ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉంటే.. దానిని తమ చేతుల్లోకి తెచ్చుకోవచ్చన్న కుట్ర చేశారు. అందుకే న్యాయస్థానంలో కొట్లాడలేదు. కానీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విలువైన భూమిని రాష్ట్ర సంపద, ప్రజల ఆస్తిగా భావించి, స్వాధీనం చేసుకోవాలని నిర?యించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమై భూమి స్వాధీనానికి న్యాయ పోరాటం చేయాలని యోచించింది. ఆ మేరకు న్యాయవాదులను నియమించి విజయం సాధించింది. ఇది ప్రభుత్వ, ప్రజా విజయం" అని భట్టి విక్రమార్క వివరించారు. విలువైన భూమిని కాపాడినందుకు ప్రభుత్వాన్ని అభినందించాల్సిందిపోయి... ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందని తప్పుబట్టారు. లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తాపత్రయంతో ఈ భూమిని రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి అప్పగించామని, ఇందులో ఎవరికీ ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని స్పష్టం చేశారు. టీజీఐఐసీ తయారు చేసిన డ్రాఫ్ట్ లే అవుట్‌లో ఈ భూమిలోని సహజసిద్ధమైన రాక్ ఫార్మేషన్స్, మష్రూమ్ రాక్‌ను మినహాయించామన్నారు. భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా ఇవ్వడానికి ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కొన్ని రాజకీయ పార్టీలు, వాటి మీడియా సంస్థలు సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకుని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టబోమని, ప్రజల ఆస్తిని వారి చేతుల్లోకి పోనివ్వబోమని చెప్పారు.

**బీజేపీ, బీఆర్ఎసది ఫెవికాల్ బంధం: పొంగులేటి**

కంచ గచ్చిబౌలి భూమిపై నాలుగైదు రోజులుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఫెవికాల్ బంధాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎసకు ఈ భూమిని కాపాడాలన్న ఆలోచన రాలేదని విమర్శించారు. భూమిని వారి సంస్థలకు అప్పగించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇప్పుడు పర్యావరణం గురించి మాట్లాడుతున్నారని, అప్పట్లో హైరైజ్ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చినప్పుడు పక్షులు, జంతువుల గురించి ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. జంతువులు చనిపోయినట్లు తప్పుడు వీడియోలు స ృష్టిస్తున్నారని, ఇది నీచాతి నీచమైన ప్రచారమని తప్పుబట్టారు. ఇప్పటి వరకు వర్సిటీలో పక్షులు, జంతువులు చనిపోయినట్లు చిన్న ఘటన కూడా చోటు చేసుకోలేదన్నారు. వర్సిటీకి ఎంత భూమి ఉంటే... అంత భూమికి టైటిల్ డీడ్ ఇవ్వాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

**వర్సిటీ భూమిలో ఇంచు కూడా తీసుకోలేదు: శ్రీధర్‌బాబు**

కంచ గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తమ స్వార్థ రాజకీయాల కోసం అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. వర్సిటీకి చెందిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం కబ్జా చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఎకరంపై కూడా వర్సిటీకి చట్టబద్ధ హక్కులు లేవని, ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, సిబ్బంది ఎప్పటి నుంచో కోరుతున్నారని తెలిపారు. కానీ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోలేదని, ఇప్పుడేమో పని గట్టుకుని తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. వారం రోజుల కిందట వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌తో తాము ప్రత్యేకంగా సమావేశమయ్యామని, వారి విజ్ఞప్తి మేరకు దాదాపు 1500 ఎకరాల యూనివర్సిటీ భూములపై చట్టబద్ధ హక్కులు కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నామని వెల్లడించారు


# ఆ అధికారి అహంకారం ఖరీదు 11 కోట్లు

మోపుతుంటారు. ఇలాంటి వ్యవహారమే రోడ్లు భవనాల శాఖ(ఆర్ అండ్ బీ)లో వెలుగుచూసింది. ఒప్పందం ప్రకారం పెరిగిన ధరలకు అనుగుణంగా తన టోల్ ఫీజులు సవరించి పెంచాలని ఓ అధికారిని కాంట్రాక్టర్ కోరారు. నిబంధనల ప్రకారం ఫీజులు పెంచితే సరిపోయేది. కానీ, 2015లో నాటి ఆర్అండ్‌బీ ఉన్నతాధికారి అహంకారానికి పోయారు. ఇంకేదో మనసులో పెట్టుకొని కాంట్రాక్టర్‌తో లడాయికి దిగారు. దీంతో సదరు కాంట్రాక్టర్ న్యాయపోరాటం చేశారు. నగర స్థాయి కోర్టు నుంచి సుప్రీం కోర్టు దాకా పోరాడారు. అన్నిచోట్ల ఆర్అండ్‌బీ అధికారి వాదన వీగిపోయింది. ప్రభుత్వ పరువూ పోయింది. అంతేకాదు, కాంట్రాక్టర్‌కు 2015 నాటి బకాయిలను అసలు, వడ్డీలతో కలిపి చెల్లించాలని దిగువ కోర్టు ఇచ్చిన ఆదేశాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. ఫలితంగా వడ్డీలతో కలిపి రూ.8.94 కోట్లను ఈనెల 15 నాటికి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. లేదంటే 15వ తేదీన విజయవాడలోని ఆర్అండ్‌బీ అతిథి గ ృహాన్ని అమ్మకానికి పెట్టయినా సొమ్ములు సిద్ధం చేయాలని కోర్టు ఆదేశించింది. ఇక, ఈ న్యాయపోరాటంలో ఆర్అండ్‌బీ చేసిన ఖర్చు రూ.2.06 కోట్లపైమాటే. వెరసి మొత్తం ప్రభుత్వంపై రూ.11 కోట్ల భారం పడింది.

**విషయం ఏంటంటే** హైదరాబాద్–గుంటూరు మార్గం పూర్వం స్టేట్ హైవే–2(ఇప్పుడు ఎన్‌హెచ్–167 ఏజీ)గా ఉండేది. ఈ రోడ్డులో నాలుగు హైలెవల్ వంతెనల కాంట్రాక్టును హైదరాబాద్‌కు చెందిన కాంటెక్ సిండికేట్ ప్రైవేట్ లిమిటెడ్ దక్కించుకుంది. బిల్డ్ ఆపరేట్ ట్రాన్సిట్(బీఓటీ) విధానంలో చేపట్టింది. 2003లో ఒప్పందం చేసుకుని 2004 జూలై 12న పనులు పూర్తిచేసింది. టోల్ ఫీజుల వసూలు కాలపరిమితి 2004 నుంచి 2015 వరకు ఉండేలా ఒప్పందం కుదిరింది. టోల్ కాల వ్యవధిలో హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ప్రకారం పెరిగిన ధరలను బట్టి టోల్ ఫీజులు పెంచాలి. ఒప్పందంలోనే ఈ అంశం ఉంది. పెరిగిన ధరలను ద ృష్టిలో పెట్టుకుని 2013లో టోల్ ఫీజులను సవరించి పెంచాలని ఆర్అండ్‌బీని కాంట్రాక్టు సంస్థ కోరింది. దీనికి ఆనాటి ఆర్అండ్‌బీ ఉన్నతాధికారి ఒకరు అంగీకరించలేదు. ఒప్పందంలోని అంశాలను చూడకుండానే విన్నపాన్ని బుట్టదాఖలు చేశారు. దీంతో నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ ఆర్బిట్రేషన్‌కు వెళ్లారు. పెరిగిన ధరల మేరకు టోల్‌ఫీజులు లేకపోవడంతో తమకు భారీ నష్టం జరిగిందని, దీనిని భర్తీ చేసేలా ఆదేశాలివ్వాలని కోరారు. కాంట్రాక్టర్‌కు నష్టపరిహారం చెల్లించాలని ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును ఆర్అండ్‌బీ 2019లో కమర్షియల్ కోర్టులో సవాల్ చేసింది. అయినా ఫలితం దక్కలేదు. ట్రిబ్యునల్ ఉత్తర్వులు అమలు చేయాలని కమర్షియల్ కోర్టు కూడా ఆదేశాలు ఇచ్చింది. లేనిపక్షంలో ఆర్అండ్‌బీ అతిథి గ ృహాన్ని(గెస్ట్ హౌజ్)ను అటాచ్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించింది.

**15 తుది గడువు!** ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుతోపాటు కమర్షియల్ కోర్టు ఆదేశాలను 2020లో ఆర్అండ్‌బీ హైకోర్టులో అప్పీల్ చేసింది. అయితే.. అక్కడ కూడా ఆర్అండ్‌బీ వాదన వీగిపోయింది. కాంట్రాక్టర్‌కు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేస్తూ.. ఆర్అండ్‌బీ పిటిషన్‌ను 2021, నవంబరులో డిస్మిస్ చేసింది. దీంతో గతంలో హెచ్చరించినట్లుగానే ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌ను కమర్షియల్ కోర్టు తన అటాచ్‌మెంట్ లిస్టులో చేర్చింది. కానీ, ఏ చర్యలు తీసుకోకుండా బిల్లుల చెల్లింపునకు ఆర్అండ్‌బీకి చివరి అవకాశం ఇచ్చింది. ఇక, ఇంత జరిగినా ఆర్అండ్‌బీ వెనక్కి తగ్గకపోగా.. చివరి ప్రయత్నంగా 2022లో సుప్రీంకోర్టు మెట్లెక్కింది. కానీ, అక్కడా ఓటమిని మూటకట్టుకుంది. స్థానిక కమర్షియల్ కోర్టు ఇచ్చిన ఆదేశాన్నే అనుసరించాలని పేర్కొంటూ ఆర్అండ్‌బీ వేసిన పిటిషన్‌ను 2024, అక్టోబరు 18న డిస్మిస్ చేసింది. దీంతో కాంట్రాక్టర్ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విజయవాడలోని స్పెషల్ కమర్షియల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు చరిత్ర, పర్యావసనాలను పరిశీలించిన కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. కాంట్రాక్టరుకు టోల్ ఫీజు పెంచకపోవడం వల్ల జరిగిన నష్టం, అసలు, వడ్డీతో కలిపి రూ.8.94 కోట్లను చెల్లించాలని ఆర్అండ్‌బీని గత నెల 25న ఆదేశించింది. లేనిపక్షంలో సీపీసీలోని సెక్షన్ 21, రూల్ 64(1) కింద విజయవాడలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌ను ఏప్రిల్ 15న అమ్మకానికి పెట్టాల్సి ఉంటుందని హెచ్చరించింది. అంటే, ఏప్రిల్ 15లోగా కాంట్రాక్టర్‌కు ఆర్అంబ్‌బీ 8.94 కోట్లు చెల్లించాలి. లేనిపక్షంలో ఈ నెల 15న గెస్ట్‌హౌజ్ కమర్షియల్ కోర్టు నియంత్రణలోకి వెళ్తుంది. ఆ భవనాన్ని కోర్టు అమ్మకానికి పెట్టి, వచ్చిన డబ్బును కాంట్రాక్టర్‌కు చెల్లిస్తుంది.

**ఆర్అండ్‌బీలో ఇదే చర్చ** ఈ పరిణామం ఆర్అండ్‌బీ అధికారులను విస్మయానికి గురిచేసింది. 2013లో ఓ అధికారి చేసిన పొరపాటుకు ఇప్పుడు రూ.కోట్ల భారం మోయాల్సి వస్తోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోర్టు తీర్పు విషయాన్ని ఇప్పటికే ఆర్అండ్‌బీ కార్యదర్శి ద ృష్టికి తీసుకెళ్లారని తెలిసింది. ఇప్పుడు పైకోర్టులకు వెళ్లే అవకాశం కూడా లేకపోవడంతో ఈ నెల 15లోపు డబ్బులైనా కట్టాలి. లేదంటే అతిథి గ ృహాన్నయినా వదులుకోవాల్సిందేనని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇకనైనా అధికారులు తమ సొంత పంతాలు, పట్టింపులు, అహంకారాలకు పోకుండా చట్టం, నిబంధనలు, ఒప్పందాల ప్రకారం నడుచుకుంటే మేలని ఆర్అండ్‌బీ వర్గాలు సూచిస్తున్నాయి



# చరిత్ర మరచిన వీరనారి తిమ్మమాంబ



## -దైవందిన్నె సంస్థానానికి వన్నె తెచ్చిన ఆడపడుచు.

## -గుజ్జ వంశస్థుల ఈ ఆడపడుచుకు దైవందిన్నెలో ఆలయం.

మంత్రాలయం ఏప్రిల్01 పల్లె వెలుగు ప్రతినిధి) అలనాటి చారిత్రక ఆనవాళ్ళు కాలగరరేలో కరిగి పోతున్నాయి. నాటి రాచరిక వ్యవస్థ భవిష్యత్తు తరాలకు సూర్తీ కల్పించాలంటే నాటి పాలకుల ప్రజారంజక పాలన, రైతు సంక్షేమంపై చేపట్టని చర్యలు, భారతీయ కళలు అంతరించి పోకుండా ఆపాలకులు ఆదరించిన కళాపోషణ, ఆపత్సమయంలో వారి వీరోచిత యుద్ధవిద్యల నైపుణ్యాలు, వారి పాలనలో రూపుదిద్దుకొని వికశించిన ఆధ్యాత్మిక ఆలయాలు. సహచర రాజులతో వారి సన్నిహిత సంబంధాలు తదితరాలపై భావి తరాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు చరిత్రపుటల్లో నాటి వైభవాలకు చోటు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నది నగ్నసత్యం. మహారాజులే గాదు, మహారాణులు సైతం రాజ్యాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారన్న నగ్నసత్యాలను తెలుగు ప్రజల ముంగిళ్ళకు తీసుకురావాలనే ఆలోచనే ఈ కథనం. ఆడపిల్ల అబలకాదు ఆగ్రహిస్తే అపరకాళిలామారి ప్రతీకారం తీర్చుకుంటుందని ఒక తెలుగింటి రాచపడుచు 700 సంవత్సరాలకు పూర్వమే రుజువు చేసింది. ఆమె వేరెవ్వరోకాదు నేటి కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండల పరిధిలోని దైవందిన్నె సంస్థానం రాకుమారి తిమ్మమాంబ. భర్త హత్యకు ప్రతీకారంగా గోల్కొండ నవాబు సైన్యాధ్యక్షుని తల తెగనరికిన వీరనారి ఆమె. భర్త మృతదేహంతో పాటు సహగమనం చేసి కన్నవారింటి ఇలవేల్పుగా వెలసిన ధీరవనిత.


**దైవందిన్నె సంస్థానం:-** గోల్కొండను నవాబులు పరిపిలిస్తున్న సమయంలో ప్రస్థుత ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని దైవందిన్నె గ్రామం నాడు ఎంతో పేరుశప్రఖ్యాతులు గడించిన రాజ సంస్థానం. ఈ సంస్థానాన్ని గుజ్జువంశస్థుడైన పెద్దారెడ్డి భూపతి పాలించేవాడు. ఈయన సతీమణి మల్లాంబ. ఈ రాజ దంపతులకు చాలాకాలం వరకు సంతానం కలుగలేదు. సంతాన ప్రాప్తి కొరకు తమ రాజగురువును ఆశ్రయించారు రాజదంపతులు. రాజదంపతులకు సంతానయోగం ఉందని మొదటి సంతానంగా బాలుడు, రెండవ సంతానంగా బాలిక జన్మిస్తారని వీరిలో బాలిక అనన్య ప్రతిభా పాటవాలతో వీరకాంతగా, వీరపత్నిగా, వీరమాతగా వాసికెక్కుతుందని మునీశ్వరుడు సెలవిచ్చి రాజదంపతులను ఆశీర్వదించారు. ఆముని ఆశీర్వాదంతో ఆరాజ దంపతులకు మొదట నాగిరెడ్డి అను కుమారుడు, జన్మించాడు. రెండవ సంతానంగా తిమ్మమంబ జన్మించింది. మౌనీశ్వరుని ఆశీర్వాదంతో తిమ్మమాంబ విద్యాబుద్ధులతో రాణిస్తూనే యుద్ధవిద్యల్లో ఆరితేరింది. 16 వసంతాల వయస్సులోనే తిమ్మమాంబ సౌందర్యరాశిగా ఎదిగింది. ఆమెకు యుక్త వయస్సు రావటంతో పెద్దారెడ్డి భూపతి ప్రస్తుత నందికొట్కూరు సమీపంలోని సాథాన్ కోటకు వెళ్ళిపోయింది. చంద్రశేఖరరెడ్డి, తిమ్మాంబ దంపతులకు రామచంద్రారెడ్డి జన్మించాడు.

**సాథాన్ కోటను ముట్టడించిన కరువుకాటకాలు:-** వర్షాభావ పరిస్థితులు చుట్టుముట్టడంతో సాథాన్ కోట రాజ్యం కరువుకాటకాలతో విలవిలలాడింది. ఈ కారణంగా రాజ్యంలోని ప్రజల నుంచి పన్నులు కట్టించుకోవడం ఆపేశాడు. ప్రజలను ఆదుకునేందుకు ఖజానాలోని ధనాన్ని వినియోగించారు. దీంతో గోల్కొండ నవాబుకు సకాలంలో కప్పం చెల్లించలేక పోయాడు. దీంతో ఆగ్రహించిన నవాబు సాథాన్ కోట రాజునుంచి కప్పం వసూలు చేసుకురావాలని మంత్రి ఖాధర్ ఖాన్. ఈయన కుమారుడైన సేనాపతి వలిఖాన్లను ఆదేశించారు. వారితోపాటు నవాబు సైతం సాథాన్ కోటకు బయలు దేరారు. వీరి రాకను స్వాగతించిన రాజు చంద్రశేఖరరెడ్డి రాజ్యంలో కరువుకాటకాలను వివరించి కప్పం చెల్లించేందుకు కొంత సమయం కావాలని గడువు కోరాడు. చంద్రశేఖరరెడ్డి కప్పం చెల్లించే వరకు సాథాన్ కోటలోనే ఉండమని సేనాధిపతిని ఆదేశించిన నవాబు గోల్కొండకు వెళ్ళిపోయారు.

**కప్పం పేరుతో సేనాపతి సాథాన్ కోటలో బిచాణా:-** ఒక రోజు మంత్రి కోరిక మేరకు రాజు చంద్రశేఖరరెడ్డి కోటలోని సైన్యంతో వేటకై అడవికి వెళ్ళారు. కోటలో ఒంటరిగా ఉన్న గోల్కొండ సేనాధిపతి వలీఖాన్ శిరోభారంతో ఉద్యానవనంలోకి వెళ్ళాడు. అక్కడ పువ్వులు కోస్తున్న అపురూప సౌందర్యరాశి అయిన రాణి తిమ్మమాంబను సేనాధిపతి చూసి మతి భ్రమించిన వలీఖాన్ రాణిని చేరుకోబోగా ఆమె తీవ్రంగా మందలించి కోటకు వెళ్ళిపోయింది. కోటలో తన చెలికత్తెను పిలిచి నవాబుకు చెల్లించేందుకు కప్పం డబ్బును తీసుకువచ్చేందుకు తాను దైవందిన్నె సంస్థానానికి వెళ్ళుతున్నానని రాజు వేట నుంచి రాగానే ఈ విషయం తెలియజేయాలని చెప్పి రాణి తిమ్మాంబ వెళ్ళిపోయింది. మధోన్మత్తుడైన వలీఖాన్ కోటకు చేరుకొని తిమ్మాంబకొరకు గాలించాడు. ఫలితం లేకపోవడంతో రాణి చెలికత్తెను పట్టుకొని తిమ్మాంబ ఆచూకీ చెప్పకపోతే చంపేస్తానని బెదిరించాడు. దీంతో భయపడిన చెలికత్తె రాణి దైవందిన్నెకు వెళ్ళిందని చెప్పింది. అది విన్న వలీఖాన్ వెంటనే దైవందిన్నెకు వెళ్ళి తిమ్మాంబను తీసుకురావాలని లేదంటే చంపేస్తానని చెప్పడంతో బెదిరిపోయిన చెలికత్తె దైవందిన్నెకు వెళ్ళిపోయింది. ఇదేమీ తెలియని రాజు చంద్రశేఖరరెడ్డి వేట బడలికతో కోటకు రాగానే అలసిపోయి నిద్రించాడు.

**రాజు చంద్రశేఖరరెడ్డిని హత్యచేసిన వలీఖాన్:-** ఉద్యానవనంలో జరిగిన సంఘటనను తిమ్మమాంబ రాజుకు చెబితే తనకు చావు తప్పదని భావించిన వలీఖాన్ రాణి వచ్చేలోగానే రాజును చంపితేచాలు ఇటు రాజ్యంతోపాటు అటు రాణి కూడా తన వశం అవుతుందని భావించాడు. అనుకున్నదే తడవుగా రాజు చంద్రశేఖరరెడ్డిని వలీఖాన్ హతమార్చాడు. దీన్ని గమనించిన చంద్రశేఖరరెడ్డి మంత్రి రాజు మృతదేహాన్ని రహస్యంగా నూనె పాత్రలో భద్రపరచి దైవందిన్నె సంస్థానానికి వెళ్ళిపోయాడు. అంతకంటే ముందుగానే దైవందిన్నెకు చేరుకొన్న చెలికత్తె పెద్దారెడ్డి భూపతికి సమాచారం చేరవేసి వెళ్ళిపోయింది. దైవందిన్నకు చేరుకొన్న మంత్రి రాజు పెద్దారెడ్డి భూపతికి జరిగిన సంఘటన వివరించారు. ఈ విషయాన్ని తిమ్మాంబకు తెలియనీయకుండా ఆమెతో కలిసి సాథాన్ కోటకు చేరుకున్నారు. అక్కడ చెలికత్తె ద్వారా భర్త హత్యోదంతం తెలుసుకొన్న తిమ్మమాంబ ఉగ్రరూపం చూసి భయంతో గదిలో దాక్కున్న వలీఖాన్ ను పరుషపు మాటలతో బయటకు వచ్చేలా చేసింది. గది బయటకు రాగానే వలీఖాన్ తలను ఒక్క వేటుతో తెగనరికింది.

**భర్తమృతదేహంతో సహగమనం:-** తన భర్త మృతదేహంతోపాటు తానే సహగమనం చేస్తానని తిమ్మమాంబ తండ్రి పెద్దారెడ్డిని అనుమతి కోరింది. అందుకాయన అనమతించక పోవటంతో తాను తన భర్త మృతదేహం దగ్గర పడుకుంటాను వెంటనే నాప్రాణం పోతే సరే లేదంటే పక్కకు తీయమని కోరడంతో తండ్రి సరేనన్నాడు. క్షితిపై భర్త మృతదేహం పక్కన పడుకుంటాను వెంటనే ప్రాణం పోతే సరే లేదంటే పక్కకు తీయమని కోరటంతో తండ్రి సరేనన్నాడు. క్షితిపై భర్త మృతదేహం పక్కన పడకోగానే తిమ్మాంబ మరణించింది. జరిగిన సంఘటనతో శోకతప్త హృదయాలతో సంస్కారాలు నిర్వహించిన తర్వాత రామచంద్రారెడ్డికి పట్టాభిషేకం నిర్వహించాడు పెద్దారెడ్డి భూపతి.





**స్వప్నంలో తల్లిని తట్టిలేపిన తిమ్మమాంబ:-** సాథాన్ కోటలో జరిగిన విషయాలు తెలియని తిమ్మమాంబ తల్లి మల్లాంబ గాఢనిద్రలో ఉండగా ఎవ్వరో తనను తట్టి లేపినట్లు కలగంది. కలలో తన నగలను దైవందిన్నె సంస్థానంలోని శ్రీలక్ష్మి, వెంకటేశ్వరస్వామి మూర్తులకు అలంక రించేందుకు సాథాన్ కోటనుంచి తలారికి ఇచ్చి పంపగా ఆ తలారి నగలను కాజేయాలని దైవందిన్నె సమీపంలోని కంపాడు గ్రామం సమీపంలోని నల్లవంకలో ఫలానా స్థలంలో పూడ్చిపెట్టడం వల్ల తలారి మణించాడని ఆనగలను తెప్పించి దేవిడీలోని ఆలయానికి కానుకగా ఇవ్వాలని తిమ్మమాంబ తల్లి మల్లాంబను కోరింది. కల నుంచి మేల్కొన్న మల్లాంబ భుజాలు చూసుకోగా నూనె గుర్తులతో చేతి అచ్చులను గమనించిన మల్లాంబ సేవకుడిని నల్లవంకకు పంపి వంకలో తలారి పడిన ప్రాంతంలోనే ఇసుక తవ్విఅక్కడ దాచిన నగలను తీసుకురమ్మని కోరింది. సేవకుడు తెచ్చిన ఆ నగలను దేవిడీ లోని ఆలయానికి అందజేసింది మల్లాంబ. గుజ్జువంశంలో వంశస్తుల ఇళ్ళలో వివాహాలు జరిగే ముందు వధూవరుల పట్టు పీతాంబరాలు, పుస్తెలు, కాలిమెట్టెలు నా సన్నిధిలో ఉంచి పూజలు చేయాలని, మన వంశంలో పుట్టే పిల్లలకు పాలపట్టే గరిటను, ఉయ్యాలను కొనరాదని అలా చేయడం వల్ల మేలు జరుగుతుందని తిమ్మమాంబ తల్లికి వరమిచ్చింది.

**దైవందిన్నెలో వీరనారి తిమ్మమాంబ ఆలయం:-** వీరనారిగా, వీరపత్నిగా, వీరమాతగా విశిష్టతను సంతరించుకొన్న తిమ్మమాంబకు దైవందిన్నెలో ఆలయం నిర్మించి గుజ్జువంశస్తులు పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతియేటా ఏప్రిల్ మాసంలో దైవందిన్నె దేవిడీలోని శ్రీలక్ష్మినరసింహ్మా స్వామికి తిమ్మమాంబ కానుకగా ఇచ్చిన నగలను అలంకరించి రథోత్సవం నిర్వహిస్తున్నారు. ఇంతటి విశిష్టతను సంతరించుకొన్న తిమ్మమాంబను చరిత్రకారులు మరచిపోవడం బాధాకరం. గతంలో సుమారు 50 సంవత్సరాలుగా దైవందిన్నెలో సురభి కంపెని ఆధ్వర్యంలో వీరతిమ్మమాంబ నాటకం ప్రదర్శించడం గమనార్హం.

# మూడు నెలలు మండుటెండలే

## కొన్ని రాష్ట్రాల్లో ఎక్కువరోజులు వడగాలులువాటిలో ఆంధ్రప్రదేశ్ కూడా: ఐఎండీ



రాజుపాలెం మండలం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్. 1 డిల్లీ: ప్రస్తుత వేసవిలో ఏప్రిల్-జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేస్తోంది. మధ్య, తూర్పు ప్రాంతాల్లో, వాయవ్య రాష్ట్రాల్లో ఎక్కువరోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరిస్తోంది. ఎక్కువ ప్రాంతాల్లో గరిష‘ ఉష్ో?గ్రతలు సాధారణ స్థాయికి మించి నమోదవుతాయని, కనిష‘ ఉష్ో?గ్రతలు కూడా పలుచోట్ల సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని ఐఎండీ అధిపతి మృత్యుంజయ్ మహాపాత్ర సోమవారం ఆన్‌లైన్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు. “రాబోయే మూడు నెలలపాటు అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు ఎక్కువగా వడగాలులు వీస్తాయి. మామూలుగానైతే ఈ మూడు నెలల్లో నాలుగు నుంచి ఏడురోజుల వరకు వడగాలులు నమోదవుతుంటాయి. తెలంగాణ, ఏపీ, కరా?టక, రాజస్థాన్, యూపీ, హరియాణా, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువగా వడగాలుల రోజులు కొనసాగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏప్రిల్‌లో దేశంలో చాలా ప్రాంతాల్లో ఎక్కువ ఉష్ో?గ్రతలు నమోదవుతాయి” అని వివరించారు.

# జాతీయ రైతు సదస్సులు జయప్రదం చేయండి.

## రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న..




నంద్యాల ప్రతినిధి :బీ ఏప్రిల్ :01 పల్లె వెలుగు ఈనెల 4న కర్నూల్ లోజరిగే జాతిగా రైతుల సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న పిలుపునిచ్చారు.లిస్థానిక సాయిబాబా నగర్ లోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పార్లమెంటులో చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నా వస్త్రాలను అందించే రైతును రక్షించాలంటే వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రైతుల పరిస్థితి బాగాలేదని వ్యవసాయం గిట్టుబాటు కాక పట్టణ ప్రాంతాలకు వలసలు పోతున్నారని వ్యవసాయ మీద ఉన్న చేసుకున్న అప్పులు భారమై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు డిమాండ్ల సాధన కోసం 60 సంవత్సరములు నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని కేరళ తరహాలో రైతులకు సబ్సిడీ రూపంలో వ్యవసాయ పరికరాలను అందించాలని ఏప్రిల్ నాలుగున జాతీయ రైతు సదస్సు కర్నూలు నందు నిర్వహించడం జరుగుతున్నది కనుక రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున భాష షేక్షావలి పాల్గొన్నారు.

# ఏ నారాయణ లో పెన్షన్ పంపని:ప్రవీణ్ కుమార్



ఆనంతపురం రూరల్ ఏప్రిల్ 1 పల్లె వెలుగు అనంతపురం రూరల్ లోని ఏ. నారాయణ పరం పంచాయయాత్ పరిధి లోని భువనేశ్వర్ నగర్ లో మంగళవారం సెక్రటరీ ప్రవీన్ కుమార్, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపని చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్థానిక పంచాయతీ పరిధిలో ని అర్హులైన ప్రతిఒక్కరికి సజవవుగా పెన్షన్ పంపిణి చేయాలనీ అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుబాటి ప్రసాద్ ఆదేశించారాని తెలిపారు. చివరి గా పేదలకు భరోసా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అని తెలియజేసారు.

# నేడు కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షల తేదీ ప్రకటించాలని కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి.




కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 2 రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు తేదీ ప్రకటించాలని నేడు కలెక్టరేట్ వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని ధర్నాలో కానిస్టేబుల్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా శివకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయం లో 2022లో 6100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిందని, గడిచి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారో తేదీలు ప్రకటించలేదని ఇంతకు నిర్వహిస్తారో లేదో అని చెప్పేసి అభ్యర్థులు అయోమయంలో ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో కానిస్టేబుల్ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించి నియామకాలు చర్యలు చేపడతామని నారా లోకేష్ గారు హామీ ఇచ్చారని ఆ హామీ కూడా ఇంతవరకు అమలు కాలేదని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల తేదీలు ప్రకటించాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగా బుధవారం నాడు కడప కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో అభ్యర్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. సమావేశంలో నగర కార్యదర్శి విజయ్ సహాయ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రైస్ వ్యాన్లు ఇంటింటికి రావాలి...

## ఏపీ ఎమ్మార్పీఎస్, ఆంధ్రప్రదేశ్ దళిత సమైక్య, డిమాండ్....



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 2 స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయం నందు డిప్యూటీ ఎమ్మార్వో సాయి నాథ్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు,

ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ దళిత సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఎల్లయ్య ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కడప ఇంచార్జ్ గడ్డం నరసింహ తదితరులు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పిడిఎస్ రైస్ ఇంటింటికి వ్యాన్ ద్వారా వచ్చి రైస్ పంచేవారు అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రొద్దుటూరు పట్టణంలో వారి ఇష్టానుసారంగా స్టోర్ దగ్గరికి వచ్చి తెచ్చుకోండి అని ప్రజలకు చెప్పడం చాలా దుర్మార్గమైన విషయం అని వారు విమర్శించారు, ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు తెలియపరచినప్పటికీ పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే గతంలో ఇంటి దగ్గరికి వచ్చి ఏ విధంగా ఐతే రైస్ ఇస్తు ఉన్నారో ఆ విధానాన్నే కొనసాగించి ప్రజలకు న్యాయం చేయాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం

# కన్నీరు మున్నీరు అవుతూ ఏడుస్తున్న ఏడు కరువు మండలాలు..!



అనంతపురం ఏప్రిల్ 1 పల్లె వెలుగు అనంతపురం జిల్లా అంటేనే కరువు జిల్లా అని ఓ పోకడ. రబి సీజన్ లో ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో అనంతపురం జిల్లాలో స్థానం లభించింది. 2024-25 రబి కరువు ప్రభావితం మండలాలుగా సోమవారం ప్రభుత్వము ప్రకటించింది. అనంతపురం జిల్లాలో విడపనకల్లు, యాడికి, గుంతకల్లు, ఎల్లనూరు, తాడిపత్రి, బెలుగుప, పెద్దవడుగూరు.మిగిలిన మండలాకు కరవు మండలలా స్థానం దొరకలేదు.

# ఏ పని చిన్నది కాదని నిరూపించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



అనంతపురం ఏప్రిల్ 1 పల్లె వెలుగు కొంతమందికి మట్టి పని అంటే చాలా చులకన భావం ఉంటుంది. ఎంతైనా గొప్ప వాళ్ళు గొప్పవాళ్లే చదివింది ఐఏఎస్ చేసేది జిల్లా కలెక్టర్ పని కానీ ఇసుమంతా అహంకారం కూడా లేదు. ఇది గొప్ప వాళ్ళ లక్షణం. అన్నీ ఉన్నా విస్తరి అణిగి మనకి ఉంటుంది, కానీ ఏమీ లేని విస్తరే ….. ఇక అసలు విషయాని కి వస్తే, అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలంలో తాళ్ల కేర గ్రామం లో ఉపాధి హామీ పథకం కింద పశువుల నీటి తోట్టే కు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ పారా, గంప తో మట్టి ఎత్తి పనులు ప్రారంభించారు. రాయదుర్గం ఎమ్మెల్యే, కాలువ శ్రీనివాసులు శంకుస్థాపనలో పాల్గొన్నారు. గ్రామస్తులు కూటమి నాయకులు ఇందులో తమ వంతు పాత్ర పోషించారు.

# పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ, ఎమ్మార్వోలు.



సింగనమల (అనంతపురం జిల్లా ) ఏప్రిల్ 1పల్లె వెలుగు`( విద్యా వెలుగు సింగనమల మండల కేంద్రం లో జరుతున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాలను మంగళవారం ఆర్ డి ఓ, కేశవ నాయడు, తహసీల్దార్ బ్రహ్మాయ్య తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో గాలి, వెలుతురు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 144 అమలులో ఉందని పత్రికా ముఖంగా తెలిపారు.

# కడప ఉక్కు శిలాఫలకాలకే అంకితమా...

**కూటమి ప్రభుత్వం తక్షణమే సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి.. రాయలసీమ ఎమ్మెల్యేలు మంత్రులు స్పందించాలి.. రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...**

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ఏప్రిల్ 2 స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలుర వసతిగ ృహం నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, 2014 విభజన హామీలో భాగం అయినా రాయలసీమలోని కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి 11 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కడప ఉక్కు పరిశ్రమను శంకు స్థాపనలకు పరిమితం చేసి ఇక్కడి ప్రజానీకాన్ని మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలకే పరిమితమై ఇక్కడి ప్రజానీకాన్ని ఓట్లు సీట్ల కోసం వాడుకుంటున్నారు తప్ప అభివ ృద్ధి చేయడంలో పూర్తిగా వైకల్యం చెందారని వారు విమర్శించారు, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కడప లో వున్న ఏపీజీబీ కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ సంస్థలను కోస్తాకు తరలించడం చాలా బాధాకరం ఇప్పటికే



రాయలసీమలోని కొన్ని పరిశ్రమలు మూతపడటం జరిగినది వర్షాలు లేక పంటలు పండక ఇక్కడి రైతులు ఆత్మహత్యలు నిరుద్యోగులు ఇతర దేశాలకు వలసలు వెళుతున్న విషయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియదా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బిజెపి ఎమ్మెల్యేలు మంత్రులు కడప ఉక్కు పరిశ్రమ పైన స్పందించి కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రాంతంలోని కడప ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకొని పరిశ్రమ ఏర్పాటుకు క ృషి చేసి నిరుద్యోగ యువతీ యువకులకు న్యాయం చేయాలని సీమ అభివ ృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులను చైతన్యం చేసి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం...

## మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ప్రత్యేక అధికారి





భీమవరం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 1, పల్లె వెలుగు మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్యకుమారి జిల్లా పర్యటనకు వచ్చిన సందరరేలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలసి భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానాన్ని సందర్శించారు. తొలుత ఆలయ అర్చకులు పూర?కుంభంతో స్వాగతం పలికి మంగళ వాయిద్యాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి అంతరాలయానికి తోడుకొని వెళ్లారు. ప్రధాన అర్చకులు శ్రీనివాసరావు జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థాన్ని అందజేశారు.

అనంతరం ఆలయ ఆశీర్వచన మండపము నందు జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి లను ఆసీనులను చేసి వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలను, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. తొలుత వీరు ఇరువురు విఙ్ఞేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసరావు, వేద పండితులు, దేవాలయం సిబ్బంది నల్లా లోకనాదం, దేవాలయం ఇన్స్పెక్టర్ యు.రామక ృష?, తదితరులు ఉన్నారు. .

## గిరిజనులకు తేనెటీగల పెంపకం పై ఏడు రోజుల శిక్షణ ముగింపు




కొత్తపల్లి - పల్లె వెలుగు : మండలంలోని గువ్వలకుంట గ్రామపంచాయతీ మజార గ్రామమైన పాలెం చెరువు గూడెం గ్రామంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నంద్యాల వారి ఆధ్వర్యంలో ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం పై ఏడు రోజులుగా శిక్షణ నిర్వహించడం జరిగింది మంగళవారం ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధి డాక్టర్ ఎం జాన్సన్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ వ్యవసాయ పరిశోధనా స్థానము నంద్యాల వారు మాట్లాడుతూ ఈ ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం తేనెటీగల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులు నవలంబించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు అదేవిధంగా తేనెటీగల పెంపకం చేపట్టినట్లయితే తేనెటీగల వలన పంట సాగులో పుష్పాలన్ని కూడా బాగా ఫలదీకరణం చెంది అధిక దిగుబడి పొందటానికి తేనెటీగల పెంపకం దోహ దపడటంతో పాటు గా వీటి పెంపకం వలన అదనపు ఆదాయం కూడా పొందవచ్చని రైతులను ఉద్దేశించి సూచించారు ఈ కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి ఆత్మకూరు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీ ఆంజనేయ మాట్లాడుతూ ఈ తేనెటీగల పెంపకాన్ని శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి తేనెటీగలకు ఏమాత్రం హాని కలగకుండా తేనె తీయడం వలన తేనెటీగల పరిరక్షిస్తూ వాతావరణాన్ని కూడా పరిరక్షించినట్లు అవుతుందని తెలియచెప్పారు ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ శ్రీ ఏజీ నాయక్ గారు గ్రామ సర్పంచ్ శ్రీమతి మసమ్మ గారు వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కె అశోక్ కుమార్ డాక్టర్ కె మోహన్ విషు?వర్ధన్ వారి సిబ్బంది మండల వ్యవసాయ అధికారి శ్రీ మహేష్ వెలుగు సిసి శ్రీ యూసఫ్ గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వీరన్న గారు గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈ సందరరేగా శిక్షణ పొందినటుఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నంద్యాల వారి ఆధ్వర్యంలో ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం పై ఆత్మకూరు డివిజన్ కొత్తపల్లి మండలం పాలెం చెరువు గూడెంలో ఏడు రోజులుగా నిర్వహించడం జరిగింది ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధి డాక్టర్ ఎం జాన్సన్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ వ్యవసాయ పరిశోధనా స్థానము నంద్యాల వారు మాట్లాడుతూ ఈ ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం తేనెటీగల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులు నవలంబించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు అదేవిధంగా తేనెటీగల పెంపకం చేపట్టినట్లయితే తేనెటీగల వలన పంట సాగులో పుష్పాలన్ని కూడా బాగా ఫలదీకరణం చెంది అధిక దిగుబడి పొందటానికి తేనెటీగల పెంపకం దోహ దపడటంతో పాటు గా వీటి పెంపకం వలన అదనపు ఆదాయం కూడా



పొందవచ్చని రైతులను ఉద్దేశించి సూచించారు ఈ కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి ఆత్మకూరు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీ ఆంజనేయ గారు మాట్లాడుతూ ఈ తేనెటీగల పెంపకాన్ని శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి తేనెటీగలకు ఏమాత్రం హాని కలగకుండా తేనె తీయడం వలన తేనెటీగల పరిరక్షిస్తూ వాతావరణాన్ని కూడా పరిరక్షించినట్లు అవుతుందని తెలియచెప్పారు. ఈ సందరరేగా శిక్షణ పొందినటువంటి వారికి తేనెటీగల పెంపకానికి తేనెటీగల పెట్టెలు శిక్షణ పొందిన వారికి ఇవ్వడం జరిగింది. ఏడు రోజుల శిక్షణ కార్యక్రమానికి పూర్తి చేసుకున్నటువంటి వారికి సర్టిఫికెట్లు కూడా ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ శ్రీ ఏజీ నాయక్ గారు గ్రామ సర్పంచ్ శ్రీమతి మసమ్మ గారు వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కె అశోక్ కుమార్ డాక్టర్ కె మోహన్ విషు?వర్ధన్ వారి సిబ్బంది మండల వ్యవసాయ అధికారి శ్రీ మహేష్ వెలుగు సిసి శ్రీ యూసఫ్ గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వీరన్న గారు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భద్రత పెన్షన్ పంపిణీకి ప్రభుత్వము96.87 కోట్లు

**2,25.718 మంది లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం చీఫ్ బ్యూ రో: ఏప్రిల్ 1 పల్లె వెలుగు ట్రాన్స్ జెండర్స్ సామాజిక పింఛన్లను సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో మెరుగైన జీవనాన్ని కొనసాగించాలని మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవ ృద్ధుల శాఖల ప్రభుత్వ కార్యదర్శి మరియు పశ్చిమ గోదావరి జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి అన్నారు.

మంగళవారం భీమవరం పట్టణం దుర్గాపురం, పాలకోడేరు మండలం గొల్లల కోడేరు గ్రామాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి ఏ.సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందరరేగా ప్రత్యేక అధికారి ఏ.సూర్యకుమారి పెన్షనర్లతో మాట్లాడుతూ వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు, చదువుకుంటున్నవారి వివరాలు, ఏమేమి పనులు చేస్తున్నారు, స్వయం సహాయక సంఘాల గ్రూపులలో సభ్యులుగా ఉన్నారా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత భీమవరం పట్టణం దుర్గాపురంలో ట్రాన్స్ జెండర్ కు పెన్షన్ అందజేస్తున్న సందరరేలో ట్రాన్స్ జెండర్ సర్టిఫికెట్ ఉందా, మీరు ఏం పని చేస్తున్నారు అడుగుతూ, ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక పింఛను సద్వినియోగం చేసుకొని, అదనపు ఆదాయంగా సంఘంలో గౌరవప్రదమైన పనులను చేస్తూ జీవనాన్ని గడపాలని సూచించారు. యాచక వ ృత్తిని ఇక మీదట కొనసాగించవద్దని సున్నితంగా మందలించారు. మానసిక వికలాంగత్వంతో బాధపడుతున్న యువకుడును పలకరిస్తూ . కిడ్నీ వ్యాధితో డయాలసిస్ చేయించుకున్న మహిళతో ఆరోగ్య విషయమై ఆరా తీశారు. అనంతరం పాలకోడేరు మండలం గొల్లల కోడేరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సందరరేలో మహిళలతో మాట్లాడుతూ ఏం పనులు చేస్తున్నారు, పింఛన్ల మొత్తాన్ని ఎలా సద్విని చేసుకుంటున్నారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ వ ృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం పింఛన్లను పెద్ద మొత్తంలో పెంచి వారికి అండగా నిలిచిందన్నారు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ 1న ఎన్టీఆర్ భద్రతా పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.96.87 కోట్లు విడుదల చేయడం జరిగిందని, వీటిని 2,25,718 మంది లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ల పంపిణీ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆత్మీయ పలకరింపు వాయిస్ వినిపించిన తర్వాతనే లబ్దిదారులకు పెన్షన్లు అందించాలన్నారు. జిల్లాలో పది సచివాలయాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని, దీనిలో ఐదు పట్టణాల్లోని వార్డు సచివాలయాలు, మరో ఐదు గ్రామ సచివాలయాలు ఉన్నాయన్నారు. చంద్రబాబు వాయిస్ తో పెన్షన్ దారిని వివరాలు, ఎంతపెన్షన్ ఇస్తున్నారు, తదితర సమాచారం లబ్దిదారునికి వినిపించి అనంతరం పెన్షన్ అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా సకాలంలో పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందరరేలో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, డి ఆర్ డీ ఏ ఏపీవో పెన్షన్స్ మురళీక ృష?, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. .



## టిడిపి సభ్యత్వ కార్డు పంపిణీ



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు : కుప్పం పట్టణం కొత్తపేటలోని 16 వార్డులో సోమవారం టిడిపి సభ్యత్వ కార్డు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెల్లి టిడిపి సభ్యత్వం కార్డు లబ్ధిదారులు ఓటిపి నమోదు చేసుకుని కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ విస్తరణ విభాగ సభ్యులు వెంకటరమణ బాబు, కన్నన్, రాజారాం, కదిరప్ప, మాజీ ఎంపిటిసి క ృష?, కొత్తపేట టిడిపి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు నుంచి రాత్రి పది గంటల వరకు మాత్రమే హోటళ్లు,దుకాణాలు

**కేవీ మహేష్( డి.ఎస్.పి )**



హిందూపురం సత్యసాయి జిల్లా ఏప్రిల్ 1పల్లె వెలుగు రంజాన్ నెలలో పొడిగించిన సమయ వేళల్లో మార్పులు తేవడం జరిగింది. మంగళవారం నుంచి యధావిధిగా రాత్రి పది గంటల లోపే హోటళ్లు, దుకాణాలు మూసివేయాలని డిఎస్పి కే వి మహేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష లో ఉన్న ముస్లిం సోదరులను ద ృష్టిలో ఉంచుకొని రాత్రి సమయాల్లో కొద్దిగా మార్పులు చేస్తూ 10 గంటల నుండి 10:30 వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఇక రంజాన్ అయి పోవడంతో యధావిధిగా రాత్రి 10 గంటల లోపే షాపులు హోటళ్లు బంద్ చేయాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకోబడతాయని ఓ ప్రకటన విడుదల చేశారు.

## టిడిపి సీనియర్ కార్యకర్త మోది న్ సాబ్ ఇక లేరు!



అనంతపురం నగరంలోని 20వ డివిజన్ మోమిన్ స్ట్రీట్ కు చెందిన టీ డి పీ.సీనియర్ కార్యకర్త మోదిన్ సాబ్ మంగళవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న అనంతపూర్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. కూటమి నాయకులు మోదిన్ సాబ్ ఇంటికి వెళ్లి ఆయన భౌతికాయాని కి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతులు తెలియజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చరితాత్మకం, పేదలకు శుభదినం: తెదేపా నాయకులు



రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 01 పల్లె వెలుగు : పేరూరు : రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు నేడు పంపిణీ చేసిన కార్యక్రమం ఒక చారిత్రాత్మకామని పేద బడుగు బలహీన వర్గాలకు ఒక శుభదినం అని రుద్రవరం మండలం పేరూరు గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రామ్ నాథ్ రెడ్డి, సింగ రమణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పేదలను ఆదుకోవడమే టిడిపి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇకపై ఏడాదికి 33 ,100 కోట్ల పెంచను లబ్ధిదారులకు ఖర్చు చేయబోతున్నారని రాబోయే రోజుల్లో 1,65,500 కోట్ల పెన్షన్ కింద పేదలకు ఖర్చు పెట్టబోతున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అందరి పార్టీ అని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సిద్ధాంతంతో ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించడానికి రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు ఆళ్లగడ్డలో భూమా అఖిలప్రియ గారు ప్రజల కోసం పోరాడుతున్నారని ప్రజాసంకల్పమే ధ్యేయంగా జీవిస్తున్నారని ఈ సందరరేగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సచివాల సిబ్బంది, భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను మోసం చేసింది: జేవి రమణ (సీ ఐ టీ యూ )

ధర్మవరం,సత్య సాయి జిల్లా ఏప్రిల్ 1 పల్లె వెలుగు ఓటమి ప్రభుత్వం ఎన్నికల సందరరేగా మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని,హామీ ఇచ్చి మోసం చేసిందని (సీఐటీయూ) మండల కన్వీనర్ జేవి రమణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం నుంచి స్థానిక కాలేజీ సర్కిల్ మీదుగా ర్యాలీని నిర్వహించారు. ప్రభుత్వం కార్మికులను నష్టం కలిగించే పద్ధతులను మానుకోవాలని అన్నారు.



# ఎక్కడ దాకున్నా బయటకు రప్పిస్తాం



**వైసీపీ అక్రమార్కులకు మంత్రి సవిత హెచ్చరిక**
**వారు దోచుకున్న ప్రతి రూపాయినీ ప్రజలకిస్తాం**
**తప్పు చేసినవారే బాతు రూమ్ ల్లో జారిపడుతున్నారు**
**జగనో టూరిస్ట్..**
**కాంగ్రెస్ పిలుపు కోసం ఎదురు చూపులు...**
**అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబు : మంత్రి సవిత**

పెనుకొండ : చీఫ్ బ్యూరో ఏప్రిల్ 1 పల్లె వెలుగు అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు ఎక్కడ దాకున్నా బయటకు తీసుకొస్తామని, వారు దోచుకున్న ప్రతి రూపాయిని స్వాధీనం చేసుకుని, ప్రజలకిస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. తప్పు చేయనప్పుడు భయమెందుకని, తమ ప్రభుత్వం ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోదని తెలిపారు. జగనో టూరిస్ట్ అని, అప్పుడప్పుడు రాష్ట్రానికి వచ్చి వెళ్లిపోతున్నారని ఎద్దేవా చేశారు. పెనుకొండ పట్టణంలోని గడంగ్ వీధి, కుమ్మరిదొడ్డి కాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను స్వయంగా మంత్రి సవిత పెన్షన్లు అందజేశారు. ఈ సందరరేగా తనను కలిసి విలేకరులతో ఆమె మాట్లాడారు. మొన్న ఉగాది, నిన్న రంజాన్, ఈరోజు పెన్షన్ల పండగను రాష్ట్రంలో జరుపుకుంటున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షలకు పైగా లబ్ధిదారులకు రూ. 2,717 కోట్లు అందజేస్తున్నామన్నారు. సత్యసాయి జిల్లాలో 2.61 లక్షల మందికి రూ.117 కోట్లు, పెనుకొండ నియోజక వర్గంలో 41 వేల మందికి రూ.17 కోట్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉధృతంగా చేపడుతున్నారన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా వితంతవులు, వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల మేర పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. రాజధాని అమరావతి, పోలవరం, విశాఖ రైల్వే జోన్ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. త్వరలో టీచర్ పోస్టు భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

**పెనుకొండ రూపరేఖలు మారుస్తున్నాం...** అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే పెనుకొండ పట?ణం రూపు రేఖలు మార్చినట్లు మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుతం పెనుకొండ పట్టణంలోనే రూ.5 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పట్టణంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డు పూర్తి చేశామని, త్వరలో కోనాపురం, ఇస్లాపురం రోడ్లను కూడా నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఇటీవలే పెనుకొండ ఆర్చ్ ని అభివృద్ధి చేశామని, త్వరలో పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. పట్టణంలో తాగునీటి కల్పనకు ఇప్పటికే పటిష్ట చర్యలు తీసుకున్నామని మంత్రి సవిత తెలిపారు.

**పశువుల సంరక్షణకు పెద్దపీట** ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని పశువుల సంరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఇప్పటికే నియోజక వర్గ వ్యాప్తం గోకులం షెడ్లు నిర్మాణాలు ప్రారంభించామన్నారు. దీంతో పాటు పశువులకు నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి తాగునీటి తొట్టెలు కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. స్వచ్ఛాంధ్రలో పెనుకొండ పట్టణాన్ని ప్రథమ స్థానంలో నిలుపుదామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు.



**ఎక్కడ దాక్కున్నా బయటకు రప్పిస్తాం** జగన్ ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులను ఎక్కడ దాక్కున్నా బయటకు రప్పిస్తామని, వారు దోచుకున్న ప్రతి రూపాయిని కూడా స్వాధీనం చేసుకుని ప్రజలకిస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. గడిచిన అయిదేళ్లు దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగిందన్నారు. తప్పు చేయకుంటే ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని, రెడ్ బుక్ అంటే భయమెందుకని మంత్రి ప్రశ్నించారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటోందని స్పష్టంచేశారు. తప్పు చేసిన వారే బాత్ రూమ్ లు జారి పడుతున్నారని, వారికి కాళ్లు విరిగితున్నాయని, కొందరు బొంబాయికి ఫ్లైట్ లో వెళుతున్నారని, మరికొందరు మెంటల్ గా డిస్టబ్ అవుతున్నారని, ఇంకొందరికి బీపీలు, షుగర్లు పెరిగిపోతున్నాయని ఎద్దేవా చేశారు.

**జగనో టూరిస్ట్...** జగనో టూరిస్ట్ అని, అప్పుడప్పుడూ రాష్ట్రానికి వచ్చి బెంగుళూరుకు వెళ్లిపోతుంటారని మంత్రి సవిత ఎద్దేశా చేశారు. ఆయన అయిదేళ్ల పాటు కళ్లు మూసుకుని కూర్చోవడం వల్లే ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ లో చేరడానికి జగన్ చూస్తున్నారన్నారు. ఆ పార్టీ పిలుపుకోసం ఎదురు చూపులు చూస్తున్నారన్నారు. 2014-19 మధ్య అధికారంలో తమ పార్టీ ఉందని, తరవాత 2019-24 మధ్య ప్రతిపక్షంగా ప్రజల తరఫున పోరాటం చేశామన్నారు. ఈరోజు వైసీపీ వారు అసెంబ్లీకి కూడా రావడానికి భయపడుతున్నారని, దొంగల్లా వచ్చి వెళుతున్నారని అన్నారు. తామేనాడూ వైసీపీ నాయకులు మాదిరిగా పారిపోలేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి..

**లోపాలకు తావు లేకుండా రీ సర్వే పూర్తి చేయాలి..**
**మాదేపల్లిలో రీసర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**





ఏలూరు చీఫ్ బ్యూరో ఏప్రిల్,1: పల్లె వెలుగు ఏటువంటి లోపాలకు తావు లేకుండా రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్న రీసర్వేను కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందరరేగా ఆమె మాట్లాడుతూ రీసర్వే ఎంత మంది చేస్తున్నది, ఎన్ని ఎకరాలు చేస్తున్నారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీసర్వే చేసే భూముల్లో ముందుగా రైతులకు నోటీసులు ద్వారా తెలియజేస్తుంది లేనిది ఆరా తీశారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, చిన్న తప్పు కూడా ఆస్కారం లేకుండా రీసర్వే పూర్తి చేయాలన్నారు. మాదేపల్లి గ్రామాన్ని ప్రభుత్వం రీసర్వే ప్రాజెక్ట్ పైలెట్ గా ఎంపిక చేయడం జరిగింది. గ్రామంలో 1507 ఎకరాల 98 సెంట్లు భూమి ఉండగా దానిని రీ సర్వే 6 బ్లాక్స్ 250 ఎకరాలు వచ్చేటట్లుగా విభజించి రీ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. భూమి విస్తీర?ంలో వ్యత్యాసాలపై వచ్చిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, తహశీల్దారు శ్రీనివాస్, రీ సర్వే డిటి నాగమణి, పంచాయితీ సెక్రటరీ సుమతీ, గ్రామ సర్వేయర్లు, మండల సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

## పాత కలెక్టరేట్, పాత రిమ్స్ భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



వైయస్సార్ జిల్లా, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 1: పల్లె వెలుగు పోటీ పరీక్షల సంసిద్ధం అయ్యే విద్యార్థులు కోసం బీసీ భవన్ ను మరింత వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక పాత రిమ్స్, పాత కలెక్టరేట్లోని ప్రాంగణాలను,భవనాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా పాత రిమ్స్ లోని ఖాళీ స్థలాల ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం పాత రిమ్స్ వెనుక భాగంలో నూతనంగా నిర్మించిన బీసీ వెలోఁరే భవనాన్ని బీసీ సంక్షేమ శాఖ అధికారితో కలిసి మీటింగ్ హాలు ,తరగతి గదులు, ఇతర రూములను పరిశీలించారు. బీసీ వెలోఁరే భవన్ ఫండ్స్, మెయింటెనెన్స్ తదితర అంశాలపై ఆరా తీశారు.బీసీ వెలోఁరే భవనాన్ని మరింత వినియోగం లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పాత కలెక్టరేట్ లోని ప్రాంగణాలను, గదులను పరిశీలించి అక్కడి గత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, బి.సి వెలోఁరే అధికారి భరత్ కుమార్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీని పరిశీలించిన కలెక్టర్

**లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి**

ఏలూరు, బ్యూరో ఏప్రిల్ 1: పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కె..వెట్రీసెల్వి ఏలూరు రూరల్ మండలం మాదేపల్లిలో పర్యటించి స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లు అందించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వము మీకు అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు తెలిపారు. కొంతమందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేశారు.ఈ సందరరేగా లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రతి నెల సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా లేదా అంటూ ఆరా తీశారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నట్లు కలెక్టర్ కు లబ్ధిదారులు వివరించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వృద్ధాప్యం, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, హెచ్ఐవీ వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు,డప్పు కళాకారులకు రూ.4 వేలు పింఛన్ ఇస్తోందన్నా రు. వికలాంగులకు రూ.6 వేలు, డీఎంహెచ్ పెన్షన్లు రూ.10 వేలు, ఇందులో శాశ్వత వికలాంగులకు రూ. .15 వేల పింఛన్ అందిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,60,195 మంది లబ్దిదారులకు సుమారు రూ.113.14 కోట్లు పంపిణీకి



చర్యలు చేపట్టాగా మంగళవారం మధ్యాహ్నం నాటికే 2,27,108 మందికి రూ.98.51 కోట్లు (సుమారు 87 శాతం) పెన్షన్ల పంపిణీ పూర్తి చేశారన్నారు. జిల్లా కలెక్టర్ వారి వెంట ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, డ్వామా పిడి సుబ్బారావు,తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కడప జిల్లా పశ్చిమ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి.

**జిల్లాలోనే పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న చక్రాయపేట కరువు కనపడలేదా?**
**పశువులను కబేలాలకు పంపుతున్నారు, పశుగ్రాసం పంపిణీ చేయండి.**
**సిపిఎం, రైతు సంఘం డిమాండ్.**

కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 2 2025 ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి సంయుక్తంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ... కడప జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో గత ఖరీఫ్, రబీ సీజన్లో అతివృష్టి, అనావృష్టితో రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, 2025 మార్చి 28వ తేదీన కేంద్ర ప్రభుత్వ కరువు బృందం కడప జిల్లాలో పర్యటించారని తెలిపారు. జిల్లాలోని రైతు సంఘాలతో గాని, వివిధ పార్టీల ప్రతినిధులతో గాని మాట్లాడకుండా, జిల్లాలోని అన్ని మండలాలు పర్యటించకుండా , రైతాంగంతో మాట్లాడకుండా, జిల్లా ఉన్నతాధికారులు ఇచ్చినటువంటి అర కోరల సమాచారంతో కేంద్ర ప్రభుత్వం కరువు బృందం జిల్లాలోని 10 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన కరువు మండలాలలో కడప జిల్లా పశ్చిమ మండలాలు ఏ ఒక్కటీ లేవన్నారు. ఈ వైఖరి జిల్లాలో నష్టపోయిన రైతాంగానికి అన్యాయం చేస్తుందని వారు తెలిపారు. ముఖ్యంగా కమలాపురం , పులివెందుల జమ్మలమడుగు నియోజకవర్గాలలో అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు సాగు చేసిన మినుము, పెసర, వేరుశనగ, మిర్చి, పసుపు, బుడ్డ సెనగ, ఉద్యానవన పంటలు పూర్తిగా నష్టపోయి అప్పులు చేసుకొని దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పటికీ కూడా కరువు మండలాల ప్రకటించకపోవడం చాలా అవగాహన రహిత చరి అన్నారు. వర్షాధార పంటల మీద రైతులు భారీగా ఆధారపడ్డారని, రైతులు సాగు చేసిన పంటలకు కనీసం పెట్టుబడిమైన కూడా దిగుబడి రాక, భూములను చూసి రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్న పాలకులకు కనికరం లేకపోవడం చూస్తుంటే రైతాంగం పట్ల ఈ ప్రభుత్వానికి పాలకులకు ఏమాత్రం శ్రద్ధ ఉండడం లేదన్నారు. కల్లిబొల్లి మాటలతో రైతుల ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబించడం రైతులకు తీవ్ర అన్యాయం చేసినట్లే అన్నారు. కడప జిల్లాలో పది మండలాలను మాత్రమే కరువు ప్రాంతంగా ప్రకటించడం కూడా చాలా విడ్డూరంగా ఉందన్నారు. జిల్లావ్యాప్తంగా 36 మండలాలలో తీవ్ర లోటు వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు విలయతాండవం చేస్తున్నప్పటికీ, కేవలం పది మండలాలనే కరువు ప్రాంతంగా గుర్తించడం గమనిస్తే రైతుల ఓట్లతో అందలమెక్కిన నాయకులు రైతాంగ సమస్యల పట్ల ఏమాత్రం శ్రద్ధ వహించలేదన్న విషయం అర్థమవుతోందన్నారు. పూర్తి కరువుతో అలమటించిపోతున్న కమలాపురం తాలూకాలోని ఏ ఒక్క మండలాన్ని కూడా కరువు మండలాలుగా ప్రకటించలేదన్నారు. పశ్చిమ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం గమనిస్తే అధికారులకు సైతం చిన్న చూపు ఉన్నట్లు అర్థమవుతోందన్నారు పశ్చిమ ప్రాంతంలో లో డెబ్బై శాతం పైగా రైతాంగం వర్షాధార వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని అటువంటి వారందరికీ కరువు ప్రాంతంగా ప్రకటించి ఉంటే కొంతవరకైనా ప్రభుత్వం నుంచి సహాయం అందే దన్నారు. జిల్లాలోని 36 మండలాలలో త్రాగునీటి సమస్య, లోటు వర్షపాతం, భూకరభజలాల ఇంకిపోవడం, పశువులకు గ్రాసం లేక పశువులను కబేలాలకు తరలించడం, పంట దిగుబడి తగ్గిపోవడం, పంటలకు గిట్టుబాటు ధర లేక నష్టపోవటం, లాంటివి కేంద్ర ప్రభుత్వ కరువు అంచనా బృందానికి కనపడలేదా అని వారు ప్రశ్నించారు. కడప జిల్లాలోనే పాల ఉత్పత్తిలో అత్యధిక శాతం పులివెందుల తాలూకాలోని చక్రాయిపేట ఉన్నదని అక్కడ కరువు తాండవిస్తోందని పశువులకు క్రాసం లేక కబేలాలకు తరలిస్తున్నారని సాక్షాత్తు జిల్లా పరిషత్ సమావేశాల్లోనే భారీ చర్చలు జరిపి ఇప్పుడు కరువు మండలాల లిస్టులో చక్రాయపేట ప్రకటించకపోవడం పులివెందుల నియోజకవర్గం కావడమా అని వారు ప్రశ్నించడం జరిగింది.



**నమస్కారములతో,**
**బి.దస్తగిరి రెడ్డి**
**ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కడప జిల్లా.**

## 92 శాతం పింఛన్ల పంపిణీ

దొర్నిపాడు ఏప్రిల్ 1 పల్లె వెలుగు దొర్నిపాడు మండలంలోని ఆయాగ్రామాల్లో వివిధ రకాల పింఛను పొందుతున్న లబ్ధిదారులకు 92శాతం పింఛన్లుపంపిణీ చేసినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉదయం ఐదు గంటల నుండి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పింఛన్లు పొందుతున్న వారి ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు 100% పంపిణీ కార్యక్రమాన్ని త్వరలో పూర్తి చేస్తామని ఆమె తెలిపారు లబ్ధిదారులు అందుబాటులో లేకపోవడంతో 8 శాతం పంపిణీ కార్యక్రమం చేయలేదన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు



## చెరువుల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




తిరుపతి చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 1 పల్లె వెలుగు మునిసిపాలిటీల పరిధిలోని చెరువుల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలు నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య తో కలిసి చెరువుల సుందరీకరణ పనులు పై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ, ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధి లోని చెరువుల ఆక్రమణ, సప్లై చానల్స్ పురోగతి పక్కగా సరిచూసుకొని సుందరీకరణ అభివృద్ధి పనులను ప్రణాలిక బద్ధంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు సరదాగ కాసేపు గడిపేందుకు చెరువు దగ్గర కి వస్తారని వారికి ఆహ్లాదపరిచేలా అవసరమైన వసతులు , చెరువులు వద్ద కట్ట విస్తరణ గ్రీనరీ, లైటింగ్, బెంచీలు పూల మొక్కలు ఏర్పాటు చేసి పచ్చగా ఉండేలా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. ట్యాంకుల వద్ద సప్లై చానల్స్ కూడా పునరుద్ధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, కాళహస్తి రివెన్యూ అధికారులు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, ఎస్ ఈ శారద, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజు, ఏ డి సర్వేయర్ అరుణ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఈ శ్యామ్ సుందర్, తుడ ఎస్ ఈ కృషా?రెడ్డి, తాసిల్దారులు భాగ్యలక్ష్మి, రామంజనేయులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



**4.23 లక్షల మంది వేతనదారులకు వేతనాలు రూపంలో రూ. 312.57 కోట్లు చెల్లింపు..**

**రానున్న మూడు నెలల్లో మరో 90 లక్షల పనిదినాలు కల్పించాలనే లక్ష్యం..**

**అందరికి పనికల్పించి ఉపాధిహామీ పనుల్లో పురోగతి చూపాలి..**

ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్,1: పల్లె వెలుగు జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా 2024-25 లో ఇంతవరకు కోటి 23 లక్షలు పనిదినాలు కల్పించామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వెల్లడించారు.

మంగళవారం ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి పంచాయితీలో ఉపాధిహామీ పథకం పనులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 3.77 లక్షల జాబ్ కార్డులు ఉండగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో కోటీ 20 లక్షల పనిదినాలు కల్పించాలనే లక్ష్యంగా ఇంతవరకు కోటీ 23 లక్షల (103శాతం) పనిదినాల లక్ష్యాన్ని సాధించామన్నారు. ఇంతవరకు 4.23 లక్షల మంది వేతనదారులకు రూ. 312.57 కోట్లు వేతనాలు చెల్లించామన్నారు. రానున్న మూడు నెలల్లో మరో 90 లక్షల పనిదినాలు కల్పించాలనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. అందరికీ ఉపాధి కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అదే విధంగా 2024-25 సంవత్సరంలో 206 కోట్ల రూపాయలతో రోడ్లు, తదితర మౌలిక సదపాయాలు కల్పించామన్నారు. భూగరజేలాల అభివ ృద్ధికి గాను 5 వేల ఫారంపాండ్లు త్రవ్వాలని నిర?యించామన్నారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా తమ్మిలేరులో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీల దగ్గరకు వెళ్లి కలెక్టర్ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధిహామీ కూలీలు వారి పనిచేసిన దానికి సకాలంలో వారి ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి లేనిదీ ఆరాతీశారు. అదేవిధంగా కూలీల హాజరు పట్టిక పనిప్రదేశంలో త్రాగునీరు, నీడ తదితర



మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుని పనిచేసు కోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత ఉపాధి

హామీ పదకం సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, డ్వామా పిడి కె. వెంకట సుబ్బారావు, తహాశీల్దారు శ్రీనివాసరావు, దెందులూరు నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె. రఘురామయ్య తదితరులు ఉన్నారు. .

# ఆదివారం సెలవు...?

**-భారత దేశంలో ఆదివారం సెలవు రావటానికి నారాయణ్ మేఘాజీ లోఖండే.**



మంత్రాలయం ఏప్రిల్ 01 పల్లె వెలుగు (ప్రతినిధి) భారతదేశంలో ఆదివారం సెలవు రావటానికి ఇతనే కారణం. మొదట బ్రిటిష్ వారు భారతీయులతో వారం రోజులూ పనిచేయించు కునేవారు. నారాయణ్ మేఘాజీ ఆదివారం సెలవు ఇవ్వాలని కోరితే బ్రిటిష్ వారు ఒప్పుకోలేదు. అప్పుడు నారాయణ్ మేఘాజీ 1881 నుండి 1889లో బ్రిటిష్ వారు ఆదివారాన్ని సెలవు దినంగా ప్రకటించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మణి**



చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ) ఏప్రిల్ 1 : కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ జరిగింది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ... టిడిపి ప్రభుత్వంలోనే ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలందరికీ పెన్షన్ లు అందుతున్నాయన్నారు. ఇళ్ల వద్దకే పెన్షన్ తీసుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# ముగిసిన పది పరీక్షలు

**- సాంఘిక శాస్త్రం పరీక్షకు 248 మంది విద్యార్థులు హాజరు**



కొత్తపల్లి- పల్లె వెలుగు: మార్చి నెల 17వ తేదీ నుంచి జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. పరీక్షలలో చివరి రోజైనా సాంఘిక శాస్త్రం పరీక్షకు 248 మంది విద్యార్థులు హాజరయ్యారు. కొత్తపల్లి పరీక్షా కేంద్రం నందు 171 మంది విద్యార్థులకు గాను 168 మంది విద్యార్థులు హాజరవగా 3 విద్యార్థులు గైహాజరు అయ్యారని పరీక్షల నిర్వహణ అధికారి వెంకటరమణాచారి తెలిపారు. గోకవరం పరీక్షా కేంద్రం నందు 87 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 80 మంది విద్యార్థులు హాజరయ్యారని ఏడుగురు విద్యార్థులు గై హాజరయ్యారని చీఫ్ ఎగ్జామినర్ వెంకట శివుడు వెల్లడించారు. రెండు పరీక్ష కేంద్రాలకు గాను 258 మంది విద్యార్థులు హాజరు అవ్వవలసి ఉండగా 248 మంది విద్యార్థులు హాజరై పదిమంది విద్యార్థులు గైహాజర్ అయినట్లు వారు తెలిపారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఉత్సాహంతో గ్రామాలకు వెళ్ళసాగారు. వీరి కోసం వేచి ఉండాల్సిదే

## పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానించిన .

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**



కర్నూలు పల్లె వెలుగు....సుధీరకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.ఈ సంధర్భంగా మంగళవారం పదవి వీరమణ పొందిన

1) కర్నూలు పిసిఆర్ - ఎస్సై బి. పుల్లన్న నాయక్ ,
2) ఎఆర్ ఎస్సై ఎల్ . ఎస్. రంగా రెడ్డి ,
3) ఎఆర్ పిసి కె. వెంకట రామి రెడ్డి లను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష? మోహన్, కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్, డిపిఓ ఏవో విజయ కుమార్ నాయుడు, స్పెషల్ బ్రాంచ్ సిఐ లు కేశవ రెడ్డి, తేజ మూర్తి, ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నిరుపేదలకు కొండంత అండ.

**బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కడియంవెంకటేశ్వర్ల యాదవ్**



జూపాడుబంగ్లా మార్చి1 (పల్లె వెలుగు ఎన్టీఆర్ భరోసా పథకం నిరుపేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తుందని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లను అందిస్తారు. స్వయంగా బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసి కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.సందరరేగా బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ సమాజంలో నిరాధారణకు గురిఅయిన నిరుపేదలకు భరోసా అభినందనీయం అన్నారు.ప్రతినెల వ ృద్ధాప్య, వితంతు, వికలాంగులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల ప్రభుత్వం పింఛన్ అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పుల్లయ్య, చిన్న వెంకటేశ్వర్ల యాదవ్ ,పెన్షన్ లబ్ధిదారు ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని 2,38,302 పింఛనుదార్లకు రూ.103.30 కోట్ల రూపాయల పంపిణీ

**లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, పల్లె వెలుగు....ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఏప్రిల్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 38 వేల 302 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.30 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా నగరంలోని సాయిబాబా సంజీవ నగర్ లో అరుణ జ్యోతి, శంకరమ్మ లకు వితంతు పెన్షన్లు, దేవర్ల నరసింహులు, భీమక్క, లలితా బాయి, రాగప్ప లకు వ ృద్ధాప్య పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు...ఈ సందరరేగా పెన్షన్ అందచేసే సమయంలో సర్వర్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా?? టెక్నికల్ సమస్యలు ఏమైనా ఉన్నాయా?? అని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... లబ్ధిదారులతో మాట్లాడుతూ పెన్షన్ లు సరైన సమయానికి ఇస్తున్నారా?? ఉదయం ఏ సమయానికి ఇస్తున్నారు ?? ఒకవేళ ఈ నెల మీరు పెన్షన్ తీసుకోకపోతే వచ్చే నెల రెండు పెన్షన్ లు కలిపి తీసుకోవచ్చు అని కలెక్టర్ పెన్షన్ దారులకు అని అవగాహన కల్పించారు.. దేవర్ల నరసింహులకు వ ృద్ధాప్య పెన్షన్ ను అందచేస్తూ కలెక్టర్ వారి కుటుంబం, పిల్లల గురించి అడిగి తెలుసుకున్నారు.. అతని ఇల్లు సరిగా లేకపోవడంతో ఇంటిని నిర్మించుకునేందుకు అతని నుండి దరఖాస్తు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత సచివాలయం సిబ్బందిని ఆదేశించారు... ఎవరికైనా ఇల్లు లేకపోయినా, గుడిసెలో ఉన్నా, ఇల్లు సరిగా లేకపోయినా, అలాంటి వారికి ఇల్లు మంజూరు చేసేందుకు దరఖాస్తులు తీసుకోవాలని కలెక్టర్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు.....కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు , కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## నిబద్ధతతో పనిచేస్తేనే గుర్తింపు

కొత్తపల్లి- పల్లె వెలుగు ఉద్యోగ రిత్య నిబద్ధతతో పనిచస్తేనే సమాజంలో మంచి గుర్తింపు లబిస్తుందని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్లో బదిలీపై వెలుతున్న ఎస్ఐ కేశవను సన్మానించారు. ఈ సందరరేగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ప్రజలపట్ల స్నేహభావంతో నడుచుకోవడం, విధులపట్ల నిబద్ధతతో పనిచేయడం వల్ల సమాజంలో మంచి గుర్తింపు లబిస్తుందన్నారు. ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణం అన్నారు. ఎక్కడ పనిచేసిన తోటి ఉద్యోగులతో నేరాల నిర్మూలకు క ృషిచేయాలన్నారు. అనంతరం ఎస్ఐ ఎం.కేశవను దుశ్శాలువలతో, బహుమతులతో సత్కరించారు. కార్యక్రమంలో హెడ్కానిస్టేబుల్ రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.




## అగ్నికి ఆహుతైన పొగాకు బ్యార్నీ..

**నాలుగు లక్షల మేర ఆస్తి నష్టం**



మర్రిపాడు ఏప్రిల్ 01 పల్లె వెలుగు : మర్రిపాడు మండల సమీపంలో ప్రమాదవశాస్తూ పొగాకు బ్యార్నీ అగ్నికి ఆహుతి అవ్వడం జరిగింది. వివరాల్లోకి వెళితే పొగాకు కౌలు రైతు ముప్పాళ్ళ వెంకయ్య స్థానిక పొగాకు రైతు వద్ద బ్యార్నీ ని లీజుకు తీసుకోని పంటను పండిం చుతున్న సందరరేలో బ్యార్నీ లో క్యూరింగ్ లో ఉన్న పొగాకు ఆకు దాని లోపల గల గొట్టాలపై పడడంతో హఠాత్తుగా మంటలు అలుముకున్నాయి.చేతికొచ్చిన పొగాకు పంట మొత్తం కాలి భూడిద అవ్విందని..స్థానికుల సమాచారం మేరకు ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా. .సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు 4లక్షలు ఆస్థి నష్టం వాటిల్లిందని కౌలు రైతు ముప్పాళ్ళ వెంగయ్య తనను టోబాకు బోర్డు అధికారులు ఆదుకోవాలని అతని ఆవేదన వ్యక్తం చేశారు.

## యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడుగా అవినాష్ శెట్టి బాధ్యతలు స్వీకరణ



కర్నూలు పల్లె వెలుగు...యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ఏం.అవినాష్ శెట్టి మంగళవారం యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడుగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందరరేగా యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి మంగళవారం కర్నూల్ లోని తన కార్యాలయంలో అవినాష్ శెట్టి నీ ఘనంగా సత్కరించారు. లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా,రాష్ట్రం అభివ ృద్ధి కోసం అవినాష్ శెట్టి చేస్తున్న క ృషి వెలకట్టలేనిది అన్నారు.యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యుడుగా దేశవ్యాప్తంగా యోగ అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేయాలని ఆకాంక్షించారు. యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నూతన కమిటీ ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చిందని అన్నారు 2029 మార్చ్ వరకు కమిటీ కొనసాగుతుందన్నారు. అనంతరం అవినాష్ శెట్టి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు పాటు భారతదేశ వ్యాప్తంగా యోగ క్రీడా అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తారన్నారు. ప్రతిభగల యువ యోగ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుగా ఉంటాయని అన్నారు. తనను ప్రోత్సహించిన ఏషియన్ యోగ సంఘం అధ్యక్షుడు అశోక్ కుమార్ అగర్వాల్,నూతన అధ్యక్షుడు అనిరుద్ గుప్తా,పాటు ప్రధాన కార్యదర్శి అభినవ జోషి,ఉపాధ్యక్షులు మనోహర్ కుమార్, అధ్యక్షుడు సింహరాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు వర్మలకు ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలిపారు.అవినాష్ బాధ్యత స్వీకరణ పట్ల జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.ఈ జగదీష్ కుమార్, శ్రీనివాసులు, కార్యనిర్వక కార్యదర్శి సునీల్ కుమార్,సభ్యులు డాక్టర్ రుద్ర రెడ్డి,ఈశ్వర్ నాయుడు,జిల్లా యోగ సంఘం సభ్యులు సాగర్,సాయి క ృష?, ముంతాజ్ బేగం,నాగరాజు లు వర్షం వ్యక్తం చేశారు.

## కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది



మహానంది ఏప్రిల్ 01 పల్లె వెలుగు:- కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు.మంగళవారం మహానందిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగిశెట్టి మల్లికార్జున,పాశం రాజు,పటాల శీను,గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాటు



## సీసీ రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానం ఈ ఏడాది 8500 ఫారం పాండ్స్, 300 పశువుల తొట్టెల నిర్మాణానికి చర్యలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు పల్లె వెలుగు....కర్నూలు జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు బాగా జరిగిందని, ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024-25 సంవత్సరంలో సాధించిన ప్రగతి గురించి కలెక్టర్ వివరిస్తూ

2.14 లక్షల కుటుంబాలకు 89 లక్షల పనిదినాలు కల్పించి రూ.250 కోట్ల వేతనాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.మెటీరియల్ పేమెంట్ క్రింద రూ.144.50 కోట్ల ఖర్చుతో సి.సి రోడ్లు, గోకులాలు, ఫారం ఫాండ్స్, ప్లాంటేషన్ తదితర పనులను చేపట్టడం జరిగిందన్నారు...రూ.78 కోట్లతో సుమారు 119.72 కిలోమీటర్ల మేరకు రహదారులు నిర్మించి కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలించిందన్నారు..

కూలీలకు రోజు వేతనం సగటున రూ. 286/- రూపాయలు కల్పించి, కర్నూలు జిల్లా రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు.. కుంటలు, చెరువులలో పూడిక తీత పునరుద్ధరణకు సంబంధించి 1496 పనులు చేపట్టి 149.60 కోట్ల లీటర్ల నీటిని భూమిలోకి ఇంకింపజేసి రూ.17.03 కోట్లను కూలీలకు వేతనాలుగా చెల్లించడం జరిగిందన్నారు.%ాజ ాు% చిన్న/సన్నకారు రైతుల పొలాల్లో 981 పంట కుంటలు నిర్మించి రూ.11.77 కోట్లను వేతనాల రూపంలో కూలీలకు చెల్లించడం జరిగిందన్నారు.సుమారు 6273 కిలోమీటర్ల మేరకు కాలువల్లో పూడిక తీసి తద్వారా రూ. 92.91 కోట్లను వేతనాల రూపంలో కూలీలకు చెల్లించడం జరిగిందన్నారు. పశువులకు సుమారు 751 గోకులాలను నిర్మించి రూ.11.50 కోట్లను ఖర్చు చేయడం జరిగిందన్నారు.రూ.5.86 కోట్ల ఖర్చుతో 2186 రైతుల పొలాలలో 3774 ఎకరాలలో మామిడి, బత్తాయి, సపోటా,



మునగ, నిమ్మ తదితర పండ్ల తోటల పెంపకం చేపట్టడం జరిగిందన్నారు.. 2025-26 సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాల వివరాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచ ప్రాధాన్యత లో భాగంగా రాబోయే 3 మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కోటి రూపాయలతో 300 పశువుల తొట్టెల నిర్మాణాలను ఏప్రిల్ 10 వ తేది లోపల పూర్తి చేయడం జరుగుతుందన్నారు.రూ.54 కోట్లతో, 12 లక్షల పనిదినాలు కల్పించి 8500 సేద్యపు నీటి కుంటలు/ పంట సంజీవిని పనులు మే 31వ తేది లోపల పూర్తి చేయాలని లక్ష్యంగా నిర?యించడం జరిగిందన్నారు..138 చెరువులు/కుంటలు పూడికతీత, పునరుద్ధరణ పనులు, సుమారు 3000 కిలోమీటర్ల మేరకు కాలువల్లో పూడిక తీత పనులకు రాబోవు 3 మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కూలీలకు రోజు వేతనం సగటున 307/- రూపాయలు నిర్దేశించి, రాబోవు సంవత్సరంలో 300 కోట్ల రూపాయలు వేతన రూపంలో ఖర్చు చేయడానికి లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన పదవ తరగతి పరీక్షలు





రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 01 పల్లె వెలుగు రుద్రవరం మండల కేంద్రంలో గల రెండు పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో మంగళవారం పదవ తరగతి పరీక్షలు ముగిశాయి. రుద్రవరం సెంటర్ సిట్టింగ్ స్క్వాడ్ ఐజయ్య మాట్లాడుతూ రుద్రవరం కన్యకాపరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్లో ఎలాంటి మాస్ కాపీలు జరగకుండా పరీక్షలు ముగిశాయని తెలిపారు. చివరి రోజు సోషల్ పరీక్షకు ఒక్కరు మాత్రమే ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ముగిశాయని తెలిపారు.

# ఐటి పార్కు ఏర్పాటుకు స్థల పరిశీలన..!



కడప, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 1 పల్లె వెలుగుజిల్లాలో ఐటి పార్కు ఏర్పాటు కోసం.. స్థానిక ఎమ్మెల్యే ఆర్. మాధవిరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. మంగళవారం రిమ్స్ సమీపంలోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కడప నగర శివార్లలోని పుట్లంపల్లె పంచాయతీ పరిధిలోని పాలకొండ వద్ద ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమికి సంబంధించి రికార్డులు, మ్యాపులను పరిశీలించారు. చుట్టూ పక్కల గతంలో ఇతరులకు కేటాయించిన ప్రభుత్వ స్థలాల వివరాలను కూడా జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అపరిశీలించిన భూమి ఐటి పార్కు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు, ఇతర వనరులను సమకూర్చుకునేందుకు ఆ ప్రాంతం చక్కగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో.. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కడప తహశీల్దార్ నారాయణ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహానంది క్షేత్రంలో వైభవంగా నిత్య కళ్యాణోత్సవం



మహానంది ఏప్రిల్ 01పల్లె వెలుగు- మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ గంగా కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు లోక కళ్యాణార్థం నిత్య కళ్యాణోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని,నాగేశ్వర్ శర్మ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు.గణపతి పూజ,పుణ్యాహవాచనం,జీలకర్ర బెల్లం,మాంగల్యధారణ,తలంబ్రాల క్రతువులను వైభవంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# మహానంది పుణ్యక్షేత్రం ఎంతో మహిమాన్వితమైనది

మహానంది ఏప్రిల్ 01 పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రం ఎంతో మహిమాన్వితమైనదని కాకనూరు శారద జ్ఞాన పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి పేర్కొన్నారు.మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకొని అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేద ఆశీర్వచనం అందించి,తీర్థప్రసాదాలు అందజేశారు.



# చేనేత వస్త్రాలను అందరూ ప్రోత్సహించాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 1, పల్లె వెలుగు చేనేత వస్త్రాలు మన్నికలో, నాణ్యతలో మేటిగా ఉంటాయని, ఆరోగ్యం అంతమైన చేనేత వస్త్రాలను అందరూ ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు మంగళవారం భీమవరం ఆనంద ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకములను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఎమ్మెల్యే మరియు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు అన్ని స్టాల్స్ ను సందర్శించి వాటి తయారీ, మన్నిక, ప్రాంతం, ధర తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేలో చేనేతదారులను ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే ఒక చీరను కొనుగోలు చేసి రూ.8 వేలు నగదును చెల్లించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చేనేత వస్త్రాలు ధరించడం వల్ల హుందాతనంతో పాటు, మంచి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం తరపున మొట్టమొదటిగా పెద్ద ఎత్తున చేనేత వస్త్ర ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రజలందరూ ప్రదర్శన తిలకించి, వస్త్రాలను కొనుగోలు చేసే చేనేత కార్మికులను ప్రోత్సహించాలన్నారు. ఈ ప్రదర్శన ఏప్రిల్ ఒకటి నుండి ఏప్రిల్ 6 వరకు కొనసాగుతుందని, ఉదయం 10:00 నుండి రాత్రి 9:00 వరకు ఎగ్జిబిషన్ తెరిచి ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 60 మంది చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలను ఈ ప్రదర్శనలో ఉంచడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ - 39, తెలంగాణ - 6, బీహార్ - 4, వెస్ట్ బెంగాల్ - 3, ఉత్తరప్రదేశ్ -2, మధ్యప్రదేశ్ -2, జమ్మూ అండ్ కాశ్మీర్ - 3, జార?ండ్ - 1 మొత్తం 60 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1,77,447 నేత కార్మికులు చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లోని చేనేత పరిశ్రమ తరతరాలుగా అభివ ృద్ధి చెంది గొప్ప సాంస్క ృతికంగా వారసత్వాన్ని కలిగి ఉందన్నారు. రాష్ట్రంలోని 35 చేనేత రకాల ఉత్పత్తులను ఓడిఓపి ఉత్పత్తులుగా గుర్తించడం జరిగిందన్నారు. ఉప్పాడ జమధాని చీరలు, మంగళగిరి, వెంకటగిరి, ధర్మవరం, సిల్క్ చీరలు మరియు పావడలు భౌగోళిక గుర్తింపు పొందాయన్నారు. ఇవి ఈ ప్రాంతం యొక్క సంస్క ృతిక, కళాత్మక సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయన్నారు. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వివిధ జిల్లాల చేసేత మరియు పట్టు వస్త్రాలతో, కాటన్, మెర్సిడై జెడి, సికో చీరలు, పొందూరు ఖాది చీరలు %ఴ% షర్టింగ్, విజయనగరం లుంగీలు, టెడ్ పిట్లు, అనకాపల్లి సిల్క్ చీరలు, కోనసీమ కాటన్ చీరలు ఇప్పాడ జందాని చీరలు, ఏలూరు కార్పెట్లు, పడన కలంకారి చీరలు, బందరు చీరలు, మంగళగిరి కాటన్ చీరలు డ్రస్ మెటీరియల్, లుంగీలు, టెడ్ పిట్లు, కుప్పడం చీరలు %ఴ% డ్రస్ మెటీరియల్, వెంకటగిరి కాటన్ సిల్క్ చీరలు, శ్రీకాళహస్తి పెన్ కలంకారీ చీరలు, ధర్మవరం సిల్క్, ఎమ్మిగనూరు టెడ్ పిట్లు, కోడుమూరు గద్వాల చీరలు, ఉరవకొండ సిల్క్ చీరలు, వంటి వివిధ రకాల వస్త్రాలతో పాటు వివిధ రాష్ట్రాలలో లోని ప్రసిద్ధిగాంచిన వస్త్రాలు మరియు మన రాష్ట్రం నుండి మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి గద్వాల్, నారాయణపేట చీరలు, పోచంపల్లి, కాశ్మీర్, చందేరి, బెంగాల్ చీరలు స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. భీమవరం శాసనసభ్యులు మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా ప్రజలు అన్ని ప్రాంతాల చేనేతలను ఒకే చోట పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన పురాతన సాంప్రదాయ చేనేత కళాక ృతులను మరియు హస్తకళా ఉత్పత్తులను ప్రత్యక్షంగా నిలబెట్టడానికి క ృషి చేస్తున్న చేనేత కార్మికులను ఆదుకోవాలని శాసనసభ్యులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేనేత మరియు జౌళి శాఖ పరిశ్రమకు అనుసంధానించబడిన వివిధ సంస్థలతో కలిసి పని చేస్తోందని, వారికి నిరంతర పనిని అందించడానికి వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి మరియు వాటి ప్రచారానికి అవసరమైన చర్యలను తీసుకుంటోందని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ కె.కన్నబాబు, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కె.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి ఆశయాలకు తనయుడు తూట్లు

## ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ



కర్నూలు పల్లె వెలుగు...... మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎస్సి వర్గీకరణ పట్ల తమ వైఖరిని తెలియజేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ డిమాండ్ చేశారు మంగళవారం మీడియా పాయింట్ దగ్గర విలేకర్ల సమావేశం నిర్వహించారు ఈసందరరేగా ఎమ్మెస్పీ జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ గారు మాట్లాడుతూ పద్మశ్రీ మందక ృష? మాదిగ ఆదేశాల మేరకు ఈ విలేకరుల సమావేశం నిర్వహించామన్నారు ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఎస్సీ వర్గీకరణ గురించి మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తమ వైఖరి తెలియజేయాలి గతం ఎస్సి వర్గీకరణ మా నాన్న ఆశయం అని, వైసిపి ప్లీనరి సమావేశాల్లో, పాదయాత్రలో, అనేక సమావేశాల్లో జగన్ మాట ఇవ్వడం జరిగింది, ఇప్పుడు ఎస్సి వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి ఆర్డినెన్స్ పంపిన తరువాత కూడా వర్గీకరణ పై నోరు విప్పడం లేదు, శాసన మండలి లో మెజారిటీ ఉన్న కనీసం వర్గీకరణ ప్రస్తావన ఎందుకు తీసుకు రావడం లేదు, ఈ ఎస్సీ వర్గీకరణ పై వైయస్సార్సీపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పూర్తి స్పష్టత తెలియచేయాలి అని అన్నారు లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మాదిగ మరియు ఉపకులాలు అందరూ ఏకమై జగన్ గారికి పుట్టగతులు లేకుండా చేస్తామని ఈ సందరరేగా వారు హెచ్చరించారు ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటి బెనర్జీ మాదిగ, మాదిగ కళామండలి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిపోగు విజయ్ మాదిగ, ఎంఎస్పి, నంద్యాల జిల్లా అధ్యక్షులు కత్తి ఓబులేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు జి శివ నారాయణ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా అధికార ప్రతినిధి కాశపోగు సూరి మాదిగ, ఎంఎస్పి టౌన్ అధికార ప్రతినిధి మల్లెపోగు చందు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మణ్, మన్మోహన్,ప్రసాద్,మరియు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తాం



మహానంది,ఏప్రిల్ 01 పల్లె వెలుగు:- భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు క ృషి చేస్తామని కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి అన్నారు.మహానంది పుణ్యక్షేత్రంలో సెలోాన్లు,లగేజీ భద్రపరచు,పూజా సామాగ్రి విక్రయించే దుకాణాలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవాల్సిందిగా కోరారు.భక్తుల రద్దీతో దేవస్థానం ఆదాయం పెరుగుతున్నప్పటికీ దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించడం కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి,మహానంది మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బుడ్డా రెడ్డి యశస్విని ,మహానంది మండలం తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు,నరాల మోలిశ్వర్ రెడ్డి,గంగిశెట్టి మల్లికార్జునరావు,క్రాంతి కుమార్ యాదవ్,సుదర్శన్ రెడ్డి,భాష్యం రాముడు,పాశం రాజు, లక్ష్మీనారాయణ గౌడ్,మండల టిడిపి,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల ఇంటివద్ద పెన్షన్ పంపిణీ విధానాన్ని పరిశీలించిన జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె.నివాస్





నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 01 .పల్లె వెలుగు):ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె. నివాస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నంద్యాల మండలంలోని రాయమల్లాపురం గ్రామం ఎస్టీ కాలనీలో, నంద్యాల పట్టణం విసీ కాలనీలో సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ విధానాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె. నివాస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయం 7 గంటలకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రాయమల్లాపురం గ్రామం బీసీ కాలనీలో వృద్ధ మహిళతో స్పెషల్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఏ ఏ పథకాలు వస్తున్నాయని... ప్రతినెలా పెన్షన్ తీసుకుంటున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన వృద్ధులు, వితంతువులకు నెలకు నాలుగు వేల రూపాయలు, దివ్యాంగులకు ఆరు వేల రూపాయల చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు.అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణ పనులకు జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ భూమి పూజ చేశారు. అదే గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు ఏ ఏ సర్వీస్ లు అందిస్తున్నారని డిజిటల్ అసిస్టెంట్ ని అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను ఎన్ని రోజుల లోపల పరిష్కార మార్గాలు చూపిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వాట్సాప్ ద్వారా ఎలాంటి సేవలు ప్రజలకు అందిస్తున్నారని స్పెషల్ అధికారి అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య సచివాలయ సిబ్బంది తదితరులు వారి వెంట ఉన్నారు.



# జిల్లా వృద్ధిరేటు 15 శాతం సాధించేలా ప్రణాళిక రూపొందించండి



## -జిల్లా ఇంచార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 01 . పల్లె వెలుగు:ఈ ఆర్థిక సంవత్సరం వాస్తవ జిడిపికి అదనంగా 15 శాతం వృద్ధి రేటు సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి...ఆమేరకు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా ఇంచార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల స్థూల జాతీయోత్పత్తి 15% వృద్ధిరేటుపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం వాస్తవ జిడిపికి అదనంగా 15 శాతం వృద్ధి రేటు సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి...ఆమేరకు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా స్పెషల్ అధికారి జె. నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధికి 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. గత సంవత్సరం జిల్లా గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ గా 43,630 కోట్లుగా ఉందని... ఈ ఏడాది వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలలో 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంతో 50,726 కోట్లకు పైగా పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా వ్యవసాయరంగంతో పాటు అనుబంధ రంగాలైన ఉద్యాన, పాడి పరిశ్రమ, చేపల పెంపకం తదితర రంగాలలో విస్తృతంగా అభివృద్ధి చేయాలన్నారు. ముఖ్యంగా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభం వచ్చేలా దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో చాలా వరకు 60:40 నిష్పత్తిలో ఉంటాయని సంబంధిత అంశాల్లో రైతులకు అవగాహన కల్పించడంతో పాటు సాయిల్ హెల్త్ కార్డ్స్, డ్రిప్ ఇరిగేషన్ పై దృష్టి సారించాలన్నారు. రైతులు ఒకే పంటకు పరిమితం కాకుండా రెండు రకాల పంటలు వేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను సూచించారు. ముఖ్యంగా చిరుధాన్యాల పెంపకం పై కూడా రైతులను మోటివేట్ చేయాలన్నారు. రైతుల ఉపయోగం కోసం నిర్మించిన మల్టీ పర్పస్ ఫెసిలిటీ గోడౌన్ లు కూడా రైతులకు లీజు ఇచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు వాటిని శీతల గోడౌన్ లుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మైక్రో ఇరిగేషన్ క్రింద ప్రతి రైతుకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు డ్రిప్ సౌకర్యం పెట్టుకోవడానికి 90 నుండి 100 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు ప్రతి రైతుకు డ్రిప్ ఇరిగేషన్ ఉపయోగించేలా చూడాలన్నారు. అదే విధంగా వ్యవసాయ బోర్లు ఉన్న రైతులందరిన్ని డ్రిప్ ఇరిగేషన్ వైపు మళ్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి అనివార్య కారణాల వల్ల పశు సంపద మృత్యువాత పడితే రైతులు ఇబ్బంది పడకుండా సంబంధిత నష్టానికి భీమా సదుపాయంపై వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పాడి పశువులు అన్నింటికి వాక్సినేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాడి పరిశ్రమను పెంచేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మైనింగ్ కు సంబంధించి త్వరలో సిఎఫ్ఈ చార్జెస్ తగనున్న నేపథ్యంలో సదరు విషయం లీజుదారులకు తెలియజేయాలన్నారు. అదే విధంగా మైనింగ్ లోడ్ తరలిస్తున్న వాహనాలు తప్పనిసరిగా కెమెరాలో క్యాప్చర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో అధిక శాతం ఉద్యాన పంటల విస్తరణతో పాటు సోయాబీన్, పండ్ల తోటల అభివృద్ధి చేస్తే వృద్ధి రేటు శాతం పెంచే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని నాలుగు మండలాలైన దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల మండలాల్లో ఒకే పంటకు



పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. సాగునీటి కాలువల ద్వారా పారే నీటిని అవసరం లేకున్నా పంటలకు నీరు ఇవ్వడం వల్ల భూమిలో కార్బన్ పరిమాణం తగ్గి ఆల్కనిటీ శాతం పెరగడం వల్ల దిగుబడి తగ్గి రైతులు ఒకే రకం విత్తనం వేసిన పండిన పంటలో వ్యత్యాసం రావడం జరుగుతుందన్నారు. అందుకు భూ సాంద్రతను పెంచడానికి సాయిల్ రేక్లమేషన్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఇంచార్జి అధికారికి వివరించారు. అదే విధంగా జిల్లాలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు స్థలం కేటాయించడం జరిగిందని కానీ నిర్మాణం మాత్రం జరగలేదని జిల్లా స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని వచ్చారు. కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి గారు రైతులు పశుగ్రాస పెంపకంపై దృష్టి సారించాలని ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చే వేతనదారులతో అన్ని ఫార్మ్ పాండ్స్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమ్మర్ యాక్షన్ ప్లాన్ కు సంబంధించి జిల్లాలో ఉన్న 13 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తి స్థాయిలో నింపుకోవాలన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా ఇంచార్జి అధికారి ఆదేశించారు. నీరు కలుషితం కాకుండా ఎప్పటికపుడు క్లోరిన్ పరీక్షలు నిర్వహించి సంబధిత యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి అర్బన్ ఏరియాలో హెచ్2ఎస్ కిట్ల ద్వారా తనిఖీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పైప్ లైన్స్ చివర్లో ఎటువంటి లీకేజిలు, నీటి కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను సాధించండి




## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 01 . (పల్లె వెలుగు):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో చేపట్టే పనులపై ఇప్పటినుండే ప్రత్యేక దృష్టి సారించి కేటాయించిన లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓ, ఏపీడి లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కానారేన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనుల లక్ష్య ప్రగతి సాధనపై వీడియో కానారేన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ కింద పశువులకు నీటి తొట్ల నిర్మాణం, సేద్యపు నీటి కుంటలు, పంట కాలువలను పునరుద్ధరించడం, చెరువులు/కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచడం, ఉపాధి వేతనదారుని దినసరి వేతాన్ని పెంచడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటి నుండే కేటాయించిన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ, ఎపీడీలను ఆదేశించారు. పశువుల మంద గుంపుగా ఉన్న, నీటి వసతి ఉన్న ప్రదేశాలలో పశువులకు నీటితొట్ల పనులను ప్రారంభించాలన్నారు. ఇందులో భాగంగానే నంద్యాల మండలం రాయమల్లాపురం గ్రామంలో జిల్లా ఇన్చార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిచే పశువుల నీటి తొట్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశామన్నారు. జిల్లాలో 537 పశువులకు నీటితోట్ల నిర్మాణ పనులను ఈనెల 10వ తేదీ లాగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే జిల్లాకు నిర్దేశించిన 2,500 సేద్యపు నీటి కుంటల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు 20 శాతం ఉపాధి కూలీలు సేద్యపు నీటి కుంటల పనులకు హాజరయ్యేటట్లు చూడాలన్నారు. ఇన్ లెట్, అవుట్ లెట్, సిల్ట్ ట్రాప్ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. అవుట్ లెట్ పనులకు మెటీరియల్ నిమిత్తం లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 9,560 కిలోమీటర్ల మేర పంట కాలువల పునరుద్ధరణ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పంట కాలువ, ఫీడర్, సప్లై ఛానల్ సంబంధించిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి వేతనదారులకు 300 రూపాయలు కూలీ గిట్టుబాటు అయ్యేలా పొడవు, వెడల్పు లోతుతో కొలతలు ఇచ్చి పనులు చేయించాలన్నారు. వర్షాకాలం వచ్చేలోపు పంట కాలువ పనులను పూర్తి చేయించాలన్నారు. జిల్లాలో 42 చెరువులు/కుంటలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు విస్తృత స్థాయిలో కూలీలకు పనులు కల్పించాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రకటించిన దినసరి వేతన రేటు 300 నుండి 307 రూపాయల వరకు దినసరి వేతనం పొందేందుకు ఖచ్చితమైన మార్కొట్లు ఇచ్చి పనులు చేయించేందుకు మేట్లు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శుక్రవారం రోజుగార్ దివస్ సందర్భంగా కూలీలకు ఆయా పనులకు సంబంధించిన మార్కొట్, దినసరి వేతనంపై ఖచ్చితమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో 75 లక్షల పది దినాలకు గాను 74.75 లక్షల పది దినాలు పూర్తి చేసి 99.67% సాధించారన్నారు. మిగిలిన లక్ష్యాన్ని సాధించడంలో ఆళ్లగడ్డ, బండి ఆత్మకూరు, కొత్తపల్లి మండలాల ఎంపీడీఓలు వెనుకబడి ఉన్నారని కలెక్టర్ తెలిపారు. 9850 కుటుంబాలు వందరోజుల పని దినాలను పూర్తి చేసుకున్నారన్నారు. వేతన దారునికి చెల్లించిన సరాసరి వేతనము 249.90 రూపాయలు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మంజూరైన 854 పశువుల షెడ్లకు కాను 586 షెడ్లను పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 268 షెడ్లు వివిధ దశలలో ఉన్నాయన్నారు. మంజూరైన 1017 సీసీ రోడ్లకు గాను 951 సీసీ రోడ్డును పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. 1399 ఫారం పాండ్ల నిర్మాణాలకు గాను 95 పూర్తి చేసి మిగిలిన 1304 ఫారం పాండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మంజూరైన 10,268 కిలోమీటర్ల పంట కాలువల పునరుద్ధరణ పనులకు గాను 9415 కిలోమీటర్ల పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు మంజూరైన 2900లో ఎకరాల్లో పండ్ల తోటల అభివృద్ధికి గాను 2331 ఎకరాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.



# మే నెల నుంచి స్మార్ట్ రేషన్‌కార్డులు: మంత్రి నాదెండ్ల మనోహర్




పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 2 అమరావతి: మే నెల నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ (%చీుునవఅఎశ్రీు మీుఅశీష్ట్లుుతీ%) తెలిపారు. కొత్త రేషన్‌కార్డులో క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లు ఉంటాయని వెల్లడించారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుటుంబసభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఇస్తామన్నారు. ఈ-కేవైసీ పూర్తయితే ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని చెప్పారు. మంగళవారం నుంచే దీపం-2 రెండోవిడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందన్నారు.

**వాట్సప్ ద్వారా ధాన్యం విక్రయం** రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. నచ్చిన మిల్లుకు తీసుకెళ్లి రైతులు ధాన్యం విక్రయించుకోవచ్చని చెప్పారు. వాట్సప్ ద్వారా కూడా ధాన్యం అమ్ముకునే అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడించారు. వాట్సప్ ద్వారా 16వేల మంది రైతులు ధాన్యాన్ని విక్రయించినట్లు తెలిపారు. రైతులకు గన్నీ బ్యాగ్స్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను దంపతులను కలిసిన కళాకారుడు ప్రసాద్



ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 1 పల్లె వెలుగు ఉగాది ఉత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ కళా రత్న హంస పురస్కరణ అవార్డు అందుకున్న నంద్యాల పట్టణానికి చెందిన కళాకారుడు ఎస్.ఆర్.ఎస్ ప్రసాద్ మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం వారిని సన్మానించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన కళాకారుడు ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్ ,బాల అకాడమీ కరస్పాండెంట్ రవీంద్రనాథ్. తమను కలిసిన కళాకారుడు ఎస్సారెస్ ప్రసాదును ఎమ్మెల్యే దంపతులు అభినందించారు.

# ఇరువర్గాలు ఘర్షణ ముగ్గురికి తీవ్ర గాయాలు.



కమలాపురం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 2 కమలాపురం రైల్వే గేటు వద్ద గల అక్సా నగర్ లో ఇరు వర్గాల మధ్య ఘర్షణ ముగ్గురికి తీవ్ర గాయాలు. ఒకరి పరిస్థితి విషమం. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు. క్షతగాత్రులు సోహెల్ (15).రియాజ్ (20).శావాజ్(27) గా గుర్తింపు. షోహెల్ పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్ 108 లో తరలింపు. పరారీలో కత్తితో పొడిచిన నిందితుడు సల్మాన్. అక్షా నగర్ వీధిలో యువకులు ద్విచక్ర వాహనాలలో స్పీడుగా వెళ్తున్నారని సల్మాన్ ను మందలించినందుకు బాకులు, కత్తులతో దాడి. ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విచారిస్తున్న పోలీసులు.

# మహానంది క్షేత్రానికి ఉగాది ఆదాయం రూ.47 లక్షలు

మహానంది, ఏప్రిల్ 01 పల్లె వెలుగు:- ఉగాది పర్వదినం పురస్కరించుకొని మహానందీశ్వర స్వామివారికి రూ.47,31,792 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ మార్చి 29 నుండి ఏప్రిల్ 1 వతేది వరకు ఉగాది పర్వదినం పురస్కరించుకొని లక్షలాదిమంది కన్నడిగులు,మహారాష్ట్ర,వివిధ ప్రాంతాల నుంచి భక్తులు మహానందికి తరలి వచ్చారన్నారు.ఇందులో భాగంగా దర్శనాలు,వివిధ సేవల ద్వారా ఈ ఆదాయం వచ్చిందన్నారు.గత ఏడాది ఉగాదికి రూ.42,24,818 ఆదాయం వచ్చిందని గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాదికి రూ.5,06,974 అధికంగా వచ్చినట్లు ఈవో తెలిపారు.



# గ్రామ/వార్డు సచివాలయ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయండి

**-ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టండి**

**-వాట్సాప్ ద్వారా పౌర సేవలు విస్తృతం చేయండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 01 .పల్లె వెలుగు** :గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కానారేన్స్ హాలు నుండి సచివాలయ సర్వీసులు, ఉపాధి హామీ, హౌసింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్, మిస్సింగ్ ఎంప్లాయ్ సిటిజన్స్, ఇమేజ్ క్యాప్చరింగ్, జియో కోఆర్డినేట్స్ లో తక్కువ శాతం పెండింగ్ లో పెండింగ్ లో ఉందని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్క్ ఫ్రం హోమ్ కు సంబంధించి ఇంకా 2,61,835 మంది పెండింగ్ ఉన్నారని అందులో నంద్యాల (అర్బన్), పాములపాడు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ (అర్బన్), గోస్పాడు, సిరివెళ్ల, డోన్ (అర్బన్), నంద్యాల (అర్బన్), బేతంచెర్ల (రూరల్), బనగానపల్లె (రూరల్) పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పూర్తి చేసేందుకు ఎంపిడిఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మిస్సింగ్ ఎంప్లాయ్ సిటిజన్స్ కు సంబంధించి ఆత్మకూరు (రూరల్), కొలిమిగుండ్ల, రుద్రవరం, బనగానపల్లె, సిరివెళ్ల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ (అర్బన్), జూపాడు బంగ్లా మండలాల్లో 3636 మంది ఎంప్లాయిస్ డేటా పెండింగ్ లో ఉందని డిఎల్డిఓలు సచివాలయ సిబ్బందిచే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇమేజ్ క్యాప్చరింగ్, జియో కోడ్నెట్స్ కు సంబంధించి ఇంకా 12వేలు పెండింగ్ లో ఉన్నాయని అందులో ఆత్మకూరు (రూరల్), పాములపాడు, కొలిమిగుండ్ల, బనగానపల్లె, బేతంచెర్ల (రూరల్), ఆళ్లగడ్డ (అర్బన్), డోన్, నందికొట్కూరు మండలాలలో పెండింగ్ ఉన్నాయని, ఈ కేవైసీ కి సంబంధించి ఇంకా 2,68,182 పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఎన్పిసిఐ, నాన్ రెసిడెన్ట్, చిల్డ్రన్ వితౌట్ ఆధార్ తదితర సర్వేలను పూర్తి చేయించాలన్నారు. సచివాలయ సిబ్బంది ఇన్ అండ్ ఔట్ హాజరు శాతాన్ని కచ్చితంగా పాటించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులకు తెలియజేసి గృహాలు నిర్మించుకునేలా మోటివేట్ చేయాలన్నారు. ఆత్మకూరు, ఆళ్లగడ్డ, పగిడ్యాల, ఆత్మకూరు (అర్బన్), డోన్, జూపాడుబంగ్లాలోని లబ్ధిదారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్న అదనపు ఆర్థిక సహాయం గురించి తెలియజేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 7 వేల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక సరిగా తీసుకోవాలన్నారు. శ్రీశైలం, మహానంది, జూపాడుబంగ్లా మండలాల్లో ఒక్క ఇల్లు కూడా స్టేజ్ కన్వర్షన్ కు రాలేదని నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈలను కలెక్టర్ ఆదేశించారు. రూఫ్ లెవెల్, రూఫ్ కాంక్రీట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలపై ద ృష్టి పెడితే పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో జిల్లా, మండలాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద చలువ పందిళ్లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా ఎండ తీవ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలపై హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులకు వచ్చే వేతనదారులకు కూడా గ్రీన్ షేడ్స్, సరిపడ త్రాగునీరు తెచ్చుకునేలా అవగాహన కల్పించడంతోపాటు ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లోని త్రాగునీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేస్తూ, ప్రతి రెండు రోజులకు ఒకసారి %ఎ%2ఎస్ కిట్ల ద్వారా నీటి నమూనాలను సేకరించి వాటిని పరీక్ష చేస్తూ ఉండాలన్నారు. ప్రతి మండలంలోనూ త్రాగునీటి సమస్యను నివారించడానికి గాను కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో పాడి పశువులకు ఇబ్బంది లేకుండా పశుగ్రాసాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పి4 సర్వేకు సంబంధించి పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉగాది రోజున ప్రారంభించడం జరిగిందని, అందులో జిల్లాలో ఉన్న సంపన్న కుటుంబాలను మార్గదర్శులుగా, దిగువ స్థాయిలో ఉన్న కుటుంబాన్ని బంగారు కుటుంబంగా అభివరి?ంచడం జరిగిందన్నారు. మార్గదర్శి కోవకు చెందినవారు బంగారు కుటుంబం వారిని దత్తత తీసుకుని అభివ ృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాట్సాప్ (9552300009) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను ఇంటి వద్దనే ఉండి ఫోన్ ద్వారా సర్వీసులను పొందే అవకాశం ఉంటుందన్నారు. అందులో విద్యుత్ బిల్లు, విద్యార్థుల హాల్ టికెట్స్ డౌన్లోడ్, పౌరులు సేవలను పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సేవల ద్వారా ప్రజలు ఇంటి వద్ద నుండి ప్రభుత్వం అందిస్తున్న సర్వీసులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిఎం సూర్య ఘర్ కు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ ఫలకలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు గాను బ్యాంకుల నుండి రుణం కూడా ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా రెండు కిలోవాట్ల యూనిట్ ను ఏర్పాటు చేసుకుంటే 60 వేలు సబ్సిడీ, మూడు కిలోవాట్లు యూనిట్ కు 78 వేల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కానారేన్స్ లో డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సామాగ్రి చోరీపై కేసు నమోదు



**మహానంది ఏప్రిల్ 01 పల్లె వెలుగు–** మహానంది మండల పరిధిలోని గోపవరం – ఆర్.ఎస్ గాజులపల్లి గ్రామాల మధ్య రైల్వే సామాగ్రి చోరిపై కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. రెండు టన్నుల రైల్వే సామాగ్రి చోరి జరిగిందని రైల్వే కాంట్రాక్టర్ ఫిర్యాదు చేశారన్నారు. దీని విలువ సుమారు రూ. 2.5 లక్షలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి,విచారణ చేపట్టామన్నారు.

## జూపాడుబంగ్లా లోని వారపు సంత వేలంపాట నిర్వహించారు



**జూపాడుబంగ్లా మార్చి 1పల్లె వెలుగు** మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారపు సంతకు ఈ ఓ ఆర్ డి సంజన ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బాలయ్య అధ్యక్షతన మంగళవారం గ్రామ సచివాలయంలో వేలంపాట నిర్వహించారు. 11 మంది వేలంపాటలో పాల్గొన్నారు. వారపు సంత వేలాన్ని ఒక లక్ష 91 వేలకు జూపాడుబంగ్లా గ్రామానికి చెందిన ఏ.రాజు సన్నాఫ్ ఏ. రంగన్న దక్కించుకున్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి 31 మార్చి వరకు హక్కుదారుడుగా ఉంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ తిప్పన, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



**మహానంది, ఏప్రిల్ 01పల్లె వెలుగు–** మహానంది మండలం కేంద్రం తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్,గాజులపల్లె గ్రామాల్లోని క్రీస్తు జ్యోతి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీ ఏర్పాట్ల నడుమ మార్చి నెల 17న ప్రారంభమైన పరీక్షలు మంగళవారం ముగిశాయి.గ్రామాల్లోని మూడు పరీక్ష కేంద్రాల్లో 453 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా,446 మంది విద్యార్థులు హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య తెలిపారు.పదో తరగతి పరీక్షలు ముగియడంతో పరీక్ష కేంద్రాల నుంచి బయటికి వచ్చిన విద్యార్థులు ఆనందంతో సందడి చేశారు.పదో తరగతి పరీక్షల కోసం పట్టుదలతో,చదివి పరీక్షలు రాయడం జరిగిందని, నేటితో పరీక్షలు ముగియడంతో ఇక ఎంజాయ్ అని పలువురు విద్యార్థులు అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా,మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిసాయి.

## క్రైస్తవ చర్చిలు,క్రైస్తవుల పై దాడులు అరికట్టాలి.



**బేతంచెర్ల ఏప్రిల్ 1పల్లె వెలుగు.** క్రైస్తవుల చర్చిలపై, మరియు క్రైస్తవ బిడ్డలపై దాడులను అరికట్టి, పాస్టర్ ప్రవీణ్ పగడాల మర ణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, బేతంచర్ల మండల క్రైస్తవ పాస్టర్ల అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులు డివిఎస్. ప్రసాద్, దాసన్న ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నాడు సాయంత్రం బేతంచెర్ల డోన్ రోడ్ లో గల శాలెం ప్రార్థన మందిరం నుండి బేతంచెర్ల మండలంలోని పాస్టర్లు, క్రైస్తవ సహోదర సహోదరీలు అందరూ, పట్టణ పురవీధుల గుండా, శాంతియుత కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, స్థానిక కొత్త బస్టాండ్ ఆవరణము నందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో క్రైస్తవులపై దాడులు అధిక అయ్యాయని, క్రైస్తవులు ప్రకటిస్తుంది మంచి మార్గం తప్ప మతం కాదని వారన్నారు. క్రైస్తవ చర్చిలపై దాడులు చేయడం, పాస్టర్లను వేధించి దాడులు చేయడం ఎంతవరకు న్యాయమని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు స్పందించి, క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అరికట్టి, న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎరుషలేము ప్రార్థన మందిరం పాస్టర్ కె.కుమార్, హెూసన్న చర్చి పాస్టర్ బ్రదర్ సామ్యూల్,బేతేలు చర్చి పాస్టర్ మార్కు, ఆర్.సి.యం చర్చి ఫాదర్ కిరణ్, గూటు పల్లె సేవకుడు రాజశేఖర్, కొమ్మారి కొట్టాల సురేష్ జాన్ పీటర్, బలపాలపల్లె శాంతిరాజ్, మల్లేష్, శేఖర్, విశ్వాసులు హెంద్రి బాబు, జకరయ్య, భాస్కర్, జోయల్, వరప్రసాద్, శీను, రిబ్కా, సే భారాణి, మహాలక్ష్మి, ప్రమీల, జయమ్మ, సువార్తమ్మ, శాంతి, ఎస్బిఐ మద్దయ్య, ప్రసాద్, వేణుగోపాల్, సుధీర్, సురేష్, గోపి మరియమ్మ, రాజ్ కుమార్, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# హోరా హోరీగా బండలాగుడు పోటీలు



**కొత్తపల్లి – పల్లె వెలుగు :** ఉగాది పర్వదినం సందఠరేగా మండలంలోని కొక్కెరంచ గ్రామంలో చెన్నకేశవ స్వామి గుడి తరుపున మంగళవారం నిర్వహించిన అంతరాష్ట్ర ఎద్ల బండలాగుడు పోటీలు హోరాహోరీగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో పాములపాడు మండలం చెలిమిల్ల గ్రామానికి చెందిన చిన్న చెన్నయ్యకు చెందిన వ ృషభాలు 3544 అడుగులు బండలాగి మొదటి బహుమతి రూ.20వేలు కైవసం చేసుకున్నాయి. అదేవిధంగా మిడుతూరు మండలం రోళ్లపాడు గ్రామానికి చెందిన డాపిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎద్లు 3054 అడుగులు లాగి రెండవ బహుమతి రూ.15 వేలు గెలుచుకున్నాయి. మూడవ బహుమతి రూ.10 వేలను కర్నూలు జిల్లా. ఒర్వకల్లు మండలం: బాపనపల్లి గ్రామం మౌలాలి వ ృషభాలు 3000 అడుగులు లాగి కైవసం చేసుకొన్నాయి. కొత్తపల్లి మండలం, కొక్కెరంచ గ్రామానికి చెందిన నాగశేషన్న, పగిడ్యాల మండల నెహ్రూనగర్ గ్రామానికి చెందిన వడ్డే రవికుమార్లు వ ృషభాలు 2881 అడుగులు లాగి నాల్గవ బహుమతి రూ.7వేలు గెలుపొందగా, బండిఆత్మకూరు మండలం శింగవరం గ్రామానికి చెందిన జమాల్ భాషా, ఎస్ మస్తాన్ల వ ృషభాలు 2876 అడుగులు లాగి ఐదవ బహుమతి రూ.5వేలు సొంతం చేసుకున్నాయి.సంజాముల మండలం. నొస్సం గ్రామానికి చెందిన కొణిదెల హరినాథ్ రెడ్డి వ ృషభాలు 2849 అడుగులు లాగి ఆరవ బహుమతి రూ.4వేలు గెలుపొందాయి. గడివేముల మండలం పెసరవాయి గ్రామం గిత్త నాగేశ్వరరావుకు చెందిన వ ృషబాలు 2700 అడుగులు లాగి ఎడవ బహుమతి రూ.2500 గెలుపొందాయి. ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం బలినేపల్లె, గ్రామానికి చెందిన వెంకట చైతన్య కుమార్ ఎద్దులు 2700 అడుగులు లాగి ఎనిమిదవ బహుమతి రూ.2500లను సొంతం చేసుకున్నాయి.



## నూతన వధూవరులకు పెళ్ళికానుక



**బనగానపల్లె ఏప్రిల్ 1 పల్లె వెలుగ** పేదరికంలో ఉండి వివాహం చేసుకున్న నూతన వధూవరులకు పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పెళ్లి కానుక కిట్లను అందజేయడం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నది . అందులో భాగంగా మంగళవారం బనగానపల్లె పట్టణంలోని కొండపేట కాలనీకి చెందిన మహబూబ్ హుస్సేన్ వారి కుటుంబ సభ్యులకు, మరియు నియోజకవర్గంలోని అవుకు మండలానికి సంబంధించిన మరొకరికి పెళ్ళికానుక కిట్లను బిసి రాజారెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాల నుండి సొంత నిధులతో బీసీ రాజారెడ్డి నూతన వధూవరులకు పెళ్లి కానుకను అందజేయడం జరుగుతున్నది

## పైప్‌లైన్ లీకేజీలను వెంటనే మరమ్మత్తులు చేపట్టండి

**లీకేజీ ఏర్పడితే స్థానికులు వెంటనే సమాచారం ఇవ్వాలి**

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



**కర్నూలు పల్లె వెలుగు...** నగరంలో పైప్‌లైన్ లీకేజీలు ఏర్పడితే జాప్యం చేయకుండా వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వీకర్ సెక్షన్ కాలనీ, పెద్దపాడు రహదారి ప్రాంతాల్లో పైప్‌లైన్ లీకేజీలను పరిశీలించారు. వేసవి కాలం ప్రారంభమైనందున తాగునీటి వ ృథా అరికట్టాలని, నగర ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని కమిషనర్ అధికారులను సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నగరంలో పైప్‌లైన్ లీకేజీలు ఏర్పడితే అక్కడి స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, నీటిని పొదుపుగా వాడుకుంటూ, నీటి వ ృథాను అరికట్టేందుకు సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో డిఈఈ నరేష్, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వర్క్ ఇంస్పెక్టర్ కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ అబ్దుల్ సుభాన్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలి

**-ఆకుమల్ల రహీం**



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 01 . పల్లె వెలుగు ):**పవిత్రమైన రంజాన్ పండుగ ముగింపు సందఠరేగా హజరత్ అబ్దుల్ సుభాన్ పేదవారికి కుల మతాలకు అతీతంగా ఆర్థిక సహాయం చేస్తున్నందుకు ఎక్త ఆంటీ కరెక్షన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు అల్తాఫ్ అబ్దుల్ సుభాన్ కి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అబ్దుల్ సుభాన్ కుమారులు ఏక్త ఆంటీ కరప్షన్ సౌత్ ఇండియా చీఫ్ జనరల్ సెక్రెటరీ కే అబ్దుల్ రహమాన్ తమ తండ్రి చూపిన సేవా బాటలోనే నడుస్తూ ఆంధ్ర రాష్ట్రం అంతట ఏక్త ఆంటీ కరెక్షన్ సేవలు అందిస్తున్నారని అల్తాఫ్ తెలిపారు.అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీం మాట్లాడుతూ అబ్దుల్ సుభాన్ కడప జిల్లాలోని ఒంటిమిట్ట మండలం లోని మలకాటపల్లి గ్రామంలో గత 40 సంవత్సరాల నుండి జామియా నూరుల్లా అనే ఒక ఇస్లామిక్ అరబిక్ పాఠశాలకు కరస్పాండెంట్ గా ఉంటూ కడప జిల్లాలోని, నంద్యాల జిల్లాలోని మారుమూల గ్రామాలలో ఇస్లామిక్ ఆధ్యాత్మిక ధార్మిక సభలను ఏర్పాటు చేసి ప్రజలలో ఇస్లామిక్ ఆధ్యాత్మిక వైపు, సన్మార్గంలో జీవించే విధంగా ఆధ్యాత్మిక బోధకుడిగా సేవలందిస్తూ మరియు ప్రక ృతి వనమూలికలతో వివిధ రోగాలకు పేదవారికి ఉచితంగానే వైద్యాన్ని అందిస్తూ అనేక రకాలుగా సమాజంలోని ప్రజలందరికీ కుల మతాలకతీతంగా నిస్వార్థంగా సేవలందిస్తున్న హజరత్ అబ్దుల్ సుభాన్ గారిని కలిసి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపి మీ సేవలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని, విస్తరించే విధంగా స ృష్టికర్త అల్లాహ్ మీకు ఆయురారోగ్య సౌకర్యాలను ప్రసాదించాలని, ఆశిస్తున్నామని అల్ మదర్ ఫౌండేషన్ చైర్మన్ ఆకు మల్ల రహీం కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సుభాన్ తో పాటు కరెక్షన్ సౌత్ ఇండియా చీఫ్ జనరల్ సెక్రెటరీ కే అబ్దుల్ రెహమాన్, ఏక్త ఆంటి కరెక్షన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు అల్తాఫ్ ఏక్త ఆంటీ కరప్షన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా , కసుమూర్ దర్గా ముతవల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**బనగానపల్లె ఏప్రిల్ 1 పల్లె వెలుగు** ఏప్రిల్ ఒకటో తారీకు మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల గ్రామాల్లో వ ృద్ధులు వితంతువులు, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయా శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారు. కోయిలకుంట్ల మండల పరిధిలోని ఆమడాల గ్రామంలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వ ృద్ధులకు పెన్షన్లను పంపిణీ చేశారు

# పెరుగుతున్న ఆటిజం

## అంతర్జాతీయ ఆటిజం దినోత్సవం ఏప్రిల్ 2

### డా. శ్వేతా రాంపల్లి

**కర్నూలు పల్లె వెలుగు....** అటిజం అంటే ఏమిటి?

వయస్సుకు తగ్గట్లు పిల్లల్లో రావాల్సిన మానసిక పరమైన ఎదుగుదల రాకుండా ఉండే పరిస్థితినే ఆటిజం అంటారు. ఇది ప్రధానంగా పిల్లలపై ప్రభావం చూపుతుంది. ఇతరులతో పరస్పర సంబంధం మరియు కమ్యూనికేషన్ లో తీవ్రమైన లోపం ఉండటం దీని ప్రధాన లక్షణం. గత 15 సంవత్సరాల్లో ఆటిజం ప్రబల్యత పెరుగుతోంది. 15 ఏళ్ల క్రితం ప్రతి 150 మంది పిల్లల్లో 1 మందికి అటిజం కనిపించేది. ప్రస్తుతం ప్రతి 30 మంది పిల్లల్లో 1 మందికి ఈ వ్యాధి ఉన్నట్లు గుర్తిస్తున్నారు. దీనికి ప్రధాన కారణాలు ప్రజల్లో పెరుగుతున్న అవగాహన, అంగీకారం, మరియు బాల వికాస కేంద్రాల అందుబాటులో పెరుగుదల.

**అటిజం లక్షణాలు ఏమిటి?** మాట్లాడడంలో ఇబ్బంది, స్నేహితులను కలిగి ఉండలేకపోవడం, గుంపులో ఆటలలో పాల్గొనలేకపోవడం, బొమ్మలను పంచుకోవడంలో ఆసక్తి లేకపోవడం, కళ్లలోకి నేరుగా చూడలేకపోవడం, చేతి సంకేతాల ద్వారా కమ్యూనికేట్ చేయడంలో అంతరాయం, అదేపనిగా దూకడం, బొమ్మలను వరుసగా అమర్చడం, ఒకే పనిపై ఆసక్తి ఉండటం %--% ఆహారం లేదా ఆటలో మార్పు వస్తే అసహనం చెందడం, పదేపదే ఒకదానిని తాకడం లేదా వాసన చూడడం

**గమనిక:** ప్రతి అటిజం పిల్లలో ఈ లక్షణాలన్నీ ఉండకపోవచ్చు.

**అటిజం ఎందుకు వస్తుంది?** ఇప్పటికీ స్పష్టమైన కారణం తెలియదు. అయితే, కొన్ని కారణాలు అటిజానికి దారితీసే అవకాశం ఉంది: జన్యుపరమైన పరిస్థితులు, మారుతున్న పర్యావరణ పరిస్థితులు, మూర్ఛ వ్యాధి (ఎపిలెప్సీ), ముందస్తు ప్రసవం (ప్రీమ్యాచురిటీ), గర్భధారణ సమయంలో తల్లిదండ్రుల అధిక వయస్సు, అటిజంతో సంబంధం ఉన్న ఇతర సమస్యలు, 20% పిల్లలకు మూర్ఛ (సీజర్స్) వచ్చే అవకాశం, నిద్ర సమస్యలు, ఆగ్రహపుటావేశం, అధిక ఉత్సాహం (హైపర్ యాక్టివిటీ), మానసిక మూడ్ డిసార్డర్స్, ఆందోళన (యాంగ్జైటీ)

**భాషా అభివృద్ధిలో జాప్యం** సామాజిక సంకేతాలను అర్థం చేసుకోవడంలో లోపం కారణంగా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు (ప్రమాదవశాత్తూ గాయాలు, నీటిలో మునిగిపోవడం) పిల్లలో అటిజం అనుమానం వచ్చినప్పుడు ఏమి చేయాలి? అతన్ని సమగ్ర బాల వికాస కేంద్రానికి తీసుకెళ్లాలి. అక్కడ అభివ ృద్ధి చెందిన నిపుణుల బ ృందం పరిశీలిస్తారు: అభివ ృద్ధి శిశువైద్య నిపుణులు (డెవలపమెంటల్ పీడియాట్రిషన్), బాల నాడీ వైద్యులు (పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్), శారీరక థెరపిస్ట్ (ఆక్యుపేషనల్ థెరపిస్ట్), క్లినికల్ సైకాలజిస్ట్, మాటల అభివ ృద్ధి నిపుణులు (స్పీచ్ థెరపిస్ట్), అంతేకాక, అవసరమైతే %వీ=×% స్కాన్, మెటబాలిక్ టెస్టింగ్, జన్యుపరమైన పరీక్షలు సూచించబడతాయి.

**అటిజానికి చికిత్స ఏమిటి?** ప్రాథమికంగా ప్రవర్తనా చికిత్స (%దీవష్ఖుజఆశీబతీ ఎష్త్రవతీఖుజాం%) అనుసరించాలి., 50% పిల్లలకు సంబంధిత ప్రవర్తనా సమస్యల నియంత్రణ కోసం మందులు అవసరం అవుతాయి., తల్లిదండ్రుల శిక్షణా కార్యక్రమాలు ముఖ్యమైన భాగం. వారానికి 30-40 గంటల తల్లిదండ్రుల సహాయం చికిత్సలో కీలకం. ప్లాస్మా థెరపీ, విటమిన్ థెరపీ, ప్రత్యేక డైట్ వంటి కొత్త చికిత్సలు వైద్యపరంగా ఆమోదించబడలేదు, కాబట్టి సిఫార్సు చేయబడదు.

**అటిజం పూర్తిగా నయం అవుతుందా?**

తాజా అధ్యయనాల ప్రకారం, 3 సంవత్సరాల లోపు అటిజం గుర్తించి చికిత్స ప్రారంభిస్తే, 10% పైగా పిల్లల్లో పూర్తిగా కోలుకునే అవకాశం ఉంది.

# డిమాండ్ల సాధనకు చేపడుతున్న ఫ్యాప్టో నిరసనను విజయవంతం చేయండి




**బనగానపల్లె ఏప్రిల్ 1పల్లె వెలుగు** రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థికపరమైన డిమాండ్ల సాధనకై తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో నాయకులు ఎం మధుసూదన్ రావు, బి మాధవ స్వామి, కే సత్య ప్రకాష్, శ్రీనివాస రెడ్డి లు కోరారు. బనగానపల్లి డివిజన్లోని ఏపీటీఎఫ్ కార్యాలయంలోని సమావేశంలో మంగళవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు ఏప్రిల్ రెండవ తేదీన నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు క్రింది సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. కావున నంద్యాల జిల్లాలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల బాధ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

1 సిపిఎస్, జిపిఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.

2. ప్రభుత్వము బకాయిపడ్డ మూడు డీఏలను వెంటనే మంజూరు చేయాలి.

3. ప్రభుత్వము వెంటనే స్పందించి పిఆర్సీ కమిషన్ నియమించాలని పిఆర్సీ కమిషన్ నియమిచ్చుట ఆలస్యమైనట్లయితే వెంటనే 30% మద్యంతర భ ృతిని ప్రకటించాలి.

4. 2004వ సంవత్సరం కంటే ముందు ఉపాధ్యాయ వ ృత్తిలో చేరిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్రం అమలుపరిచిన జీవో నెంబర్ 57 ను అమలు చేసి వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.

5. ఇంగ్లీష్ మాధ్యమంతో పాటు సమాంతరంగా తెలుగు మరియు ఉర్దూ మాధ్యమాలను కొనసాగించాలి

6. పంచాయతీ రాజ్ యాజమాన్యంలోపెండింగ్ లో ఉన్న కారుణ్య నియమాంకాలను వెంటనే చేపట్టాలి.

7. 11వ పిఆర్సీలను బకాయిలను, డిఏబాకాయాలను తక్షణమే చెల్లించాలి.

8. ప్రభుత్వము, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీసు రూల్స్ కు సంబంధించిన 72 ,73, 74 జీ ఓ లను అమలు చేయాలి.

ఈ సమావేశంలో వెంకట క ృషా?డు, ప్రతాప్,పోలియ నాయక్ ,మల్లికార్జున ,శేఖర్, రామస్వామి. రామక ృషా?, గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానది మత్స్య సంపద స్థానికులదే

## కృష్ణానదిలో నిషేధిత అలివి వలలు వేసేవారిపై చర్యలు

### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 01 . పల్లె వెలుగు):** క ృషా?నదిలో మత్స్య సంపదపై స్థానిక మత్స్య కారులకే పూర్తి హక్కు ఉందని, నిషేధిత అలివి వలలతో క ృషా? నదిలో స్థానికేతరులు గాలం వేయడం నేరమని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క ృషా?నది ఒడ్డున దళారులు తిష'వేయడాన్ని , మత్స్య సంపదను కొల్లగొట్టడాన్ని తాము అంగీకరించేది లేదన్నారు. నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో క ృష?మ్మ పరవళ్లు తొక్కుతుందని, ఈ ఏడాది క ృషా?నదిలో స్థానిక మత్స్యకారుల సంఘాలతో, జిల్లా మత్స్య శాఖ అధికారులతో కలిసి 2 లక్షల చేప పిల్లలను తన చేతులమీదుగా నదిలో వదిలామని, ఆ చేప పిల్లలు పెద్ద సైజ్ గా తయారు అయ్యి, వాటిని పట్టుకొని స్థానిక మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశ్యంతో నదిలో రెండు లక్షలు చేపపిల్లలు ఇటీవలే వదిలాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నదిలో అవి పెరిగిన తర్వాత స్థానిక మత్స్యకారులు పట్టు కోవడానికి అనుమతి ఉందని, ఇందుకు క ృషా?నది పరివాహక ప్రాంతంలో 1,200 మంది స్థానిక జాలర్లకు మత్స్య పరిశ్రమ శాఖ ద్వారా లైసెన్సులు కూడా ఇవ్వడం జరిగిందని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు.

నందికొట్కూరు మండలం జంగంపాడు, బిజి నవేముల, పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, కొత్తపల్లి మండలంలో జానాల గూడెం, బలపాలతిప్ప, సంగమేశ్వరం ప్రాంతాల్లో విశాఖ జాలర్లు గుడారాలు వేసుకున్నారన్న సమాచారం ఉందని, వారు అలివి వలలతో నదిలో చేపలు వేటాడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారని, వెంటనే నంద్యాల జిల్లా మత్స్య శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయం దాడులు చేసి నదిలో అలివి వలలు వేసే స్థానికేతరులపై చర్యలు తీసుకోవాలని, స్థానిక మత్స్యకారులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.



# ఉపాధ్యాయుడు కొండూరుకు ఉగాది పురస్కారం ప్రదానం

**తిరుపతి ప్రతినిధి. ఏప్రిల్ 01 . పల్లె వెలుగు ):** తిరుపతి జిల్లా గూడూరు మండల పరిధి విందూరు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత కొండూరు వెంకటేశ్వరరాజుకు విశ్వావసు ఉగాది పురస్కారం లభించింది. ఉపాధ్యాయునిగా, రచయితగా తెలుగు భాషా సాహిత్యాల వికాసానికి రెండు దశాబ్దాలుగా ఆయన చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి, ఐఎస్ఓ గుర్తింపు కలిగిన తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక హైదరాబాద్ వారు ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఇందుకు సంబంధించి అభినందనలతో నిర్వాహకులు పంపిన జ్ఞాపికను వెంకటేశ్వరరాజు అంతర్జాలం ద్వారా మంగళవారం అందుకున్నారు.




# పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల



**పల్లె వెలుగు, ఏప్రిల్ 01** డోన్ మండలం, ఉడుములపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి, ప్రజలతో మమేకమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వ ృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నారని తెలిపారు. “ప్రతి పింఛన్ మీ భరోసా, ప్రతి రూపాయి మీ అండ,” అని ఎమ్మెల్యే ఉదాటించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.

# విద్యుత్తు బిల్లు రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి




## సీఐటీయు జిల్లా అధ్యక్షులు నాగరాజు

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 1 పల్లె వెలుగు** గత 10,15 సంవత్సరాల గా విద్యుత్ శాఖలో బిల్లు లీడర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా కనీస వేతనం చెల్లించకుండా పనిచేయుచుకుంటున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రధానమైన డిమాండ్లతో బిల్ రీడర్ల సమ్మెకు సిద్ధమయ్యారు అందులో భాగంగా ఆళ్లగడ్డ పట్టణ కేంద్రంలో బిల్ రీడర్ల ప్రత్యేక సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా నాయకులు టి రామచంద్రుడు సిఐటియు పట్టణ కార్యదర్శి టి రమేష్ మాట్లాడుతూ విద్యుత్తు శాఖలో బిల్లు రీడర్లుగా గత కొన్ని సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో పీస్ రేట్ పద్ధతిన పనిచేస్తూ ఎటువంటి ఉద్యోగ భద్రత లేక కనీస వేతన నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీరి సమస్యలను ప్రతి సంవత్సరం ప్రభుత్వం ద ృష్టికి తీసుకొస్తున్న పీస్ రేటు విధానం రద్దు చేయాలని కనీస వేతనం నిర?యించాలని కోరినప్పటికీ ప్రభుత్వాలు ఉన్నతాధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తూ ఉన్నారు అనేక సందరాల్లో ఇచ్చినటువంటి వాగ్దానాల్ని అమలు చేయకపోగా ఈరోజు బిల్ రీడర్ల ఉద్యోగానికి ముప్పు వచ్చే పద్ధతుల్లో సంస్థలో విధానాలు తయారైందని వాపోయారు విద్యుత్తు సంస్కరణలు వేగవంతం అవుతున్నటువంటి తరుణంలో ఈరోజు రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు ఇంటింటికి బిగిస్తామని ప్రీపెయిడ్ ద్వారానే కరెంటు బిల్లులు చెల్లించాల్సి వస్తుందని చర్చ జరుగుతుంది ఇక నేరుగా ప్రీపెయిడ్ ద్వారానే కరెంటు బిల్లులు చెల్లించే పద్ధతి వస్తే మీటర్ రీడర్స్ ఇక అక్కరకు రారు అని చర్చ జరుగుతోంది కావున మీటర్ రీడర్స్ యొక్క ఉద్యోగ భద్రతను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు ఉందని అందుకోసం ఉద్యోగ భద్రత కనీస వేతనం ఇవ్వాలని కొత్త ప్రభుత్వానికి ఎస్పీడీసీఎల్ ఉన్నత అధికారుల ద ృష్టికి తీసుకొచ్చినప్పటికీ యధావిధిగా నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తున్న నేపథ్యంలోనే 21 రోజులు ముందు సమ్మె నోటీసు ఇచ్చి ఏప్రిల్ ఒకటో తేదీన ఏరోజైనా సమ్మె చేస్తామని చెప్పినా అధికారులు ఏమాత్రం స్పందన లేదని ఈ విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం కారణంగానే సమ్మె ప్రారంభించామని ఈ సమ్మెను రాతపూర్వకమైన హామీ వచ్చేదాకా కొనసాగిస్తామని అందుకు సమ్మెకు సిఐటియు సంపూర? సహకారం అందిస్తామని చెప్పారు ఈ సందరరేగా మీటర్ రీడర్స్ మాట్లాడుతూ కేవలం పీఎస్ రేటు పేరు మీద 9 వేల రూపాయలు మాత్రమే జీతం ఇస్తూ కుటుంబం పోషణ చేయాలంటే ఎలా సాధ్యమవుతుందని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ కనీస వేతనం చెల్లించే విషయంలో ఇప్పటికీ దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నటువంటి కారణంగానే ఈరోజు సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని అన్నారు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కనీస వేతన విషయంలో రాతపూర్వకమైనటవంటి స్పష్టత ఇవ్వకపోతే నిరవధిక సమ్మెకు కూడా సిద్ధపడాల్సి వస్తాదని వారు హెచ్చరించారు సమావేశం అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు ప్రదర్శనలో పీస్ రేటు విధానాన్ని రద్దు చేయాలని బిల్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని నిర?యించారు అనంతరం నాలుగు కూడలి రోడ్ల వద్ద నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిల్లింగ్ రీడర్స్ రమణ, మస్తాన్, సురేష్, శివా, విష?. సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగరాజు జిల్లా సెక్రెటరీ తాళ్ల శ్రీనివాసులు రైతు సంఘం అధ్యక్షులు రామచంద్రుడు ఆళ్లగడ్డ సిఐటి కార్యదర్శి రమేష్ బాబు. తదితరులు పాల్గొనడం జరిగింది.

# రెవెన్యూ సిబ్బంది మరింత జవాబుదారి తనంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

## గ్రామాలను గోల్డెన్ విలేజ్ లుగా తీర్చిదిద్దాలి

**కడప, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 1 : పల్లె వెలుగు** రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పరిష్కారానికి మరింత జవాబుదారితనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో పిజిఆర్ఎస్ అర్జీలు, రెవెన్యూ సదస్సులు, రీ సర్వే, గ్రామసభలు, తదితర రెవెన్యూ సమస్యలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజన్ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.... పిజిఆర్ఎస్ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రస్థాయిలో జిల్లా ర్యాంకింగ్ మరింత మెరుగుపడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలపై మరింత చిత్తశుద్ధితో పనిచేసి సంత ృప్త స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. నాలుగు డివిజన్ల పరిధిలోని ఆర్డీవోలు ఆయా మండలాల్లోని గ్రామాలను ప్రణాళికాబద్ధంగా ఎంచుకొని సమస్యలను క్రోడీకరించుకొని రికార్డులన్నింటినీ రీవెరిఫై చేసి ఎటువంటి సమస్యలు లేని గోల్డెన్ విలేజ్ గా తీర్చిదిద్దాలన్నారు.ఇందుకోసం రెవెన్యూ సిబ్బందిని టీములుగా ఏర్పడి ఆయా గ్రామాల్లోని రెవెన్యూ సమస్యలను నిబద్ధతతో పరిష్కరించాలన్నారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఉన్న మిగులు భూములు, చుక్కల భూములు, ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు అన్ని సమస్యలకు పూర్తి పరిష్కారం చూపాలన్నారు ఈ సమావేశంలో డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు,కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ పులివెందుల ఆర్డీవో చిన్నయ్య,బద్వేల్ చంద్రమోహన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, ,కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్,తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలపై జరిగే నేరాలు, శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన సదస్సు



**నంద్యాల క్రైమ్. ఏప్రిల్ 01 . (పల్లె వెలుగు):** నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ ధనమ్మ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని గురురాజా బ్యాంక్ కోచింగ్ సెంటర్ నందు మహిళలపై జరిగే నేరాలు మరియు శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి,సైబర్ క్రైమ్ ,100,112 టోల్ ఫ్రీ నంబర్ల గురించి, ఈవ్ టీజింగ్ తదితర అంశాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందరరేగా విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాల గురించి వివరించి వాటి నుండి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కొరకు తీసుకొని వచ్చిన శక్తి యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. అంతేకాకుండా సైబర్ క్రైమ్ నేరాల బారిన పడకుండా స్వీయ రక్షణ తీసుకోవాలని ఎవరితోనూ మీ వ్యక్తిగత సమాచారం పంచుకోరాదని బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన విషయాలు ఓటిపి తదితర వాటిని ఎవరికి షేర్ చేయరాదని తెలియజేశారు.

# బసవనపల్లిలో పశువుల నీటి తొట్టె కు భూమి పూజ



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 01:** మండల పరిధిలోని బసవన్నపల్లి గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలలో పశువుల నీటి తొట్టె నిర్మాణ భూమి పూజ కార్యక్రమం సర్పంచ్ భాగ్యం నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ వేసవి కాలంలో తీవ్ర ఎండ మరియు పశువులకు దాహం తీర్చే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఎన్ఆర్ఈజీఎస్ అదనపు కార్యక్రమం అధికారి జగదీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బసవన్నపల్లి పంచాయితీ తెలుగుదేశం పార్టీ నాయకులు జెడ్పిటిసి స్వర్గ నరసింహమూర్తి, పరమేశ్వరప్ప, శివకుమార్, డీలర్ రంగస్వామి, హనుమంతుని పల్లి డీలర్ రంగస్వామి, దాసరి రవి, చంద్రశేఖర్ నాయక్, ఎన్ఆర్ఇజిఎస్ అధికారులు, జె ఈ జగదీష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇండస్టెంట్ నాగరాజు, ముద్దరాజు, తదితరులు పాల్గొన్నారు.

# డోన్ కేంద్రీయ విద్యాలయములో అడ్మిషన్లు ప్రారంభించండి : గార్లపాటి మద్దులేటీ

### తాత్కాలికంగా కేటాయించిన భవనములో తరగతుల నిర్వహించండి

### విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడండి

### డోన్ లో కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన స్థలములో విద్యుత్ స్థంబాలను తొలగించండి

### అధికారుల సమన్వయ లోపముతో ఆలస్యమౌతున్న అడ్మిషన్ల ప్రక్రియ

### నంద్యాల జిల్లా కలెక్టర్ సమస్యను పరిష్కరించండి



**పల్లె వెలుగు ఏప్రిల్ 01** డోన్ పట్టణములో కేంద్రీయ విద్యాలయం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించాలని, తాత్కాలికంగా కేటాయించిన ఐ టి ఐ నూతన భవనములో తరగతుల ను నిర్వహించి, విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాలని డోన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డోన్ లో గత ప్రభుత్వ హయములో మంజూరు అయినప్పటికి, ఇప్పటి వరకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాలేదు దీనికి కారకులు ఎవరు? కూటమి ప్రభుత్వం అధికారములో కీ వచ్చిన తరువాతైన అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతాయి అనుకుంటే అధికారుల సమన్వయ లోపముతో, స్థలం నంద్యాల జిల్లా విద్యా శాఖ అధికారులకు అప్పగించాలని స్థానిక తహసీల్దార్ అడిగితే ఈ స్థలం మాకు కాదు ఇవ్వాలసింది, మాకు సంబంధం లేదు మీరు కేంద్రీయ విద్యాలయ అధికారులకు సరెండర్ చేయాలని చెప్పడముతో, కేంద్రీయ విద్యాలయ అధికారులతో మాట్లాడ డముతో వారు వచ్చి స్థలాన్ని చూసి అందులో కరెంట్ స్థంబాలు ఉన్నాయి వాటిని తొలగించాలని సూచించడం జరిగింది. దీనితో విద్యుత్ శాఖ అధికారులకు లెటర్ రాస్తే, వారు పరిశీలించి వాటిని తొలగించడానికి దాదాపు 9 లక్షల దాకా ఖర్చు అవుతుందని చెప్పడముతో ఈ విషయాన్ని కలెక్టర్ ద ృష్టి కీ తీసుకొని పోవడం జరిగిందని, అధికారులు చెబుతూ కాలయాపన చేస్తూన్నారని ఈ విదంగా అధికారులు మధ్య సమన్వయ లోపముతో ఆలస్యం చేస్తూన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రీయ విద్యాలయములో ప్రవేశాలు జరిగితే 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రతి తరగతికి 40 మంది విద్యార్థుల ను తీసుకుంటే దాదాపుగా 200మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఒక వేల ప్రవేశాలు జరగకుంటే 200 మంది విద్యార్థులు నష్టపోతారని వారు అన్నారు. కావున అధికారుల సమన్వయ తో ముందుగా తాత్కాలిక భవనములో నడపాలని, వెంటనే నంద్యాల జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించండానికి సంబంధిత అధికారుల కు ఆదేశాలు ఇవ్వాలని,వారు డిమాండ్ చేశారు.

## ఆదర్శ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం



రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 01 పల్లె వెలుగు : రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల యందు ఇంటర్ సెకండియర్ తరగతులు నిర్వహించారు .ప్రభుత్వం,ఇంటర్ బోర్డు అధికారికంగా ఏప్రిల్ ఫస్ట్ నుంచి ఇంటర్ తరగుతులు ప్రారంభం చేయాలని సూచించారు. వారి సూచనలు మేరకు మంగళవారం నాడు ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలు బలోపేతం కావాలి అంటే ఇది ఒక మంచి తరుణం అని కొనియాడారు . ప్రభుత్వ కళాశాలలు కూడా ప్రవేట్ కళాశాలలకు దీటుగా ఉండాలి అని ఆదర్శ కళాశాలలను రూపొందించడం ఒక మంచి నిర?యం అని భావిస్తున్నామన్నారు. ఉపాధ్యాయ బృందం కిరణ్ కుమార్, సుధాకర్ బాబు, జ్యోత్స్న, పీ. డి శ్రీనివాసులు, చవాన్, విజయ లక్ష్మి, జ్యోతీ ప్రియ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థుల పాలుగొన్నారు.

## హుండీల లెక్కింపు



శ్రీశైలం ఏప్రిల్ 1 పల్లె వెలుగు ) (01.04.2025)న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.6,09,85,947/- నగదు రాబడిగా లభించింది. కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 27 రోజులలో (05.03.2025 నుండి 31.03.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 200 గ్రాముల 100 మిల్లీగ్రాముల బంగారు, 6 కేజీల 200 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 990 యుఎస్ఏ డాలర్లు, 10 సింగపూర్ డాలర్లు 16 మలేషియా రింగిట్స్. 30 - ఆస్ట్రేలియా డాలర్లు, 20 యుకే పౌండ్లు, 810 - యుఏఈ దిర్హమ్స్, 250- మెక్సికో పీసో, 130-కెనడా డాలర్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## మూడు మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలి

### గడ్డం నారాయణరెడ్డి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 1 రబీ సీజన్‌లో ప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాల జాబితాలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఎమ్మిగనూరు రూరల్, గోనెగండ్ల, నందవరం మండలాలను కూడా కరవు మండలాలుగా గుర్తించాలని వైయస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో మొత్తం 9 మండలాలను కరవు మండలాలుగా ప్రభుత్వం గుర్తించింది. అయితే, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం తీవ్ర అన్యాయమని ఆయన పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో 2024-25 రబీ సీజన్‌లో కరవు ప్రభావిత మండలాల జాబితాలో ఆస్పిరి, కల్లూరు, కర్నూలు రూరల్, కర్నూలు అర్బన్, మద్దికెర, ఓర్వకల్లు, గూడూరు, కోడుమూరు, వెల్దుర్తి మండలాలు చేర్చబడ్డాయి. అయితే, "ఎమ్మిగనూరు రూరల్, గోనెగండ్ల, నందవరం మండలాలు" ఈ జాబితాలో లేకపోవడం తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోంది. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల అక్కడి రైతులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది ఈ మూడు మండలాల్లో వరుసగా వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయి. తగిన వర్షపాతం లేకపోవడంతో రైతుల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న, చిరుధాన్యాలు, వేరుశెనగ, మరియు ఇతర ప్రధాన పంటలు పూర్తిగా నష్టపోయాయి. సాగునీటి కొరత తీవ్రంగా ఉంది. పైగా, ఈ ప్రాంతాల్లో భూగరజేలాలు కూడా క్షీణించడంతో తాగునీటి సమస్య మరింత తీవ్రమైంది. రైతులు భూమిని సాగు చేసుకునే పరిస్థితి లేక పంటలు వేసే ధైర్యం చేయలేకపోతున్నారు. సాగునీటి ఎద్దడితో వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది. వలసలు పెరిగే పరిస్థితి ఏర్పడుతోంది. నష్టపోయిన రైతులకు తక్షణ న్యాయం చేయాలి కరవు మండలాలుగా గుర్తింపు లభిస్తే, రైతులకు రుణ మాఫీ, ఉచిత విత్తనాలు, ఎరువులు, ఉపశమన చర్యలు లభించేందుకు అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎమ్మిగనూరు రూరల్, గోనెగండ్ల, నందవరం మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని గడ్డం నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. కరవు మండలాలుగా గుర్తించేందుకు ప్రభుత్వ అధికారులు వెంటనే ఈ ప్రాంతాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితిని అంచనా వేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత కావాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ మూడు మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలి. నష్టపోయిన రైతులకు న్యాయమైన పరిహారం అందించాలి. కరవు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక పథకాలు తీసుకురావాలి. అంతేగాక, ఈ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసి గ్రామీణ కార్మికులకు ఉపాధిని కల్పించాలి. ప్రభుత్వం వెంటనే ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టకపోతే, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమని గడ్డం నారాయణరెడ్డి హెచ్చరించారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే, నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## కడుపునిండా అన్నం పెట్టడమే కాంగ్రెస్ సంకల్పం

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాణావత్ శంకర్ నాయక్



వెల్దండ,ఏప్రిల్,02 పల్లె వెలుగు తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం బడుగుల పార్టీగా ఇందిరమ్మ పాలన నుంచి మొదలుకుంటే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు శాశ్వతంగా ఆహార భద్రత పథకాన్ని ప్రవేశపెట్టి రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం చరిత్రలో నిలిచిపోయిందని బాణావత్ శంకర్ నాయక్ అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు పిడిఏఫ్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉగాది పండుగ రోజు హుజూరాబాద్ లో ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టి ఏప్రిల్ ఒకటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడు కోట్ల మంది తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు, రాష్ట్రంలో మొత్తం 89. 73 లక్షల తెల్ల రేషన్ కార్డులు కలిగిన దాదాపు 2,8 కోట్ల మంది లబ్ధిదారులు అదేవిధంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 30 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం వల్ల మొత్తం సంఖ్య 3,10 కోట్లకు చేరిందని వీరికి అందరికీ ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు, ముఖ్యంగా ఈ పథకం శాశ్వతంగా కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని శంకర్ నాయక్ వెల్లడించారు, అంతేకాక గతంలో పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు దొడ్డు బియ్యంతో దోపిడీ చేసిందని రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం అక్రమంగా బ్లాక్ మార్కెట్కు తరలిపోయిన కూడా పట్టించుకోలేదని కిలో పది రూపాయల నుంచి 20 రూపాయల వరకు అప్పటి ప్రభుత్వంలో దొడ్డు బియ్యం బ్రోకర్లు దళారులు కొనుగోలు చేసి రైస్ మిల్లు లో రీసైక్లింగ్ చేసిన ఘనత టీఆర్ఎస్ పార్టీకి దక్కిందని అన్నారు,ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి కి శంకర్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

## పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 1 ఎమ్మిగనూరు పట్టణంలోని 32వ వార్డులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పింఛన్లు అందజేశారు. అంతకుముందు వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యే కి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో టీడీపీ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసమే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మరకట్టు గ్రామ దళితుల పై దాడిని తీవ్రంగా ఖండించిన సమతా సైనిక్ దళ్



ఎమ్మిగనూరు పల్లె వెలుగు: హుటాహుటిన ఆలూరు కి బయలుదేరిన సమతా సైనిక్ దళ్ సైన్యం పోలీసులతో వాగ్వాదం ఎట్టకేలకు నిందితులపై కేసు నమోదు మా మంచితనాన్ని చేతకాని తనంగా చుస్తే సహించం మాకు పోలీస్ వ్యవస్థ, చట్టాలు పై గౌరవం అవి మాకు న్యాయం చేయకపోతే దేనికైనా సిద్ధం-రంగయ్య

ఆలూరు నియోజకవర్గం మరకట్టు గ్రామం లో నిన్న జరిగిన అగ్రకుల దాడిలో మాల లక్ష్మి ఎల్లప్ప వీరలక్ష్మన్న తీవ్రంగా గాయపడి ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం సమతా సైనిక్ దళ్ రంగయ్య దృష్టికి రాగానే హుటాహుటిన సమతా సైనిక్ దళ్ ఎమర్జెన్సీ టీమ్ కి ఆదేశాలు అందిస్తూ వెళ్లి బాధితులను పరామర్శించారు. ఘటన జరిగి గంటలు గడుస్తున్నా ఎవరు పరామర్శించకపోవడం బాధాకరం అని బాధితులు వాపోయారు.రంగయ్య గారు పోలీసులతో మాట్లాడి బాధితులతో వాగ్మూలం తీసుకోవాలని తెలిపారు. అప్పటికప్పుడు విషయం తెలుసుకున్న ఆలూరు పోలీస్ స్టేషన్ సిఐ, యస్ ఐ లు హాస్పిటల్ కి రావడం తో రంగయ్య గారు తీవ్ర వాగ్వాదం చేశారు. దళితులపై ఇంత నిర్లక్ష్యం ఎందుకని ఆవేదన వ్యక్తం చేసారు. గతం లోనే ప్రాణహాని ఉందని మోరపెట్టుకున్న పట్టించుకోలేదని ఆ రోజే వారిపై చర్యలు తీసుకోని ఉండి ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదని రంగయ్య గారు తెలిపారు. పోలీసులు తక్షణమే నిందుతులను కస్టడీ లో తీసుకోకపోతే సమతా సైనిక్ దళ్ సైన్యం తో చలో మరకట్టు ప్రకటిస్తాం అని హెచ్చరించారు.మా జాతి ని ఎలా కాపాడుకోవాలో మాకు తెలుసు అని తెలిపారు. నిన్న రాత్రి 11 గంటలకు కేసు నమోదు చేసుకుని నిందితులను కస్టడీ లోకి తీసుకున్నారు. తక్షణమే రంగయ్య గారు ఎఫ్ ఐ ర్ ను మరకట్టు బాధితులకు అందించి రాత్రి 12 గంటలకు వారిని గ్రామానికి క్షేమంగా చేరవేశారు. మరకట్టు దళితులకు సమతా సైనిక్ ఎప్పుడు అండగా ఉంటుంది అని ఎవరు భయపడద్దు అని రంగయ్య గారు హామీ ఇచ్చారు. రాత్రి 12 గంటల వరకు బాధితుల పక్షాన నిలిచిన రంగయ్య గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమం లో జిల్లా నాయకులు పరమేష్ రాముడు పెటయ్య కుంటనహాల్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం తో అన్నదాన కార్యక్రమం




పల్లె వెలుగు, ఏప్రిల్ 01 సూర్తీ సేవా సమితి ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు చేస్తున్న పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలకు దాతలు అందిస్తున్న సాకారం మరువలేనిదని, సాయం అందించి దాత్రుత్వాన్ని చాటుకుంటున్న సూర్తీ దాతలకు సూర్తీ సభ్యులు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. పట్టణానికి చెందిన టైర్ల వ్యాపారి ఉప్పరి లక్ష్మీనారాయణ తన తల్లి రత్నమ్మ జ్ఞాపకార్థం సూర్తీ సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం ఏర్పాటు చేయించి వందలాది మంది ఆసుపత్రి ప్రజల ఆకలి తీర్చారు. అదేవిధంగా అనంతపురం జిల్లా, గుత్తి మండలం మర్నేపల్లి గ్రామానికి చెందిన రిషి గోవనం వ్యవస్థాపకులు ఎన్నారై దంపతులు డాక్టర్ మాధవి, వంశీ కుమార్ ల కుమారుడు జర్మనీ ఆర్మీ మెడికల్ ఆఫీసర్ రిషి కుమార్ పుట్టినరోజుని పురస్కరించుకొని సూర్తీ సభ్యులు పట్టణంలోని పద్మావతి వృద్ధాశ్రమానికి, ఓబులాపురం వద్ద గల శ్రీ కాశీనాయన సేవాశ్రమానికి బియ్యం పాకెట్లు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా అన్నదానం చేయించిన టైర్ల వ్యాపారి లక్ష్మి నారాయణకు, ఆశ్రమాలకు సాకారం అందించిన డాక్టర్ మాధవి, వంశీ కుమార్ లకు సూర్తీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో లక్ష్మి నారాయణ, ఆయన కుటుంబ సభ్యులు, సూర్తీ సభ్యులు సూర్తీ మధు, భాస్కర్, నారాయణ స్వామి, బలిజ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## 500 మంది ఉద్యోగులను తొలగించిన జొమాటో

ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. కస్టమర్ సపోర్ట్ అసోసియేట్స్‌గా పనిచేస్తున్న వారిని విధుల నుంచి తొలగిస్తూ నిర?యం తీసుకుంది. నియామకాలు చేపట్టిన ఏడాదిలోపే ఈ తొలగింపులు చోటు చేసుకోవడం గమనార్హం. జొమాటో అసోసియేట్ యాక్సిలరేటర్ ప్రోగ్రాం ద్వారా ఏడాది క్రితం సుమారు 1,500 మందిని కస్టమర్ సపోర్ట్ విభాగంలో జొమాటో నియమించింది. తొలగించిన 500 మంది ఉద్యోగుల్లో చాలామంది పనితీరు సరిగా లేకపోవడం, సమయపాలన పాటించకపోవడం వంటి కారణాల వల్ల నోటీసు పీరియడ్ లేకుండానే తొలగించినట్లు తెలుస్తోంది. అయితే, వీరికి ఒక నెల వేతనాన్ని పరిహారంగా చెల్లించినట్లు సమాచారం.

కస్టమర్ సపోర్ట్ విధానాలను ఆటోమేట్ చేయడంతోపాటు, వ్యయాలను తగ్గించుకునేందుకు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- %ూ×%)ను వినియోగించాలని జొమాటో యోచిస్తోంది. ఈ క్రమంలోనే 500 మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది. ఉద్యోగుల తొలగింపుపై జొమాటో యాజమాన్యం నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది.

## పెద్దమ్మ తల్లి గ్రామ దేవరకు హాజరైన యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి



పల్లె వెలుగు ఏప్రిల్ 01డోన్ మండలం దేవరబండగ్రామం శ్రీను, వెంకటరాముడు, సుధాకర్, వడ్డే మహేష్,మధు గార్ల ఆహ్వానం మేరకు మంగళవారం దేవరబండ గ్రామంలో "పెద్దమ్మ తల్లి గ్రామ దేవరకు" హాజరైన నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ గౌరు వెంకటరెడ్డి, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.

## మహిళ హత్య కేసును చేదించిన ట్రైని డియస్ పి ఉదయ పావని, పోలీస్ సిబ్బంది



మడకశిర/అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 01:మండల పరిధిలోని ఉగ్రేపల్లి పారెస్టు లో గత 15 రోజుల క్రితం గుర్తు తెలియని మహిళ హస్తి పంజరం ను చూసి మేకల కాపరులు . పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం తెలుసుకున్న ట్రైని డిస్ యస్ పి ఉదయ పావని ఆమె సిబ్బంది తో కలిసి మడకశిర మండల పరిధిలో ని ఉగ్రేపల్లి పారెస్టు లో కి వెళ్ళి ఘటన స్థలాన్ని పరిశీలించి . మడకశిర మండలం కదిరేపల్లికి గ్రామ చెందిన నరసింహ మూర్తి అనే వ్యక్తి పావగడ తాలూకా హర్సికెర గ్రామానికి చెందిన ఉమదేవి అనే మహిళ ను హత్య చేసి ఉగ్రేపల్లి పరిధిలోని పారెస్టు లో ని వాగులో పాతి పెట్టినట్లు పెనుకొండ డియస్ పి .వెంకటేశ్వర్లు, ట్రైని డియస్ పి . ఉదయ పావని, సి ఐ లు , అర్బన్ సిఐ నాగేష్ 'బాబు, రాజ్ కుమార్ లు తెలిపారు. ఈ రోజు సాయత్రం నరసింహ మూర్తిని అరెస్టు చేసినట్లు మిడియాకు తెలిపారు.

## మంచి కథలకు ప్రేక్షకుల ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుంది



మహానంది ఏప్రిల్ 01 పల్లె వెలుగు- మంచి చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎల్లప్పుడూ ఆదరిస్తారని రాయలసీమకు చెందిన "మీ శ్రేయోభిలాషి"చిత్ర దర్శకుడు వి.ఈశ్వర్ రెడ్డి తెలిపారు.మంగళవారం శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల దర్శనార్థం కుటుంబ సభ్యులతో కలిసి మహానందికి వచ్చారు.అనంతరం వారు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకొని అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం వేదపండితులు రవిశంకర్ అవధాని వేద ఆశీర్వాదం అందించి,తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్టోర్ డీలర్ల సమస్య గురించి డీఎస్ఓ తో సమావేశం: ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ



మడకశిర/అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్01: పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం నందు శ్రీ సత్య సాయి జిల్లా డీఎస్ఓ వంశీకృష? తో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమావేశమై స్టోర్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం జరిగింది. మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా గత ఆగస్టు నెల నుంచి కి రిజిస్టర్ ప్రకారం రేషన్ పంపిణీ చేయడం జరుగుతూ ఉండేదని తెలిపారు. కానీ ఏప్రిల్ నెలకి సంబంధించి జనవరి ఫిబ్రవరి మార్చి మూడు నెలలు వేసిన బియ్యాన్ని యావరేజ్ చేసి ఆర్వో రైస్ చేయడం జరిగింది. అందుకుగాను ప్రతి డీలర్ కు చాలా తక్కువ బియ్యం రావడం జరిగిందన్నారు. దానివల్ల లబ్ధిదారులకు డీలర్లు బియ్యం పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోతున్నారని తెలియజేశారు. ఈ విషయంపై స్పందించిన డీఎస్ఓ వెంటనే చర్యలు తీసుకుంటామని సమస్య పునరావృతం కాకుండా చూస్తామని వివరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అన్ని మండల తాసిల్దార్ లు, మండల కన్వీనర్లు గణేష్, దాసిరెడ్డి, కుమార్ స్వామి జడ్పిటిసి సభ్యులు, మండల కన్వీనర్లు, స్టోర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహానంది మండలంలో అధికారులు బదిలీలు



మహానంది ఏప్రిల్ 01 పల్లె వెలుగు:- ఉద్యోగులు విధి నిర్వహణలో చిత్త శుద్ధితో చేసే పనులు కలకాలం గుర్తు ఉంటాయని ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు. మహానంది మండలంలో ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న మనోహర్ ఆత్మకూరుకు, ఈసీ రామేశ్వర్ రెడ్డి వెలుగోడుకు, టీఏ మాణిక్యమ్మ గోస్పాడు, పిఏ మోహన్ బేతంచర్లకు, సీఓ హుస్సేన్ బీ పాణ్యంకు మంగళవారం బదిలీపై వెళ్లారన్నారు.వీరి స్థానంలో త్వరలో నూతనంగా అధికారులు బాధ్యతలు స్వీకరిస్తారన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు పంపిణీ చేసిన ఎంపీడీఓ

పాములపాడు ఏప్రిల్ 01 (పల్లె వెలుగు- నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలోని, అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పండగ వాతావరణం నెలకొందన్నారు. అంతేకాకుండా ఉగాది, రంజాన్ పండుగలు వచ్చాయి. ఇది కూడా ఊరురా పింఛన్ ల పండుగలా సాగింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మేలు చేసే ప్రభుత్వంగా అన్ని చర్యలు చేపట్టిందన్నారు. పాములపాడు మండల అభివృద్ధి అధికారి(ఎంపీడీవో)- ఎన్.చంద్రశేఖర్ చెలిమిళ్ల గ్రామంలో పర్యటించి తగిన సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ దారులకు పింఛన్ అందజేశారు. అంతేకాకుండా ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్ ప్రజలకు పింఛన్ల గురించి కొన్ని అవగాహన కొరకు ముఖ్యమైన విషయాలు చెప్పడం జరిగింది. అన్ని వృద్ధాప్య, వితంతువులకు- 4000/-రూపాయలు, వికలాంగులకు-6000 రూపాయలు మీ ఇంటిదగ్గరకే వచ్చే పెన్షన్ల డబ్బులు ఇస్తున్నారన్నారు. కాబట్టి మీరందరూ తప్పకుండా సచివాలయ సిబ్బంది కి అందుబాటులో ఉండి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది. వెలోరీ అసిస్టెంట్, సాయి ప్రసన్న, ఏఎన్ఎం- శ్వేత, మహిళా పోలీస్, అరుణ, ఇంజనీర్ అసిస్టెంట్ సుధాకర్, సర్వేయర్ హరి కృష?, విజయసాహు, హార్టికల్చర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మొక్కజొన్న రైతుల సమస్యలకు సత్వరమే న్యాయం చేయాలి



**ములుగు జిల్లా, వాజేడు, వెంకటాపురం మండలాల నష్టపోయిన మొక్కజొన్న రైతులకు అండగా నిలబడదాం...**

**విత్తనాల సంస్థలు కూడా నేరుగా రైతులనే సంప్రదించాలి...**

**విత్తన సంస్థలు నిర్వాహక వ్యవస్థను నిర్మూలించాలి...**

**ఆర్థికంగా, ఆరోగ్య పరంగా నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది...**

**ఇప్పటికే రైతులకు జరిగిన అన్యాయంపై సీతక్క ఆరా తీశారు..**

**రైతులకు అన్యాయం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం అని అన్నారు...**

**.కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి సమావేశంలో పాల్గొన్న ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గారు...**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 1(పల్లె వెలుగు

మంగళవారం ఈరోజున హైదరాబాద్ గాంధీ భవన్ నందు తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకెట అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కిసాన్ కాంగ్రెస్ సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ విచ్చేయగా అట్టి సమావేశానికి ములుగు జిల్లా నుండి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యంగా ములుగు జిల్లా వాజేడు మరియు వెంకటాపురం మండలాల మొక్కజొన్న రైతుల సమస్యలకు సత్వరమే న్యాయం చేకూర్చాలని అన్నారు. అలాగే ఇప్పటికే నకిలీ విత్తనాల వలన పంట దిగుబడి లేక రైతన్న అప్పులపాలు అయ్యాడని, అలాగే విత్తనాల సంస్థలు మధ్యవర్తులను ప్రోత్సహించవద్దు అని సూచించారు.



నిర్వహకుల నిర్వాకం వల్లనే రైతన్న మోసపోయాడని, వెంటనే విత్తన చట్టం అమలు చేసి విత్తన సంస్థలు మొత్తం రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. అలాగే ఇప్పటికే ఆర్థికంగా మరియు ఆరోగ్యపరంగా నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క కూడా ఇప్పటికే మొక్కజొన్న రైతులకు జరిగిన అన్యాయాన్ని తెలుసుకున్నారు, రైతులను మోసం చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఇంకెప్పుడు రైతులను మోసం చేయకుండా చట్టాలు తీసుకురావాలని, రైతులకు అండగా అధికారులు ఉండి మోసం చేసిన వారికి తగు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు అండగా మంత్రి సీతక్క అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రైతులు అధైర్యపడవద్దు అని ప్రభుత్వము ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు

## అవినీతి నిరోధక శాఖ కాంటాక్ట్ నంబర్స్ వినియోగించండి

ములుగుజిల్లా బ్యూరో : ఏప్రిల్ 1( పల్లె వెలుగు ) అవినీతి జరుగుతుందని తెలిసినా.. లేదా మిమ్మల్ని ఎవరైనా సరే ప్రభుత్వ కార్యాలయాలలో పని చేయడానికి లంచం అడిగినా..లి

ఏసీబీ డిపార్టుమెంట్ నెంబర్లను సంప్రదించగలరు.

తెలంగాణ రాష్ట్ర ఏసీబీ కాంటాక్ట్ నెంబర్స్:
ఏసీబీ వాట్స్ అప్: 9440446106
టోల్ ఫ్రీ నెంబర్: 1064
హెడ్ క్వార్టర్స్: 04023251501.

1. హైదరాబాద్ సిటీ రేంజ్ -%×: 040-24617291 9440446109.
2. హైదరాబాద్ సిటీ రేంజి -%××: 040-24617408 9440446134.
3. రంగా రెడ్డి రేంజ్: 040-24610142 9440446140.
4. మహబూబ్ నగర్ రేంజ్: 08542-242733 9491305609.
5. నల్గొండ రేంజ్: 08682-225681 7382625525.
6. వరంగల్ రేంజ్: 0870-2577510 9440446146.
7. కరీంనగర్ రేంజ్: 0878-2243693 9440446166.
8. నిజామాబాదు రేంజ్: 08462-237450 9440446149.
9. మెదక్ రేంజ్: 08455-276522 9440446149.
10. ఆదిలాబాద్ రేంజ్: 08732-226307 9440446166.
11. ఖమ్మం రేంజ్ : 08742-228663 9440446146.

# ఉచిత సన్న బియ్యం పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే.





### సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

కేసముద్రం, ఏప్రిల్ 01పల్లె వెలుగు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని మంగళవారం కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి, ఇనుగుర్తి గ్రామంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్య మురళీ నాయక్ ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమేనని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్దిదారునికి సహాయం అందేలా అధికారులను కఠినంగా పర్యవేక్షించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. బియ్యం సరఫరా విధానం, నాణ్యతపై లబ్ధిదారుల అభిప్రాయాలు స్వీకరించి, అవసరమైన చోట్ల మెరుగుదల కోసం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కూరెళ్లి సతీష్, సీనియర్ నాయకులు బండారు వెంకన్న, బండారు దయాకర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత





అధికారులు గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా



వెల్దండ,ఏప్రిల్,02 పల్లె వెలుగు వెల్దండ మండల్ కొట్ర గేటు సమీపంలో హైదరాబాద్ నుంచి కల్వకుర్తి కి వెళ్తున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది అదే సమయానికి కల్వకుర్తి నుంచి వెల్దండ వైపు వస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ఘటన స్థలంలో ఆగి స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించి,క్షతగాత్రులను అంబులెన్స్ రావడానికి ఆలస్యం అవ్వడంతో పోలీసు వాహనాలలో కల్వకుర్తి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు

## బిజెపి ఎమ్మెల్యేల అరెస్ట్ - కాంగ్రెస్ నియంతృత్వానికి పరాకాష్ట.



కేసముద్రం, ఏప్రిల్ 01పల్లె వెలుగు ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో వందలాది చెట్లు నరికేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ తీవ్రంగా ఖండిస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ తెలిపారు. ఈ చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనంగా నిలుస్తూ మరో అత్యవసర పరిస్థితిని తలపిస్తుందని, ఈ విధ్వంసంలో జాతీయ పక్షులు, అనేక వణ్యప్రాణులు బలవడమే కాకుండ, చెట్లు నరికేస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తూ, ప్రశ్నించేవారిని గృహ నిర్బంధం చేస్తున్న కాంగ్రెస్ వైఖరి ఎమర్జెన్సీ చీకటి రోజులని గుర్తు చేస్తుందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించే ప్రతిపాదనను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వామపక్ష నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు.

కేసముద్రం, ఏప్రిల్ 01పల్లె వెలుగు : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు, అటవి భూములను చదును చేస్తుంటే అడ్డుకున్న విద్యార్థి సంఘ నాయకులను అరెస్టులను వామపక్ష పార్టీలు ఖండిస్తూ మద్దతు ప్రకటించాయి. ఈ మండలంలోని వామపక్ష పార్టీల నాయకులు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బట్టు నాగేశ్వరరావులను కేసముద్రం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి భవన్ కంచ తొలగించాము, అడ్డుగోడలు బద్దలు కొట్టాం, ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఏడవ గ్యారెంటీగా అమలు చేస్తాం, అన్న ప్రభుత్వ పెద్దల మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ అరెస్టులను ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు. హెచ్ సి యు భూముల రక్షణ కోసం విద్యార్థి సంఘాల నాయకుల పోరాటం న్యాయ సమానమైనది, ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలన్నారు.




## కాంగ్రెస్ పాలన చాలా వింతగా ఉంది: కేసీఆర్

**రజతోత్సవ సభకు జనం ఆతృతతో ఎదురు చూస్తున్నారన్న కేసీఆర్**

**బహిరంగ సభకు ప్రజలు స్వఛ్ఛందంగా తరలి వస్తారని వ్యాఖ్య**

**ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు వెల్లడి**




కాంగ్రెస్ పాలన విచిత్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వఛ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయని ఆయన అన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు

**ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో ఈ నెల 15 వరకు రిమాండ్ ఉత్తర్వులు వెలువరించిన గన్నవరం కోర్టు**

**ఇప్పటికే మరో రెండు కేసుల్లో నిందితుడిగా ఉన్న వంశీ**




గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి కోర్టు మరోసారి రిమాండ్ పొడిగించింది. ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో ఏప్రిల్ 15 వరకు రిమాండ్ పొడిగిస్తూ గన్నవరం కోర్టు నేడు ఉత్తర్వులు జారీ చేసింది. ఓ భూ వివాదంలో పోలీసులు వంశీపై కేసు నమోదు చేయడం తెలిసిందే. తన భూమిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారంటూ శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఈ కేసు నమోదు చేశారు. ఈ కేసులో వంశీని ఇప్పటికే పోలీసులు ఒక రోజు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించారు. వల్లభనేని వంశీ అటు గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు, టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్యవర్ధన్ అనే కంప్యూటర్ ఆపరేటర్ ను కిడ్నాప్ చేసిన బెదిరించిన కేసులోనూ నిందితుడిగా ఉన్నారు.

## ఉచిత సన్నబియ్యం పథకం సంక్షేమంలో మరో ముందడుగు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.





కేసముద్రం, ఏప్రిల్ 01(పల్లె వెలుగు : కాంగ్రెస్ పార్టీ పేదలకు ఎప్పటికీ అండగా ఉంటుందని, ఉచిత సన్నబియ్యం పథకం సంక్షేమంలో మరో ముందడుగని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఉచిత సన్న బియ్యం పథకాన్ని కల్వల గ్రామంలో ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాళ్లు మూడు పూటలా అన్నం తినాలనే సహృదయంతో సన్న బియ్యం ఇవ్వడానికి శ్రీకారం చుట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. షాప్ నెంబర్ వన్ చీకటి రాజయ్య, జంపాల రమేష్ షాపులలో పాల్గొని లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. అనంతరం జంపాల రమేష్ షాపు నందు మార్కెట్ చైర్మన్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, మండల నాయకులు పెరుమాండ్ల ఎల్లా గౌడ్, గంట బాలకృషా?రెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, కొంతం శ్రీనివాస్, మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొగ్గుల నాగయ్య, పోడేటి దినేష్, ఓరుగంటి వెంకన్న, శ్రీను, మోడెం వెంకటేశ్వర్లు, పెద్దగాని రవి, బొడ్డు బిక్షం, అశోక్ చంద్రం, యాకన్న పాల్గొన్నారు.



## తెలంగాణలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. భూఉపరితలం వేడెక్కడం, ద్రోణి ప్రభావం కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com